41157

ప్రబుద్ధాంధ్ర



[illegible] రెండణాలు

[illegible] రూపాయి

[illegible]

సంపాదకుడు

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

విరాళములు

సంవత్సరచందాలవల్ల మాత్రమే ప్రబుద్ధాంధ్రను [illegible] హించడం కష్టం. ఈ సంగతి గమనించి ప్రబుద్ధాంధ్ర మొదల ఆదరం వున్న ఔదార్యవంతులు ఉత్సాహావర మిత్తా లైన విరాళాలు దయచేస్తున్నారు. ఈ నెలలో ప్రబుద్ధాంధ్రను సత్కరించినవారు.

౧ శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారు. ఎం. ఎల్. ఏ. భారతి, ఆంధ్రపత్రికల అధిపతులు. మద్రాసు ౨౫—౦—౦

౨ శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు లెజిస్లేటివు కౌన్సిలు ప్రెసిడెంటు మద్రాసు ౨౫—౦—౦

౩ శ్రీ కలుబరగి లక్ష్మీనరసింహారావు పంతులుగారు లాండులార్డు రాజమండ్రి ౧౨—౦—౦

౪ శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారు ఫెడరేటెడ్ ఇండియా, త్రిలింగ పత్రికల సంపాదకులు మద్రాసు ౧౦—౦—౦

౫ శ్రీశ్రీశ్రీ గురునారాయణ ప శాంగి స్వాములవారు సింహపురి పీఠాధిపతులు ౧౦—౦—౦

౬ శ్రీ వి. రామకృష్ణగారు ఎం. ఏ. బి ఎస్‌సి. ఐ. సి. ఎస్ పరిశ్రమల డైరక్టరు మద్రాసు ౫—౦—౦

౭ శ్రీ రావుసాహేబు పింజల సుబ్రహ్మణ్యం శెట్టిగారు ఎం. ఎల్. సి. సమదర్శిని పత్రిక సంపాదకులు మద్రాసు ౫—౦—౦

౮ శ్రీ వేదురుమూడి వేంకటకృష్ణారావు పంతులుగారు గవర్నమెంటు తెనుగు ట్రాన్సులేటరు మద్రాసు ౫—౦—౦

౯ శ్రీ. పి. వి. రాజమన్నారుగారు బి. ఏ. బి ఎల్. అడ్వకేటు మద్రాసు ౫—౦—౦

౧౦ శ్రీ బి. ఏ. కేశవచంద్రగారు చంద్రికా సంపాదకులు మద్రాసు ౫—౦—౦

౧౧ శ్రీ సామి వేంకటాచలం శెట్టిగారు ఎం. ఎల్. ఏ. [illegible] మద్రాసు ౫—౦—౦

౧౨ శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు ఎం. ఏ. తెలుగులెక్చరర్ [illegible] ఓరియంటల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ మద్రాసు ౫—౦—౦

[illegible]

[illegible]
(చిన్నకథ) [illegible] ౧
[illegible] భగవద్గీత [illegible] ౧౦

౩. ప్రత్యూష చీకటి
(చిన్నకథ) [illegible] ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు ౧౩

౪. ఒక సంభాషణ శకలము
శ్రీరంగం శ్రీనివాసరావుగారు ౧౭

౫. తీరనిసమస్య
(చిన్నకథ) చెరుకువాడ వెంకటరామయ్యగారు ౨౦

౬. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు
గన్నవరపు సుబ్బరామయ్యగారు. భారతి సంపాదకులు ౨౫

౭. వ్యాఖ్యానములు
(౧. ఆరోగ్యసంపుటం ౨. నటులు పునర్జన్మ [illegible] ౩ ఆంధ్రనాటకకళాపరిషత్తు ౪. ఆంధ్రమహాసభ [illegible]

౮. హిందీవల్ల తెనుక్కి జరుగుతూవున్న అపకారం
(౧. సంపాదకుడు ౨ కర్ణాటకసాహిత్య పరిషత్పత్రిక ౩ కృష్ణపత్రిక) ౩౧-౩౬

ఏజంట్లు కావలెను

ప్రబుద్ధాంధ్రపత్రికను విక్రయించడానికి ఈ క్రింది స్థలాలలో ఏజంట్లు కావాలి. మంచి కమిషను ఇవ్వబడుతుంది. చందాదారులకు పత్రిక అందచేసే మొకల దానికి వేరే ఇవ్వబడుతుంది.

౧ కాకినాడ	౧౨ నరసారావుపేట
౨ సామర్లకోట	౧౩ సంధ్యాలం,
౩ పిఠాపురం	౧౪ కర్నూలు
౪ తుని	౧౫ కడప
౫ విశాఖపట్టణం	౧౬ అనంతపురం
౬ బరంపురం	౧౭ గుంటకల్లు
౭ ఏలూరు	౧౮ ఒంగోలు
౮ బెజవాడ	౧౯ [illegible]
౯ బందరు	౨౦ [illegible]
౧౦ గుడివాడ	౨౧ [illegible]
౧౧ గుంటూరు	[illegible]

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్లువార

జీవామృతము (రిజిష్టర్డు)

సుప్రసిద్ధమగు యీ బలవర్ధకౌషధమును బలహీనతకు చిక్కిన ఎల్లరు సేవింపనగును. ఏ కారణముచేత దేహము నిర్వీర్యత, నిస్సత్తువకు పాలుపడినను యీ జీవామృతము చక్కని దేహమనోబలములను, ఉత్సాహమును, వీర్యపటుత్వమును, ప్రసాదించును.

రెండు సైజులలో దొరకును. పెద్దది రు **3-4-0**; చిన్నది రు **1-12-0**

బాలభాస్కర (రిజిష్టర్డు)

బిడ్డల లివర్ & స్ప్లీను జాడ్యములకు అమోఘౌషధము.

దీనివాడుక జాడ్యము చేరకుండ కాపాడుట మాత్రమే గాక జాడ్యము ముదిరినను నిస్సంశయముగు గుణమిచ్చి మంచి ఆరోగ్యమును కలిగించును. కెమిస్టులందరి యొద్దను దొరకును.

వివరములకు

ఆయుర్వేదాశ్రమము

151. గోవిందప్పనాయక వీధి, తపాలపెట్టె 287,

మదరాసు

" ప్రబుద్ధాంధ్ర "



శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

ప్రబుద్ధాంధ్ర

౬ సంపుటము | రాజమహేంద్రవరము జనవరి ౧౯౩౯ | ౧ సంచిక

తల్లిప్రాణం

సుబ్రహ్మణ్యశాస్త్రి—సంపాదకుడు

"చెప్పిన మాట విను"

"నేను వినమండీ"

"అలా కాదు. కొంచెం ఆలోచిస్తే నీకే తెలుస్తుంది యేమీ లాభం లేదని"

"చదువుకుంటే లాభం వుండ దని మీరు కనక అనగలిగారు. వూరుకోం డింక"

"శిరోమణి పరీక్ష యిచ్చినా మొగాళ్లకే దిక్కూ దివాణమూ కూడా లేకుండా వున్న రోజు లివి. అమ్మాయి విద్వా నయితే—"

"అయితే అని సందేహం యెందుకూ?"

"అవుతుందే అను. అయితే అది వుద్యోగం చేస్తుందా వూళ్లేలుతుందా?"

"చెయ్యకపోడానికి తెలివితక్కువదా, చురుకు లేనిదా?"

"అది కాదు..........అవసరం—"

"అంటే?"

"అది తప్ప మనకి మరెవ్వరూ లేరుకదా, యిదంతా అనుభవించక నాకరీ కర్మం యేమిటే దానికి?"

"అనుభవించడానికే పెట్టిపుట్టిందా అమ్మాయి?"

"........................"

"చేతులారా దాని గొంతుకు పిసికేశారు మీరూ మీ అమ్మానూ. మొగుడు చస్తే చచ్చాడు చదువనీ, పుస్తకా లనీ, పత్రికలనీ, సభలనీ—ఆనందట్లో పడేనా కాలం గడిపేసుకోనివ్వండి దాన్ని"

"కావలసినన్ని వ్రతాలు చేసుకోవచ్చు. తీర్థయాత్రలు—"

"బుర్ర కూడా గొరిగించేస్తా నన్నారు కారు నయమే కొంతవరకు"

"........................"

"అమ్మాయి జోలి మీకక్కరలేదు. "మేనరికానికి వొప్పుకో"నని నేనెంత మొత్తుకున్నా, "నాకీ మొగుడు వద్దు మొర్రో" అంటూ అదెంత యేడ్చినా మొండిపట్టు పట్టి యింతకు తెచ్చారు కాపరం. పుట్టిన వొక్క బిడ్డా మోడయిపోయి—మీకు జాలి వుందా? కనికరం వుందా? దుఃఖం యెరుగుదురా మీరు?"

"......................."

"అంత చక్కని పిల్లని మీరా లెక్కడేనా చూశారా? దాని తెలివితేటలికి హద్దు చెప్పగలరా మీరు? దాని పాటేదా, దాని వొబ్బిడి, దాని నిదానం—ఇవన్నీ గంగలో కలిసిపోవలసినవే!"

"... ...."

"మంకుపట్టు పట్టానని మీకు కోపం అక్కరలేదు. ఇది తప్పు మీరేం చెప్పినా—యిదివర కల్లా వినలేదూ!"

"......................"

"ఆడదాని మాట వినడం నామోషీ అనుకుంటూన్నారేమో, తల్లిమాటా, అక్కమాటా వినడంకంటే తప్పుకాదు పెళ్లాం మాట వినడం"

"మరొకటీ, మరొకటీ అయితే—"

"ఇది మరొకటి కాక యింకేమిటి!"

"......................"

"ఆడాళ్ల కష్టసుఖాలు మొగాళ్లకి అర్థం కావు. చావలేక బతికివున్నాను నేను. ఏడవలేక నవ్వుతున్నాను. ఎదురొమ్ముమీద కుంపటిలాగ భరించీదాన్ని నేను. నా కేం తెలుస్తుందీ!"

"......................"

"వొక్కరోజు మీరింటో లేకపోతే—వొక్కపూట నవడకపోతే యెలాగో వుంటుంది నాకు. మొన్ననే పదిహేనేళ్లు నిండిన పిల్ల. దానికి వైరాగ్యం పట్టుబడాలంటే మాటలా?"

"......................"

"పోనీ, మీమాట చెప్పండి. మీరు నాకేసి చూడ్డం మానేస్తారా?"

"......................"

"నాతో మాట్లాడకుండా వుంటారా?"

"......................"

"వొక్కదానికీ జవాబు చెప్పకపోతే యేం చేతున్నా నేను?"

"ఇప్పుడే కాదూ నువ్వు వద్దన్నావు?"

"వద్దే"

భద్రమ్మ తీక్ష్ణంగా చూసింది. ఆచూపులు భరించక రామబ్రహ్మం మొగం పక్కకి తిప్పుకున్నాడు.

ఇద్దరూ వొక్క నిమిషం వూరుకున్నారు.

తరవాత, భద్రమ్మ, మేజామీద వున్న తాంబూలపు పళ్లెం వొడిలోకి తీసుకుని "ఇలా తిరగండి" అంది.

అతను మాట్లాడకుండా తిరిగాడు.

"దగ్గిరికి రండి"

"అతను జరిగాడు"

"నాకేసి చూడండి"

అతను చూశాడు.

"కోపం వచ్చిందా?"

అత నందుకు జవాబు చెప్పకుండా ఆమెనోటికి తములపాకుల చిలక లందించాడు.

౨

కండువా మడత విప్పుతూ రామబ్రహ్మం వీధిసావడిలోకి వచ్చాడు. వెంకుసోదెమ్మ గంభీరంగా చూస్తూ "యే మాలోచించావు నాయనా?" అంది.

"ఇంకా యేమీ నిశ్చయించలేదమ్మా"

"ఏమీ అంటే?"

"చదువు చెప్పించడమా మాన్పించడమా—"

"చెప్పించడం యిదివరకే జరుగుతోంది. ఇక నువ్వాలోచించవలసింది మాన్పించడం మాటే"

"......................"

"నలభై అయిదేళ్ల వాడవు, చిన్నాడవా, చితకాడవా? ఈపాటికి కాస్త పెద్ద తరహా నేర్చుకోవాలి"

"......................"

"నువ్విలాగ నీళ్లు నములుతూ కూచుంటే—అప్రతిష్ఠ వచ్చిందంటే—"

"చదువుకుంటే అప్రతిష్ఠ యేమిటమ్మా?"

"......................"

"పోనీ, బడికి వెళుతోందేమో అంటే అది లేదాయె. ఇంటో కూచుని—"

"నువ్వు వచ్చి నన్ను తీసుకుపో" అంటూ కృష్ణమూర్తికి రుక్మిణీదేవి వుత్తరం రాస్తుందిట. ఆవళంగా ఆవిడ కులదేవతకి మొక్కడానికి గుడికి వెళుతూ వుంటే అతగాడు అడ్డం వచ్చి—ఇలాంటిదేనా యీడు వచ్చిన పిల్ల మొగాడిదగ్గిర చదవ్వలిసింది!"

"....................."

"పైగా, పాతికేళ్లవాడు కళ్లు తిప్పుకుంటూ పాఠం చెప్పడమా?"

"....................."

"సుందరి ఏం చేస్తోందండీ అమ్మమ్మగారూ" అంటూ వస్తాడు గురువు నని పేరుపెట్టుకునీ ఆపిల్లాడు. తాను నాకు కూతురి కొడుకా? ఇది కొడుకు కూతురా? వరస యెలా కల్పించాడో చూశావా?"

"... ...."

"ఆహితాగ్నుల కుటుంబంరా మనదీ. అక్కడ అక్కా బావా యిది విని సిగ్గుతో కుళ్లి చచ్చిపోతున్నారుట్రా"

"....................."

"నీకు మాత్రం తెలవనక్కరలేదూ?"

"అమ్మాయి యేమంటుందీ?"

"మచ్చికపడింది, అది మానుతుందా?"

"....................."

"ఇవాళ ఆపిల్లాడు వస్తే "మా అమ్మాయి యిక చదువుకోదు, వెళ్ళిపో" అని చెప్పెయ్యనా?"

"....................."

"మాట్లాడ వేమిరా?"

"అయితే: అక్కకీ బావకీ సిగ్గెందుకూ? కుళ్ళి చచ్చిపోవలసినంత—"

"అయ్యో! అయ్యో! కొడుకు చచ్చిపోయాక-ఈడు వచ్చిన కోడలు వీధెక్కి చదువుకుంటోం దంటే— ఏమిట్రా, నీకింత మంచీ చెడ్డా తెలవకుండా వున్నాయీ!"

"మనం మాత్రం మన అమ్మాయి మంచిచెడ్డలు చూచుకోమూ?"

"చూచుకోవా లనే కాదూ నేను చెప్పడం!...... అల్లుడు చచ్చిపోయా డని నీపెళ్లాని కేమేనా—సుందరమ్మ కేనా దుఃఖం—అసలు నీపెళ్ళామే మార్చేస్తోంది దాన్ని"

"ఎలా మారుస్తోందీ?"

"ఏమో. నీమామగారు వీరేశలింగానికి స్నేహితు డని లోకం అంతా చెపుతుదురు"

"వీరేశలింగంగారు చచ్చిపోయారు కామా?"

"నీమామగారు—"

"తప్పుతప్పు. ఎవళ్లేనా వింటే బాగుండదు వూరుకో. నువ్విలాంటి మాట లంటావు కనకనే నీకూ కోడలికి పడకపోవడం"

"నేను పోరి అమ్మాయిని కిష్టవ్వ కిప్పించా నని— అక్కకీ బావకీ అప్రతిష్ఠ రావడంకోసం నీపెళ్లాం—"

"అప్రతిష్ఠ రావడంకోసం?"

"పిల్లమనస్సు—"

"పిల్లమనస్సు.........ఏమిటి?"

"మొన్న వొక కోమట్లపిల్ల మళ్ళీ పెళ్ళి చేసుకుని యీవీధిలో వూరేగితే నీపెళ్ళామూ, అమ్మాయీ సంబరపడుతూ వీధి అరుగెక్కి—"

"నువ్వు చెబుతూ వున్న వేదాంతం నాకు బోధపడ్డం లేదు. ఏమిటేమిటో కల్పించుకుపోతావు గాని అసలు సంగతి—"

"నువ్వు గ్రహించుకోవాలి; గాని యింతకంటే యేం చెప్పనురా నేనూ?"

"చెప్పలేకపోతే వూరుకో. నువ్వూ కోడలూ యేదో కుళ్ళు పెంచుకుంటూ మధ్య నన్నేడిపిస్తున్నారు. మీ గొడవలు నేను తీర్చలేను"

"వెళ్ళిపోతావుట్రా?"

"....................."

"వోరి చచ్చుపెద్దమ్మా! ఇంచేతే—నీదగ్గిర చేవ యింతగా వుండమట్టే ఆపీనుగు వొంటికాలి భరతం ఆడుతోంది.........అమ్మమ్మ నిట నేనీ ఫాజీకి. నామన మడు చచ్చి నేనేడుస్తూ వుంటే మధ్య యీదగాకోరు—రానియ్యి"

ఇలా రుంజుకుంటూ వెంకుసోదెమ్మ అక్కడే కణా యించుకూచుంది.

3

"చూశావుటే అమ్మా?"

"ఏమిటమ్మా?"

"శాస్త్రుల్లుగారు రాలేదుటే"

"ఎంచేతో ?"

"వచ్చివెళ్లిపోయారుట"

"ఎవరు చెప్పారూ ?"

"నాయనమ్మ"

"రాలేదని యెవరు చెప్పారూ ?"

"నాయనమ్మే"

"వొకమాటు రాలేదనీ, వొకమాటు వచ్చి వెళ్లిపోయా రనీ—"

"వుండకుండా వెళ్లిపోయినప్పుడు వచ్చినా రానట్టే కాదూ అంది నాయనమ్మ"

"అలాగా ?......చూశావా ? ......ఏవో వుల్లిపుమాట లని ఆవిడే పంచేసి వుంటుంది"

"పరీక్షలు దగ్గిరికి వస్తున్నాయే. ఈసంవత్సరం ఆఖరుది కూడానూ"

"మీనాన్న రానియ్యి చెబుతాను"

"..... ...ఇప్పుడు వాళ్లి రామలక్ష్మికి పాఠం చెబుతూవుంటారు శాస్త్రిల్లుగారు. అక్కడికి—"

"అక్కడ కాదు. సోమశేఖరంమామయ్యగారి యింటికి వెళ్ళి, వాళ్ళ లచ్చిగాణ్ణి పంపి రప్పించిపెట్ట మని అత్త నడిగి యివాళకి అక్కడ చెప్పించుకో పాఠం"

"అలాగే"

"రామలక్ష్మిగారి యింటికి వెళ్ళకు సుమా"

"వెళ్ళను వెళ్ళను. మొన్న యెలాంటి మాటలందో రాశావా ? నేను మరిచిపోతానేం ?"

* * * * *

"మాబావ వుత్తరం రాశాడు"

"ఏమనీ ?"

"అమ్మాయిని చదువు మాన్పించ మనీ"

"కొడుకు చచ్చాక కూడా తమ పెత్తనం యేమిటి వెడిపె త్తనం ?"

"......................"

"మీ అమ్మ యేవో రాసివుంటుంది వున్నవీ లేనివీ చెప్పించి"

"వూళ్ళోవాళ్లు కూడా నన్నాక్షేపిస్తున్నారు"

"ఎందుకో ?"

"చదువు మాన్పించడం యిష్టం లేకపోతే ముసలి పండితు డెవరూ దొరకలేదా—"

"చదువు చెప్పించడానికి వొప్పుకున్నారు కదా ?"

"వాళ్ల సలహా యేమో మానిపించమనే"

"పనిలేని మంగలి పిల్లితల గొరిగాడుట"

"......................"

"వేంకటదీక్షితులుగారి సోమిదేవి కాళ్లకి జోడు తొడుక్కుని, నెత్తిమీద గొడుగు వేసుకుని నన్నే చూసుకోం డంటూ దొరసానిలాగ మొగాళ్ళ నందర్నీ రాసుకుంటూ బడికి వెడుతూ వస్తూ వుంటే నోరెత్తలేని వాళ్ళు మన అమ్మాయికి చక్కట్లు దిద్దకోవడం యెందుకూ ?"

"మన వంశం అలాంటిది కనక"

"అ-లా-గా ?"

"ఏం తక్కువా ?"

"అయితే ; వంశం వంశం అని మహాగొప్ప చెప్పుకుంటున్నారుకదా, మీవంశంలో మొగాళ్లెవరేనా చదువుకోకుండా—ప్రయోజకత్వం లేకుండా వున్నారా యిదివరకి ?"

"......................"

"మీ అక్కలాగ గిల్లి, రక్కి, యేడ్చి, దొర్లి పట్టు నెగ్గించుకునేవాళ్లెవళ్లేనా పుట్టారా మీవంశంలోను ?"

"......................"

"పోనీ, మీఅమ్మ అమ్మాయిని "కాకినాడ పెడదాం ర"మ్మందిట విన్నారా ?"

"ఎందుకో ?"

"వెధవకోడళ్లూ, వెధవకూతుళ్లూ వున్నవాళ్లకి దాసీలూ, వంటలక్కలూ అక్కర్లేదట కాదూ ?"

"......................"

"రామేశ్వరం ప్రయాణం కూడా తలపెట్టిం దన్నమాటేనా మీ అమ్మ ?"

"......................"

"ఎలాంటి ఆలోచనలు జరుగుతున్నాయో తెలుసోందా ?"

"......................"

"ఆమెందుకట్టని చూసుకుంటూనేనా బతకనిచ్చేటట్టు లేదన్నమాట కాదూ మనల్ని ?"

"అలా అందా మా అమ్మ ?"

"అమ్మాయి అబద్ధం చెప్పిందనే ?"

"......నువ్వూ మాఅమ్మా వేసే యెత్తులు చూస్తే కంగారెత్తిపోతోంది నాకు"

"అయితే నేను కూడా యెత్తులు వేస్తున్నా నన్న మాటే. అవునా ?"

"......................"

"అమ్మాయి మీద కూడా యేదో తుట్ట వడేసెయ్యండి"

"......................"

"అర్ధాయుష్యవు—కొంకనక్క మొగుణ్ణి కట్టిపెట్టిన మీకు సందేహం వుండదు కాని—"

"అమ్మాయి యేం జవాబు చెప్పిందో ?"

"దాన్నే అడగండి మీరు"

"......................"

"వెడతారేం ?"

"......................"

"కాఫీకి వేళ అవుతోందండీ"

"మేడమీద వుంటాను"

"అయితే, నేనూ వస్తాను పదండి"

"కాఫీ చెయ్యవూ ?"

"అమ్మాయి చేస్తోంది......"ఇక నే నెలాగా అత్తవారి యింటికి పోవలసిన దాన్నే కనక, వున్న నాలుగు పూటలేనా కాఫీ నేనే చేసి యిస్తాను నాన్నగారి" కంటూ అది సిద్ధపడింది నన్ను దూరంగా కూచో మని"

"...చేతులు కాల్తాయేమో పాపం, నువ్వు తేవడమేనా చెయ్యరాదూ ?"

"దాని ప్రాణాలకే యెసరుపెడుతోంది మీ అమ్మ చేతులు కాలడం అంతకంటె యెక్కువా ?"

"శూలాలతోటీ, యీటెలతోటీ పొడిచేస్తున్నావు"

"ఇలా చూడండీ !.........నేనే ?"

"......................"

"......................"

"పైని వుంటా మని చెప్పేనా రా పాపం"

"దానిమీద మీ కంత జాలేవుంటే. అది వున్న చోటికే వెడదాం రారాదూ ?"

"అయితే పద"

"నేను పాన్‌దాను తీసుకువస్తాను మీరు ముందు నడవండి"

"......................"

"మీ రెందుకూ పైకి ?"

"నువ్వూ నేనూ కలిసే వెడదాం ......"

"......నాకొద్దుబాబూ !"

"ఊ, హూ"

"నేనొప్పుకోనండీ"

"......................"

"వల్లకాదు......వినండి......వదలండి.....మెట్లమీద కట్టకట్టుకు నడిస్తే......అబ్బ......ఏమో.......అమ్మాయీ !"

"......................"

"వోమా టిలా—పిలిచెయ్యనా ?"

"ఇప్పుడు చేసిం దేమిటో ?"

"లేకపోతే మీరు మరీని......అలాగ......అలాగ...వొళ్లూ వొళ్ళూ తగుల్తూ నడిస్తే చాలదూ ?"

"నువ్వు చిన్నపిల్లలాగ—ముద్దొస్తూ—"

"నుంచోండి వొకమాటు"

"ఎందుకూ ?"

"ఇరవైయేళ్ళ నుంచి కాపరం చేస్తూవున్న మనమే యిలాగ—"

"మొగుడికీ, పెళ్ళానికీ యిరవైయే ళ్లేమిటి ముప్ఫయ్యేళ్ళేమిటి ప్రే—"

"అయితే మొగుడు లేనివాళ్ళ గతి యేమిటి ?"

"......................"

"జవాబు చెప్పరేం ?"

"......................"

"మాట్లాడ రేమండి ?"

"పైన చెబుతాను రా"

"నాకక్కర్లేదు"

"బంగారవు బొమ్మవు కాదూ ? రత్నాల సొమ్మువు కాదూ ?"

"ఏమో ?"

"......................"

"గడ్డంపట్టుకు బతిమాలితే నాకు పొరిగిందా యేమిటి ?"

"........................"

"నాన్నగారండీ !"

"అదిగో. అదిగో......వలకరేం ?"

"......................"

"అమ్మా ! ఎక్కడున్నావే ?"

"ఇద్దరమూ చెట్టాపట్టాలు వేసుకుని వొక్కమాటే వలుకుదాం ఏం ?"

"అడగక్కరలేదు. మీరు వదండి ముందు...... వెళ్లండి"

"......................"

౪

"నువ్వు ఆడపిల్లలకే గాని మొగపిల్లలికి పాఠాలు చెప్పలేవా యేమి టబ్బాయీ ?"

"చెప్పకేం ?......ఇలా అడిగా రేం ?"

"తెలవక అడిగానులే"

"నాకు డబ్బిచ్చేవరిస్తే వారి కందరికీ చెబుతాను చదువుకోడానికీ, చదువు చెప్పడానికీ ఆడా మొగా భేదం యేమి టండీ అమ్మమ్మగారూ ?"

"నేను అమ్మమ్మనా నీకు ?"

"......................"

"నాయనమ్మా" అనకూడదూ?"

"అప్పుడు మాత్రం యీ ప్రశ్న రాదూ ?"

"అసలు నన్ను వరసపెట్టి పిలవడం యెందుకూ నువ్వు ?"

"వద్దంటే—మాట్లాడడం కూడా మానేస్తాను"

"మానెయ్యి. తప్పకుండా మానెయ్యాలి"

"నిథిగా మానేస్తాను. మిమ్మల్ని వరసపెట్టే కాదు పూరికే పిలవడమూ—పలకరించడమూ కూడా నాకేమీ అవసరం లేదు"

"......................"

"......సుందరీ !"

"...సుందరమ్మా" అనలేవూ ?"

"......................"

"మాట్టాడవేం ?"

"......................"

"నిన్న"

"......................"

"......అలా నుంచో దిమ్మచెక్కలాగ......"

ఇలా ధుమధుమలాడుతూ లోపలికి వెళ్లి తలుపులు బిగించుకుంది ముసలమ్మ.

* * * * * *

"ఎక్కడికో వెళుతున్నారు కామోను"

"అవును"

"ఇనప్పెట్టె తాళం తీసి వెళ్లండి"

"ఎందుకూ ?"

"అమ్మాయికి బట్టలు కావాలి"

"ఏమాత్రం కావాలి సొమ్ము ?"

"రెండువందలు"

"......................"

"వులిక్కివడనక్కర్లేదు...మీ అమ్మ మల్లువంచెలు కట్టిద్దామనుకుంటోంది కాని సాగనివ్వను నేను. ఇప్పటి దాకా వుప్పాడచీరలతో వరిపుచ్చుతున్నాను; గాని యివాళ దక్షిణాదిచీరలు కొంటాను రెండు"

"లోకం——"

"......................"

"కుళ్లి చావనియ్యండి"

"మీ రాలోచిస్తూ కూచుంటే యిది తప్పేది కాదు. తొరగా లేవండి"

"మరోమాటు కొందువుగాని"

"వల్లకాదు"

"......................"

"పెట్టె తీస్తారా తియ్యరా ? "

"పదిరోజుల్లో నేను చెన్నపట్నం వెడతాను కాదూ? అక్కడ తెస్తానులే మంచిరకం"

"ఇవాళే కట్టబెట్టాలి అమ్మాయికి. నాలుగుగంటల వేళ మంచి దని చెప్పివెళ్ళారు వెంకటావధానులుగారు.

బజారుకి వెళ్ళడానికి ఒక బండికూడా తీసుకురావాలి నాకు"

"......................"

"పెట్టె తియ్యండి ముందు"

"పెట్టెలో మూడువందలే వున్నాయి. రెండువందల యాభై రూపాయలు చేబదు లిమ్మంటూ కొడుకుని పంపించింది మాఅక్క"

"అందుకా దీక్షితులు రాకా? ఏమన్నారు మీరు?"

"అలాగే అన్నాను"

"వల్లకాదు...నాకు రెండువందలూ యివ్వాలి"

"ఇప్పటికి ఒక్క వంద పుచ్చుకో"

"పెట్టె తియ్యండి చెబుతాను"

"......................"

"......................"

"......................"

"ఈ రెండువందలూ అమ్మాయి బట్టలికి. ఈపాతికా శాస్త్రిల్లుగారికి జీతం. ఈపాతికా నాకు కావాలి. ఈపదీ పాలవాడికి. మిగిలినవి—"

"ఇక నలభై మిగిల్చావు"

"నేతిమనిషీ నూనెమనిషీ రేపు వస్తారు. ఆనలభయీ వుండనివ్వండి...అన్నట్టు కాఫీగింజలూ, గోధుమనూకా అయిపోయాయి. అవి కూడా యిప్పుడే తేవాలి"

"......................"

"నేనూ అమ్మాయీ బజారుకి వెళ్ళివస్తాం, మీరెక్కడికీ వెళ్ళకండి మేము వచ్చేదాకాను"

"......................"

"తాళం వేసెయ్యండి మరిచిపోక......"

*　　*　　*　　*

"ఈచీర కట్టుకుంటే బాగుందా నాన్నగారూ?"

"నిక్షేపంలా వుంది...ఎంత చెప్పాడు ధర?"

"ఎనభై ఆరురూపాయలు పుచ్చుకున్నాడు...దణ్ణం పెడతాను పాదా లివ్వండి నాన్నగారూ!"

"........ఎంతనేపుతల్లీ కళ్ళకద్దుకోడం?"

"......................"

"ఏంచెయ్యనమ్మా నేను? వూరుకో. ఇంతే పెట్టి పుట్టాం మేము. మాఅమ్మవు కాదూ?"

"వీ-ర-భద్ర-పు-రం-జె-ళ్ళా-లి-నాన్నగారూ!"

"వాళ్ళ జానకమ్మ కూతుర్ని తోట్టిలో పెడతారండీ"

"రాత్రికి వస్తావా?"

"చెప్పలేను"

"అయితే—మీఅమ్మకూడా వస్తుందా?"

"రాదుట"

"ఏంచేతా?"

"ఆవిడ మన స్నేమీ బాగాలేదుట"

"ఏం?"

"నాయనమ్మా, ఆవిడా మాటా మాటా అనుకున్నారండీ"

"ఎందుకూ?"

"అత్తయ్యకొడుకు రూపాయలకోసం వచ్చాడుట కాదూ?"

"అవును"

"నాకూతురికి పంపకుండా చేస్తావా" అని ఆవిడా, "నాకూతురికి లేకుండాచేద్దా మనుకొన్నావా?" అని యీావిడా అందుకున్నారు"

"ఇప్పుడు చల్లారిపోయింది కదా?"

"నాయనమ్మ పెత్తనాలకి వెళ్ళిపోయిందిలెండి"

"......................"

"బండి తెచ్చిపెట్టరూ నాన్నగారూ?"

"రాత్రికి తప్పకుండా వచ్చెయ్యి తల్లీ!"

"ఎందుకండీ?"

"నువ్వు బంతిలో లేకపోతే నాకు భోజనం నయించదమ్మా!"

"అలవాటు చేసుకోండి నాన్నగారూ"

"ఏం?"

"నేనత్తవారింటికి—"

"మాఅమ్మవు కాదూ? మాతల్లివి కాదూ? ఇ! ఆమాట యెత్తకమ్మా. మరిచిపో"

"......................"

"వస్తావా?"

"......................"

"వస్తానను"

"ఏడున్నర లోపున రాకపోతే మాత్రం మీరు భోజనం చేసెయ్యండి"

"ఎనిమిది గంటలదాకా కనిపెట్టుకుని వుంటాను. ఇవాళ రెండో ఆటకి సినీమాకి వెడదాం: ఏం?"

"అలాగే లెండి"

"జట్కా తీసుకురానా ?"

"ఊఁ"

"రానూ పోనూ అక్కర్లేదు కాదూ!"

"అక్కడ మరో జట్కా పిలిపించుకుంటాను లెండి వచ్చేటప్పుడు"

"సరే"

౫

రాత్రి పన్నెం డయింది. రామబ్రహ్మం సినీమాకి వెళ్ళి అప్పుడే వచ్చాడు. భద్రమ్మ యింకా మేలుకునే వుంది; కాని మంచంమీద అటూ యిటూ దొర్లుతూ—ఏదో పోగొట్టుకున్న దానిలాగా, ఏదో కట్టుళ్లలో వున్న మనిషిలాగా అటమటించిపోతోంది. మొగుడు లోపలికి రావడం చూసింది; కాని లేవలేదు. పలకరించనూ లేదు. అతనిమీద దృష్టి వున్నట్టే లేదు. ఇదంతా చూసి దిగాలుపడి అతనే దగ్గిరికి వెళ్ళి వొంటిమీద చెయ్యివేసి పలకరించాడు.

"......అలా పడుకోండి"

"ఎందు కిలా వున్నావో చెప్పవూ ?"

"......................."

"నన్నేడిపిస్తావా!...చెప్పవూ ?"

"మీ కేం యేడ్చేదాకానూ ?"

"నీకు మాత్రం యేం వచ్చిం దిప్పుడూ ?"

"పుట్టిన వొక్కపిల్లా మోడయిపోయి వునూరుమంటూ కళ్లయెదుట తిరుగుతూ వుంటే తల్లిపేనుగు కడుపెంత తరుక్కుపోతుందో మీ కేం తెలుసూ!"

"నిజమే; కాని యివాళ కొత్త యేం వచ్చింది!"

"దీనికి పాత అంటూ వుందా!...వురిటిలో చచ్చిపోతే వొకటే యేడువయిపోవును. ఇవ్వి జేటుగాని కాకుం గొంతుకోత. నాకళ్ళు పోతే బాగుండిపోను"

"......................."

"ఆచీర కట్టుకుని, ఆనగలన్నీ పెట్టుకుని, అద్దం ముందు నుంచుని సవరించుకుంటూ వుంటే—చూడలేకపోయాను. కళ్ళమ్మట నీళ్ళు వచ్చాయి"

"......................."

"ఇక అక్కడ నుంచోలేకపోయాను. "అమ్మా వెడుతున్నానే" అని అమ్మాయి చెబితే ఎదురుగా నుంచుని "వెళ్లిరా" అనలేకపోయాను"

"......................."

"దీపాలు పెట్టాక తలనిండాపెట్టి మెడనిండా దండలు వేసి యేడుస్తూనే కళ్లనిండా చూసుకుందా మనుకుని బుట్టెడు మల్లెమొగ్గలు కొన్నాను. అంతట్లో వీరభద్రపురంనుంచి పార్వతమ్మపిన్ని వచ్చి పిలిచింది. ఆదరాబాదరా చిన్నదండ గుచ్చి తలలో పెట్టుకుని చక్కాపోయింది మాఅమ్మ. పువ్వులన్నీ అలాగే వుండిపోయాయి"

"......................."

"అది శుభకార్యం కోసం వెడుతూ వుంటే "నేనమ్మా తల్లి" నని చెప్పుకుంటూ కూడా వెళ్లలేక యింటో మగ్గిపోతున్నాను. నాబాధ మీ కేం తెలుస్తుంది! కులాసాగా సినీమాకి వెళ్ళారు, నిద్ర వేళకి కూనిరాగాలు తీసుకుంటూ వచ్చారు—"

"నే నెంత యేడుస్తున్నానో—"

"అమ్మతో కలిసి దాన్నేడిపించారు. నాకడుపులో రాయి పడేశారు. ఇదంతా చేశాక మీరు మాత్రం యేడవకుండా యెలా వుండగలరూ!...పోనీ, యిప్పటికేనా "అయ్యో బుల్లెమ్మ" అని దానిమీద యేమేనా ప్రేమ వుందా!"

"......................."

"చదువు కూడ మానిపించాలని—అప్పుడే మరువు వస్తుందా!"

"......................."

"అనేకమంది తమ వెధవకూతుళ్లకి మళ్లీ పెళ్ళిచేసి ఆనందిస్తున్నారు. మీరు—"

"కొంప మునిగిపోదూ!"

"పోనీ, దానిదారి నది వెళ్ళిపోయి పెళ్ళిచేసుకుంటుంది. వొప్పుకుంటారా ?"

"వొప్పుకుంటారా అంటే—"

"ఇంటికి తీసుకురానక్కరలేదు. దాని యింటికి వెళ్లేనా మీరు చూడనక్కరలేదు. దానికేమీ—వొక్క దమ్మిడీకూడా పెట్టనక్కరలేదు. తన కిష్టంవచ్చిన పిల్లాణ్ణి పెళ్ళాడి కలోగంజో తాగుతూ దాని బతుకు అది బతుకుతుంది. అలాగేనా యేర్పాటుచేస్తారా ?"

"......................"

"మంచివయస్సు వచ్చింది. ఎక్కడలేని రూపమూ వచ్చింది. చదువు వంటబట్టింది. అందచందా లన్నీ—మంచి గ్రహింపు శక్తి కలిగింది. అలాంటిపిల్లని మూల బడి యేడుస్తూ వుండ మనడం పాపం కాదూ? మనకి పుట్టగతు లుంటాయా ?"

"........................."

"మాట్లాడ రేమండీ ?"

అతను జవాబు చెప్పలేదు.

దూరాన బాజాలచప్పుడు.

"పలక రేమండీ ?" అంటూ భద్రమ్మ అతని రెక్క పట్టుకుని కదుపుతూ అడిగింది.

"అమ్మాయిని చూడాలేనూ. లోకనింద సహించాలేనూ"

"అది యింటో వుంటే చూడ్డం మాన్తుందా ?"

"నే నెంత యేడుస్తున్నానో—"

"నిజంగా ?"

"........................."

"మీఅమ్మ చచ్చిన మనమడికోసం యేడుస్తోంది; కాని బతికున్న మనమరాలికోసం యేడవడం లేదు. తెలుసునా మీకు ?"

బాజాల చప్పుడు దగ్గిరదగ్గిరకు వస్తోంది. భద్రమ్మ లేచి పక్కన కూచుని అతని చెయ్యి పట్టుకుని "అది మునపటిలాగే యింటో తిరుగుతూ వున్నా న్నాళ్లూ మనకీ యేడుపు తప్పదు. మనకి కనపడకపోయినా సరే ఎక్కడో సుఖపడుతోం దంటే మన కదో ధైర్యమూ, ఆనందమూనూ. ఏమంటారూ ?"

"బాగానే వుంది కానీ—"

"ఇక కానీ యెందుకూ మరీ ?"

"అమ్మాయిని విడిచిపెట్టివుండగలమా మనము ?"

"అది కుమిలిపోతూ వుంటే—ముగ్గిపోతూ వుంటే చూడగలం. కదూ ?"

"........................."

"దేనికీ జవాబు చెప్పకపోతే యేం చెయ్యనండీ ?"

"ఇప్పుడీ ధోరణి యేమిటి నీకూ ?"

"సింగారించుకుని యెదుట నుంచుంటే పెళ్లికూతురులా కనపడిందండీ పిల్ల! పెళ్ళికళ—"

"నీమాటలు సరిగా వినపడ్డం లేదు. బాజాలు వెళ్లిపోనియ్యి"

భద్రమ్మ మొగంమీద వుత్సాహం అంకితమయింది. కాని అది అతనికి కనపడకుండా ఆమె మొగం పక్కకి తిప్పుకుంది.

అతను యాదాలాభంగా కిటికీకేసి చూడగా వీధిలో పట్టపగలులాగ వెలుగు. ఆపైని మనస్సుని ఉద్రూతలూపుతూ చక్కని సన్నాయిపాట.

"ఏదో వుత్సవం మన వీధిలోకే వచ్చినట్టుంది. చూద్దామా ?" అన్నా డతను. ఆమె జవాబు చెప్పలేదు; కాని చెయ్యిపట్టు కొంచెం సడల్చింది. అతను మంచం దిగి ఆమెని పొదివిపట్టి దింపాడు.

ఇద్దరూ అలాగే వుండి చెరో అడుగూ ముందుకేశారు.

సరిగా యీసమయంలో "అబ్బాయో—య్! నాయనోయ్! కొంప మునిగిపోయిందిరోయ్! సుందరమ్మ గొంతు కోసేసిందిరోయ్!" అంటూ యేడుపూ, తలుపు చప్పుడూ వినవచ్చింది.

భద్రమ్మ మొగం వంచుకుని అక్కడే అలాగే నుంచుంది. రామబ్రహ్మం కంగారు పడుతూ తలుపు తియ్యగా గుమ్మంలో లబోలబో మని మొత్తుకుంటూ తల్లి.

"ఏమిటమ్మా ?"

"ఇంకేం వుంది నాయనా ? సుందరమ్మ—అయ్యో కిష్టప్పా"

ముసలమ్మ యేమీ మాన లేదు. రామబ్రహ్మానికి నోట మాట రాలేదు.

భద్రమ్మ యేమీ చలించలేదు.

ఒక్క క్షణం అలా వుండి తరవాత రామబ్రహ్మం ముసలమ్మతో కూడా కిందకి వెళ్ళిపోయాడు.

చూడగా వీధిలో వొక మోటారు. మోటారులో డ్రైవరుపక్కన హితకారిణీహైస్కూలు హెడ్ మాస్టరూ, వెనకవేపున వొక పెళ్లికూతురూ, పెళ్లికొడుకూనూ పైగా ఆపెళ్లికూతురు సుందరమ్మా, పెళ్లికొడుకు ఆమె గురువు కృష్ణశాస్త్రీనీ.

రామబ్రహ్మం కొయ్యయిపోయాడు.

ముసలమ్మ మోటారులోకి వురకపోయింది; గాని మోటారుపక్కనే వరసగా చేతులు కలుపుకు నుంచుని వున్న విద్యార్థులు ఆమెని పట్టేసి ఆపేశారు.

వొక్క క్షణం సన్నాయిపాట నిలిచిపోయింది. అప్పుడు పెళ్లికొడుకూ పెళ్లికూతురూ చిరునవ్వుతో మేడమీదకి చూస్తూ నమస్కారాలు చేశారు. వెంటనే వొక లక్ష మల్లెపువ్వులు మోటారులో ఈచివరనుంచి ఆచివరికి వొత్తుగా పడ్డాయి.

పెళ్లివారి కరతాళధ్వనులతో ఆకాశం చిల్లులుపడి పోయింది. ఉత్తరక్షణంలో మోటారు మెల్లిగా కదిలింది.

భగవంతుడు

కొడవటిగంటి కుటుంబరావుగారు

భగవంతు డున్నాడా లేడా అనే ప్రశ్న అర్థం లేని ప్రశ్న. అటువంటిప్రశ్న ఎవరైనా వేస్తే నీకు భగవంతుడితో ఏమైనా పనుందా అని వెంటనే ఎదురుప్రశ్న వెయ్యాలి; భగవంతుడివల్ల కాగలపని ఏమిటని తరవాత ఆలోచించుకోవచ్చు! ఉన్నాడని గాని లేడనిగాని మీమాంస చెయ్యటం మరీ అన్యాయం; తెలియని విషయాలను గురించి ఖండితంగా మాట్లాడటం అనాలోచనపరుడి లక్షణం. ఉన్నాడని వాదించేవాళ్ళల్లో చాలామంది తమ బాధ్యతలన్నీ ఆతడి నెత్తిన వెయ్య దలచినవాళ్లే; భగవంతుడియందు నమ్మకం లేనివాళ్లు తమ వ్యవహారాలు యావత్తూ తామే చక్కబెట్టుకోగల మనే ధైర్యంతో ఉన్నవాళ్లు.

భగవంతుడి ప్రకృతి జనసామాన్యం దృష్టిలో మారుతున్నది! భూమి అదునుముద్దగా ఉండి జీవకోటి యావత్తూ జలచరంగా ఉన్నప్పుడు ఖమర్థత గల మత్స్యం ఒకటి భగవంతుడనిపించుకుంది. అట్లాగే అవతారాలన్నీ. విచిత్రమేమిటంటే ఈ భగవంతుడు మన కవసరమైన రూపంలో వస్తేనే దణ్ణం పెడతాం కాని అంతకన్న హెచ్చుమహిమతో వస్తే వాడికి మొహాన కొడ్డుతే. మత్స్యావతారం కాలంలో ఏ రాముడో వచ్చి ఉంటే ఆ జలచరాలన్నీ పీక్కుతినేవే! అయినా ఇవ్వటికి అయిదువేల సంవత్సరాల క్రితం దేవుడనిపించుకున్న శ్రీరాముడి కింకా మర్యాద జరుగుతున్నది. ఈరోజుల్లో ఊరిలో రాముడుండటాని కవకాశం ఉంది సరేకదా ఈ నాగరికతలో రాముడల్లే ప్రవర్తించేవాడు లోకంచేత తక్షణం బహిష్కరింప బడతాడు. ఈ పరిస్థితుల్లో మనం రాముణ్ణి ఇంకా దేవుడుగానే భావించటం అజ్ఞానం కాకపోతే తప్పకుండా ఎగతాళే! కొందరు మేధావులీ విషయమై నిజానిజాలు కనుక్కున్నవాళ్లు నిరాకారాన్ని అమల్లోకి తెచ్చారు. అటువంటి నిరాకారుడు ఉన్నాడని భావించటానికైనా కారణం కనిపించదు. ఆ నిరాకారంతో మానవుడి కేంపని! పనిలేకుండా ధ్యానం చెయ్యటంలో అర్థమేమిటి? ఏదో పొందుదామనేగా! ఏదో అవుదామనేగా! ఆ కావటానికీ పొందటానికీ సహాయభూతుడయ్యే భగవంతుడు సాకారుడు కావటం లేదా? ఒకవేళ సాకారుడు కానక్కర్లేకపోతే

ఆ పొందే దేమిటో అయే దేమిటో ఆ భక్తులకే స్పష్టంగా తెలీదన్నమాట ! ఆ ధ్యానం బకధ్యానం !

భగవంతుడనే మాటలో అర్థం ఏదైనా ఉంటే సాకారుడైన భగవంతుడి యందే ఉంది. ఎవడైనా విపరీతమైన ఆపదలు ఉన్నప్పుడు మరోడు వాణ్ణి కాపాడితే రక్షింపబడే వాడి ఆపత్తుయొక్క ఎక్కువ తక్కువలను బట్టి ఎక్కువ తక్కువలుగా రక్షించేవాడు భగవంతుడి ఆకారం పొందుతాడు. ఒక్కొకసమయంలో నడివీధిలో రక్షింపబడ్డ మనిషి రక్షించినవాడి పాదాలమీద పడి అంతా మరిచిపోయి ధ్యానం చెయ్యటం మొదలుపెట్టినా ఆశ్చర్యం లేదు. అంత మాత్రానికే మనం ఆ రక్షించిన మనిషే భగవంతుడు వాణ్ణే మనం కూడా ధ్యానం చేద్దామనే బుద్ధి పుడుతుందా? ఆ మనిషికే తెలీ దా తనకే ఏ భగవంతుడన్నా అడ్డపడవలసిన ఇక్కట్లు రావచ్చునని ? అంతదాకా ఎందుకు ? ఏ ఒకవ్యక్తి అయినా శాశ్వతంగా ప్రపంచంలో యుద్ధాలులేకుండా చేస్తే అతడు భగవంతుడుగా పరిగణించబడతాడు—తిరిగి జనసంఖ్య పెరిగి నేలకో మహాసంగ్రామం అవసరం అయే వరకూ ! చూడరాదూ దశావతారాల్లో ఒక పరశురామావతారం ఒక బుద్ధావతారం, ఒక వామనావతారం ఒక కల్క్యావతారం. భగవంతుడు తనవంశంలో తిరిగి తానుపుట్టడు !

మనం నిత్యకర్మకు భగవంతుడిమీద ఆధారపడిలేం. ఎవడిచేతనో చాకిరి చేయించుకుని, నా పొలంలో పండించుకుని తినే భోజనానికి, ఇంకో దేశాన్ని దోచితెచ్చుకు తినే రొట్టెకు, ఓ భగవంతుడా నా అనుదినమైన భోజనాన్ని (లేక రొట్టెను) నా కిమ్ము అనటం భగవంతుణ్ణి ఎగతాళి చెయ్యటమో నన్ను నేను ఎగతాళి చేసుకోవటమో తెలవటంలేదు. ప్రతిపనీ చేసి కృష్ణార్పణమనటం, ప్రతిపనీ మనచేత భగవంతుడే చేయిస్తున్నాడనటం బొల్లికబుర్లు—భగవంతుడికి మనచేత పెధవపనులన్నీ చేయించటమే పనయినట్టు ! ఇక న్యాయస్థానా లెందుకు, శిక్షలెందుకు, ఒకరొక్కరు వేలుపెట్టి పొడుచుకోటా లెందుకు? భగవంతుణ్ణి స్మరించని జన్మవ్యర్థమని భాగవతాది గ్రంథాలు మొదటినించీ చివరవరకూ ఒకటే ఘోష. హిరణ్యకశిపుడికంటె సమర్థుడికి భగవంతుణ్ణి స్మరించవలిసిన అవసరం ఎట్లా కలుగుతుందో ఎవరైనా చెప్పగలరా ? భగవంతుడే లేడని నమ్మాడంటే వాడి తప్పా? వాడు భగవంతుణ్ణి నమ్మక చచ్చాడనటం మరో ఘోరం! అనారోగ్యం వల్ల చావనివాడు ప్రమాదాలవల్ల చచ్చినట్టు సహజమైన చావు చావకుండా కట్టుదిట్టాలు చేసుకున్న జీవి అసహజమైన చావు చావటంలో వింత నాకేం కనపడటం లేదు. కాకపోతే వాడు లోకకంటకుడు కనక వాణ్ణి చంపేసిన మహామృగం ఏదైతే ఉందో అది ఏకగ్రీవంగా భగవంతుడనిపించుకుంది. ఆ ఆకారం ఇప్పుడు దిగివస్తే దాన్ని తక్షణం చంపి వినోదంగా బ్రిటిష్ మ్యూజియంలో పెడతారు. పటాలుపెట్టి గుళ్లుకట్టి దణ్ణాలుపెట్టే మహాభక్తులే ఈ వార్త విని సంతోషిస్తారు.

భగవంతుడి ఆవశ్యకతను గురించి ఆలోచిద్దాం. మనకు చాతకాని పనికి భగవంతుణ్ణి ఎప్పుడూ పిలవం. గజేంద్రుడు—వెనకటి జన్మలో ఎవడైనా కానీ—సామాన్యవు అడివేనుగు. మొసలిచేతులో చిక్కింది. యుద్ధం చేసింది. లాభం లేకపోయింది. దాని మనస్సులో ఒకవిధమైన ప్రార్థన ప్రారంభమయింది. రోజుకు నూరుచావులు తప్పించుకునే జీవికా ప్రార్థనరాదు మానసికంగా గజేంద్రుడికీ ఆపద కల్లోకూడా తలవనిది. ఇటువంటి చావుకది అంగీకరించలేదు. అందులో స్వార్థం చాలాఉంది. చివరకు దానిమోక్షంలో ఫలితానికొచ్చింది. ఆ స్వార్థమే. మొసలిని జయించేశక్తి తనలోనించి రాదని తేలిపోయింది. ఇక అది ఎక్కణ్ణించన్నా రావాలి. ఆ వచ్చేవ్యక్తి మొసలిని పిప్పి పిప్పిగా కొట్టగల ఆయుధాలు అనేకం తీసుకురావాలి. అట్లాగే వచ్చాడు. ఆ సమయాన ఏ పిట్టలను కొట్టేవాడు వచ్చి మొసలిని చంపినా అతణ్ణి గజేంద్రుడు భగవంతుడుగా గణించటానికి సిద్ధమే !

అన్నదానం చేసిన భగవంతుడికి కన్న ప్రాణదానం చేసిన భగవంతుడు సహజంగా ఎక్కువవాడుగా ఉంటాడు. శరీరాన్ని కాపాడుకోటానికి భగవంతుణ్ణి ప్రార్థే

యపడే కాలం క్రమంగా నశిస్తున్నది. మనస్సుకు కలిగే బాధలు వారించే దేవుడు సహజంగా శరీరాన్ని కాపాడే దేవుడికంటె తెలివిగా ఉంటాడు. మనుష్యులు క్రమంగా నాస్తికులు కావటానికీ భగవంతుడు వాళ్లకు దూరం కావటానికీ కారణం సులభంగా ఊహించవచ్చు. ఏ కష్టాలు మనకు పాలబడి పోతవో వాటిని గురించి భగవంతుణ్ణి ప్రార్థించటం క్రమంగా అనవసరమై పోతుంది. ఎప్పుడూ చచ్చేవాళ్లకి ఏడిచేవాళ్లెవరన్నట్టు హమేషా ఉండే బాధనుచూస్తే భయం తగ్గటం, ఒకటి, భగవంతుడది తీసెయ్య లేడనే నమ్మకం, రెండు! అందుకనే అప్పుడప్పుడూ వచ్చిపడే ప్లేగుమొదలైనవి దేవతాస్వరూపాలు. ప్రతిసంవత్సరం ప్లేగుతో బాధపడే నైజాం దేశమంటిచోట ఎంతకాలం ప్రార్థనచేస్తూ కూర్చుంటారు? ఇవాళ భగవంతుడివల్ల తప్ప కాని పని రేపుమనం స్వయంగా చేసుకుంటాం! గజేంద్రుడు మరి రెండు మూడు సార్లు మొసలిచేతులో చిక్కితే భగవంతుణ్ణి ప్రార్థించటం అనుమానమే అవుతుంది. ఒకవేళ ప్రార్థించినా ఆ ప్రార్థన నాలికమీదినించి రావలిసిందే! వేల సంవత్సరాలకింద మనపూర్వుల హృదయాల్లోనించి వచ్చిన ప్రార్థన మనం వల్లెవేసి, అర్థమైన చేసుకోకుండా, మన విధి మనం నిర్వర్తించినట్టు సంతృప్తి చెందుతున్నాం. అటువంటివి మనకు మామూలే. కానీకి నిప్పుపెట్టి చిక్కేయీరోజుల్లో నిత్యాగ్నిహోత్రి అనే మిషమీద గౌరవం పొందుతూన్నవాళ్లు లేరూ? మనపూర్వులు వేటికోసం ప్రార్థించారో వాటికోసం మనం కూడా ఎందుకు ప్రార్థించాలని ఎవరికీ ఉండదు—భజనపరుల్లో. అసలు ఉత్తభజనలో అర్థం ఏమిటి?

భగవంతుడనే వాడుండి మన అందరి మొరలూ వింటున్నాడనే గ్యారంటీ ఎప్పుడూలేదు. అనేకమంది మాకు ఇంకా బతకాలనుందో అంటూ చస్తున్నారు. అంత మాత్రాన మనుష్యులు ప్రార్థించటం మానరు. అది అసంభవం. నిజమైన ప్రార్థన మనస్సులోనించి అప్రయత్నంగా వస్తుంది. అది ఎవరు వింటారు, కోరిక నెరవేరుతుందా అనే ప్రశ్నలుండవు. భగవంతుడు నిజంగా లేకపోయినా చెయ్యటంతప్పదు. కనక ప్రార్థన చేసినంత మాత్రాన భగవంతుడంటూ ఒకడున్నాడని రుజువుకావటంలేదు. కాని మన కోరిక నెరవేరినప్పుడు మన కోరిక ఏశక్తి నెరవేర్చిందో ఆశక్తే భగవంతుడుగా నమ్మి ధ్యానంచెయ్యటంలో ఏమీతప్పులేదు. ఎందుచేతంటే మన కోరిక ఏదైనా తెలిసినపద్ధతిగా నెరవేరేదైనా, దానియొక్క ఆవశ్యకత మనకు అంత ఎక్కువైనది కాకపోయినా మనలో ప్రార్థన బయలుదేరదు కనక. ప్రార్థన అందరూ ఒకదానికే చెయ్యరు సరేకదా ఒకరి కొకరు విరుద్ధంగాకూడా ప్రార్థిస్తారు. ఒకడు కొత్తగా వితంతువులైనవాళ్ల తలగొరుగుడు పడకుండా చెయ్యమనీ, ఇంకోడు వితంతువులజుట్టు దానంతట అదే రాలిపడేటట్టు చెయ్యమనీ! ఒకదేశం మమ్మల్ని యుద్ధంలో గెలిపించి విరోధులను చంపమనీ, ఆదేశస్థులు కూడా అట్లాగే! అదీప్రార్థనే, ఇదీ ప్రార్థనే! దుర్మార్గుల ప్రార్థనా ఫలిస్తున్నది ఫలించేటప్పుడు! శిలల్లే ఒక్కడే దేవుణ్ణిపెట్టి, ఇన్నిపనులూ వాడే చేస్తున్నాడనా?

భగవంతుడికి సంబంధించిన నిరర్థకపు విషయాల్లో— భగవంతుడియందు ప్రేమ, లేక భక్తి, అమ్మాయిల సంగతి తెలిసంతకాలం మనిషమెచ్చిన అమ్మాయిని ఊహించుకుని ప్రేమించటం ఎంత సులభమో భగవంతుణ్ణి ప్రేమించటం అంత సులభం; అమ్మాయిలను గురించి తెలుసుకోదగినదంతా తెలుసుకున్న తరవాత అమ్మాయిలను ఊహించుకొని ప్రేమించటం ఎంత కష్టమో భగవంతుణ్ణిగురించి తెలుసుకోటం అసంభవమని తెలుసుకున్న తరవాత భగవంతుడిమీద ప్రేమ అంత అసంభవం. "ఓ భగవంతుడా! నీతో ఆడతాను. పాడతాను. నిన్ను కౌగిలించుకుంటాను. ఓ నాథా! ఓ అదా! ఓ ఇదా!" అనే మనస్తత్వం నాతలకు మించినది.

"భగవంతుడున్నాడని సంచరిద్దాం? ఉన్నాడా? దెబ్బందిలేదు! లేడా? (జవాబుకా ఇక్కడ కన్నుకొట్టాలి!) నష్టంలేదు!" ఇదో అభిప్రాయం!— వ్యాఖ్యానం అనవసరం.

ఈమధ్య బెర్నార్డుషా భగవదన్వేషణ చేసిన ఒక నీగ్రోపిల్ల అనుభవాలను గురించి చిన్న గ్రంథం రాశాడు. బాగానే ఉందికాని ఎందుకు రాశాడో తెలీదు. దానిమీద ఎవరో మరో పుస్తకం రాసి అంతే ఖరీదుకే అమ్ముతున్నారట. చదవలేదుకాని బహుశా ఆకారణానికే (బెర్నార్డుషా ఎందుకు రాశాడో అందుకే!) అయి ఉంటుంది.

నేను మాత్రం ఈ వ్యాసం రాసిన కారణం దాచదలుచుకో లేదు. మన జీవితంలో దేనితోనూ చేయబడని చీకటికి స్థానం ఉన్నట్టే అగమ్యగోచరంగా ఉన్న ఈ భగవంతుడికీ స్థానం ఉంది. ప్రతి దాన్నీ గురించి నిజానిజాలు తర్కించటం ఎంత అవసరమో దీన్ని గురించి తెలుసుకోవటం కూడా అంత అవసరం. ప్రకృతి మానవుడికి చాలా శక్తి నిచ్చింది కాని దాన్ని మానవుడు చాలా దుర్వినియోగం చేస్తున్నాడు. భగవంతుడికి పది ఆకారాలు కల్పించి ఒక్కొక్క ఆకారం చుట్టూ ఒక్కొకమతం అల్లుకొచ్చారు. చాలాభాగం మనిషి యొక్క మనశ్శక్తి ఎవరి మతాన్ని వారు సమర్థించుకోవడంలో సరిపోతున్నది. భగవంతుడు లింగాకారమా లేక భగవంతుడికి పంగనామా లున్నయ్యా అనేదాన్ని గురించే ఎంతరాయ బడ్డదో చూస్తే కడుపు తరుక్కుపోతుంది. దీన్ని గురించి అభిప్రాయ భేదంవల్ల రొండు మతాలు! మత మేమిటో తెలీకుండా ఈ విధంగా ఒకరి తలకాయ ఒకరు పగలగొట్టుకుంటుంటే అందరూ ఆలోచించవలసిన అనేక విషయాలు అట్లాగే ఉండిపోవటమే కాక ప్రమాదం జరుగుచున్నది.

మన ఆరోగ్యం, మన ఐశ్వర్యం, మన బుద్ధివికాసాలు, ఒకచెంప సారస్వతం, ఆర్థిక స్థితి, కళలు, శాస్త్రాలు, విద్య, నాగరికత ఇవన్నీ వృద్ధయే మార్గం ఏమిటి? ఈ ౧౯౩౪ లో మన కన్న ఈ విషయాల్లో ఎన్ని దేశాల వాళ్లు ఉన్నత దశలో ఉన్నారు! మనం చెయ్యవలసిన ప్రయత్నం ఏది? అది మన చేతులో ఎంతవరకుంది? భగవంతుడిమీద ఎంత భారం వేద్దాం? దానివల్ల ఎంత ఫలితం కలుగుతుంది? మనకు కావలసింది మోక్షమా? అభివృద్ధా? మోక్షం వచ్చేటంత అభివృద్ధి భగవద్భక్తితో వస్తుందని నమ్మి ఊరుకోవాలా? దాన్ని గురించి కూడా ఆలోచించి మన ఆలోచన ప్రకారం నడుచుకుందామా? ఉన్నట్టుండడం చాల సులభం. అభివృద్ధి కేవలం భజనతో కాదేమోనని నాభయం.

"బ్రతుకు చీకటి"

ఉభయభాషా ప్రవీణ—ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారు.

ఆ మహాపట్టణమంతా అనంతకోటి మెరపు దీపాలతో వెలిగిపోతున్నది. కాని ఆ పాడుమేడ అంతే—మూడంస్తులలోను మిణుగురంత దీపకళికఅయినాలేదు. వినిశ్చల సమాధి—నిబిడయోగముద్ర— ఆ తమోమయ హృదయంలో ఏమేమి తలపోసికొని— కలవరించుకొని వెచ్చగా నిట్టూర్పుతుందో పాపం! ఆశిథిల సౌధం.

దానికి ఎదురుగా పెద్ద వేపచెట్టు కొమ్మలకు తగులుతూన్న చిన్నమేడ మాది. మా మేడగదిలో ఉంటే ఆ పాడుమేడ ఆపాద మస్తకం కనిపిస్తుంది.

ఒక జమీందారు ఒకప్పుడు ఆ మేడను దివ్యముగా అలంకరించి అందులో మహాభోగములు అనుభవించాడట. అదే మేడలో ఇప్పుడు గుడ్లగూబలు యథేచ్ఛగా గూళ్లు కట్టుకొన్నవి.

కింది అంతస్తు ఎడమచేతి వెంపు మూలగదిలో కటిక చీకటి కోణంలో అతడెవరో ఒక్కడూ మూర్తీభవించిన ఆశాభంగంవలె నివసిస్తున్నాడు. అతనికా నిరంతర సమాధి ఎందుకో తెలియదు. అతని కోమల జీవితం ఇంత దుఃఖభరితం చేసి ఎవరు పాపం కట్టుకొన్నారో—

అతని అపవృత్తికి మోక్షంలేదు. అతని మనస్సునకు శాంతిలేదు. అట్లా తన యౌవనం వికాసం—ఆత్మశక్తి—వ్యర్థమై పోతూఉంటే తృణప్రాయంగా లెక్కచేయక ఒక గంభీర విషాద గీతికవలె ప్రపంచానికి అర్థం కాకుండా అందులో బతుకుతున్నాడు.

ఒకనాడు—

బహుళపక్షపు వెన్నెల రేక రేకగా అతని గది కిటికీ మీద పడుతున్నది. ఎప్పుడూ తెరచి ఉంచని ఆ కిటికీ తెరచి ఉండడంవల్ల వెన్నెల గదిలో చీలికలుగా లేత మొగలిపూలవలె చెదరి ప్రాక సాగింది. జన్మఖైదు అనుభవిస్తున్న ఖైదీవలె కిటికీ ఊచలు పట్టుకొని తెల్లని మబ్బు తిప్పలను దాటుతున్న అర్ధచంద్రుణ్ణి— వెండి తలలతో గాలికి కవంత ఊగుతున్న కొబ్బరిచెట్లను చూస్తూ—

"ఇల్లో ముంగిలియో అనుంగు చెలులో
ఈడైన చుట్టంబులో
ఇల్లాలో కొడుకో తరింప వశమే
యే పోడుముల్లేక—"

అని అవ్యధా భరితమైన హృదయం చీల్చుకొని పాడుకంటున్నాడు.

రాత్రి 11 గంట లవుతుంది. బాటలో మనుష్య సంచారంలేదు. దూరంగా సినీమా ఇంజను చప్పుడు. ఆ వేళ ఏదో ఇంగ్లీషు 'ఫిలిం'ట ఆయన వెడుతూ "పద్మా! ఈ ఫిలిం ఎంతో బాగుంటుంది. నువ్వూరా" అని ఎంతో పట్టు పట్టారు గాని ఆపాడు ఇంగ్లీషు నాకర్థం కాదని నే వెళ్లలా.

సినీమా రెండవ ఆట ముగియడాని కింకా గంటన్నర వైయుంది. ఏమీ తోచకపోతే నిలువుటద్దం దగ్గర నిలుచుని జుర్మాజడలో అర్థచంద్రాకారముగ అమర్చిన సన్నజాజి పూలదండ వంకరలు—కెంపో సిలుకు జాకెటు కుచ్చులు—లేతమబ్బురంగు చీర ముడతలు పొల్లుపైటపిన్ను వద్ధతి సర్దుతున్నాను. తాంబూలరేఖా రంజితమై తేన పెఱవలె మాధుర్యం చిమ్మకొనే నా మెత్తని పెదవులు చైత్ర మాసపు తియ్యమామిడి చిగుళ్లవలె నిగనిగలాడే నా చెక్కిళ్లు నాకేదో ఉత్సాహాన్ని పురికొల్పినవి. నా సౌందర్యామృతమునకు నేనే అన్నరసను. అంతే—ఆయన గంధర్వుడు కాడు. ఈ ఊర్వశీ విలాసములకు విచ్ఛిత్తి విశేషములు చూపలేడు. ఈ నందన పారిజాతమును కళ్ల కద్దుకొనలేడు. ఇట్లా ఏదో ఆలోచనలో అక్కడే నిలుచున్నాను.

* * * * *

"ఓ నవనీత కోమల వయోరుచిరాంగి యనుగ్రహింపు"

వెన్నెల వెండి పూతలో మెరిసే నిశ్శబ్ద విశ్వాన్ని చీల్చుకొని సన్నని కేదారగౌళ రాగంలో ఆ గీతం అతని గది కిటికీనుండి వస్తున్నది. ఉలికిపడి కిటికీదగ్గర తొంగిచూశాను. వికసించిన పారిజాతం తీవ్ర వాసనకి మల్లే ఆ రాగవాహిని నన్ను అరికట్టింది.

"కట కట నా చరితము కర్ణకఠోరము ఎటుల బ్రోతువో తెలియ"

అతని జీవనభారం ప్రతిపాట మళుపులోను తొణికి పోతూన్నది.

'లావొక్కింతయులేదు' అనే ఆ క్రోశధ్వని అతురం అతురంలోనూ ఖంగున మ్రోగుతున్నది.

అతని ప్రమాదకరమైన బ్రతుకులో నాకేదో బీభత్స దృశ్యం పొడకట్టింది. ఇక ఒక్కనిమిషం ఆలస్యం చేస్తే అతడు ఆత్మహత్యకు సిద్ధంగా ఉన్నట్టు తోచింది. అయ్యో! పాపం అతని చిల్లులు పడిన హృదయానికి ఎవరు అభయం ఇస్తారు? అతని కారుబ్రతుకు చీకటిలో ఎవరు దీపం వెలిగిస్తారు?

కొండ లోయలోని మధుర వేణుగానంవలె అతని హృదయ మాధుర్యం ఎవరికీ కొఱగాక నశించి పోవల సిందేనా?

నా శరీరం ఆపాదమస్తకం ఉడికిపోయింది. అతని దగ్ధజీవితంలో మంచు జడులు కురిపించాలి అనే నిశ్చయం నా చెవులలో రింగుమంది. గది తలుపులు మూసి గబ గబ మేడమెట్లు దిగాను.

పెరటిగుమ్మాన్ని అతనిగది తలుపు దగ్గరకు వచ్చి వణుకుతున్న వేళ్ళతో తలుపుమీద కొట్టాను. అతడు మెల్లగా పాట ఆపి తలుపుతీసి నిర్ఘాంతపోయాడు. నలనల కాగే అతని హృదయ కటాహంలో ఒక్కసారి హిమ బిందువుల చిలకరింపు—కొంతసేపటికి అతడు తేరుకుని ఈ సంవిధానం నిజమా—కాక నిదుర మెరగని నా వేడిరెప్పలకు ఇంత అమృతస్వప్నం కలగడం మాత్రం సంభవమా! అనుకున్నాడు. ఏదీ నమ్మలేక అతడు ఉవ్వెత్తుగా తన జీర్ణ తల్పంమీద ఒరిగి పోయాడు ఆ తొందరలో అతని కుడిచేతిలో దాచుకున్న చురకత్తి టక్కున కిందపడింది. వెంటనే నాగుండెలు నిలిచిపోతా యనుకున్నాను. ఇంత దారుణానికి ఇతడెందుకు పాల్పడుతున్నాడు, ఇదీ నా తీరనిప్రశ్న. కత్తి దూరంగా పారవేసి అతని దగ్గరకువెళ్ళి "మీవంటి పురుషులే ఇంతటి హేయమైన పనికి పూనుకుంటే స్త్రీలమాట చెప్పవలెనా—ఇంత తరుణ వయస్సులో మీవంటి యువకులు దేశకల్యాణమునకు — జాత్యుద్ధరణమునకూ పూనుకోవాలి గాని ఇట్లాంటి అవమానకరమయిన మరణాలకు పాల్పడవచ్చునా? చావునకు మాత్రం గౌరవం అక్కరలేదా! దేశాంతర యువకులు శత్రువుల గుండెలలో గ్రుచ్చే కత్తులు మీరు మీ హృదయాలమీదే పరీక్ష చూస్తున్నారా? ఇట్లాంటి పనులు జాతినంతటినీ నీచపరచవా, అన్నాను గుక్క తిప్పకుండా, అతడు కన్నులు తెరచి కూరుచున్నాడు. వెన్నెల కాంతిలో స్పష్టంగా కనిపించే నా ముఖం నిదానించి చూసి త్రుళ్ళిపడి 'పద్మావతీ' అన్నాడు—ఎవరతడు అయ్యో! మా, వేణు—వేణూనీవు— నీవేనా—ఇట్లా సాహసించి చచ్చిపోదలంచింది! వెక్కి వెక్కి ఏడుస్తూ అతడు నా చేతులలోకి వాలిపోయాడు.

ప్రపంచాన్నంతటినీ ఏదో అడిగి అడిగి మోడువారిన చేతులతో నన్ను గట్టిగా కౌగలించుకొని తల్లిలేని బిడ్డవలె నా వక్షఃస్థలానికి అంటుకుపోయాడు. ఒకప్పుడు గౌరీమనోహరం తీగల్లో దాగుకుని ఒకరి జట్టులో ఒకరం పువ్వులు పెట్టుకుని ఒకరిమీద ఒకరు ఒరిగి నిద్రపోయిన రోజులు జ్ఞాపకం వచ్చాయి. నాకు కూడా ఏడుపు ఆగలేదు. తెగిన ముత్యాలదండవలె దొంతరగా రాలే కన్నీళ్లు చిమ్ముకొని "వేణూ! భగవంతుడు మన ఇద్దరికే సంతోషంగా ఆజన్మాంతమూ అనుభవించమని ఇచ్చిన నిబిడ దుఃఖం దుర్వ్యయం చేసుకోవద్దు. ఈ ఆశాభంగాగ్నితో కాలి మసి ఐపోదాం. చచ్చిపోవద్దు. అది చేతకానివని. నా భర్తను ఎరుగుదువు గదా—కలెక్టరాఫీసు గుమాస్తా, అస్థూలకాయం—కళ్ళజోడూ—సేలంఖండ్వా—ఏమైనా పవిత్రముద్రలతో మా అమ్మ, అన్నయ్య, మొదలైన నా శ్రేయస్కాములైన పెద్దలు ఆ 'ఒరాంగుటాంగు'తో నాకు కాపురం విధించారు. అంతే అదేమిటంటే?—అవినీతి—పెంకెతనం—వ్యభిచారం—ఇన్ని తలమీదకి సిద్ధం—అయితే నేను ఆడదాన్ని అస్వతంత్రురాలను. నీవు మగవాడవు స్వతంత్రుడవు. అన్యాయ్యం ధిక్కరించగలవాడవు. నీకీ ఆశాభంగం ఏమిటి? నీకీ గుడ్లగూబ బతుకెక్కడ దాపురించింది," అన్నాను. అతడు గొంతు సరిచేసుకుని చూపు సవరించుకొని ఇట్లా అన్నాడు. "పద్మా! తెల్లని చుక్కలు కుట్టిన నల్లని ఆకాశం క్రింద మనం కథలు చెప్పుకుంటూ ఒకే మంచంమీద పండుకొన్నప్పుడు నేను చెప్పిన మాటలు తలుచుకుంటే సిగ్గుతో కుంగిపోతాను. అప్పటి ధైర్యం—చొరవ—ఉత్సాహం—నాలో క్రమంగా పోయినవి. పెద్ద చదువు చదివాను—ఎన్నో ఉపన్యాసా లిచ్చాను. ఎన్నో పత్రికల్లో నేను వ్రాసిన వ్యాసాలు, గీతాలు, దేశమంతా మారుమోగాయి. కాని ఏదో అసంతృప్తి—వేదన—చెప్పలేని బాధ — చంద్రుణ్ణీ—పువ్వులనూ—గోదావరినీ—ఆకాశాన్నీ చూస్తూన్నప్పుడల్లా ఏదో ఉద్రేకం—అశాంతి—ఇట్లా ఎన్నోరోజులు గడిపేశాను. ఒకనాడు మా పెరటిలో అరటిచెట్లూ జామిచెట్లూ గుబురుగా ఉన్నచోట సాయంత్రం ఏదో పాడుకుంటున్నాను. నా కూర్చున్నచోటికి కుడిచేతివెంపు మల్లెపొద దగ్గర ఎవరో కదిలినట్టుంది. నేను వెనుదిరిగి చూసే సరికి ఆమె ఒక యువతి. చేతిలో బిందె ఉన్నది. ఒకటి రెండు మల్లెపూవులు మాత్రమే కోసి ఆమె జట్టులో పెట్టుకుంటున్నది. నాపాట వింటూ అక్కడ ఎంతో సేపటినుంచి నిలిచి ఉంటుంది. నేను నిదానించి ఆమెన

చూచి ఆమె మెత్తని మనస్సును నొప్పింపదలచుకోలేదు కాని ఆమెయే నావైపు వస్తున్నది నూతిదగ్గరకు. ఆమె వయస్సు సుమారు పద్దెనిమిది కావచ్చు. సౌందర్యవతి. వెళ్లుతూ దీనంగా భయంగా అడలేడిపిల్లవలె నావైపే చూస్తూ నూతివెంపు వెళ్లింది. ఆచూపులో నాకేదో ఆహ్వానం గోచరించింది. నాకళ్లముందున్న పొర ఏదో జారిపోతున్నట్టనిపించింది. సిగ్గుతో నేనే తలవంచుకున్నాను. అన్యాయమేమో అనిపించింది. ఇట్లా చాలా రోజులు ఆమె నీళ్లకు వచ్చేవేళ—నేను అరటిపొదలదగ్గర పాడుకొనేవేళ.

నాగస్వరమునకు చొక్కి తలఊపే నాగకన్యక వలె ఆమె నేపాడినంతసేపూ ఆ నీలిగోరింటపూలవంటి కళ్లను కదల్చకుండా నివ్వెరపడి పొదచాటున నిలుచుని నాపాట వినేది. ఆమెను చూచినప్పుడు నా రాగవాహిని మందాకినివలె ప్రవహించేది. అప్రయత్నంగా ఒకరిని చూచి ఒకరము నవ్వుకొన్నాం. ఆస్నేహము నిబిడమయి పోయింది. ఆప్రేమ గాఢమై సాగింది. నే నంతకాలమూ ఎందుకోసం దిగాలుపడి కూచున్నానో తెలియవచ్చింది. నాకేమి కావాలో అర్థమయింది. నా కుంగిపోయే అంతరాత్మకు ఆలంబనం దొరికింది. అంతటినుంచి నాముఖములో ఒక కొత్తవికాసమూ నామాటలో ఒక కొత్త మార్దవమూ, నావ్రాతలో ఒక కొత్త ఆర్జవమూ ఉప్పతిల్లినవి. అంతటినుంచి చెప్పినదే ఉపన్యాసము. అప్పటినుంచి వ్రాసినదే పద్యం. ఆ ఉత్సాహంతో, దేశమునకు, వాఙ్మయమునకు వీరేశలింగంవలె అనితరసాధ్యమైన సేవచేసి ఉందును. జగన్నాథరావు నరసుడు. ఆయన చెల్లెలు అధర్మంగా ప్రవర్తించదని ఆయన నిశ్చయం. ఆమె వితంతు వయిన ప్పటినుంచి ఎంతో చదువు చెప్పించాడు. సంగీతం చెప్పించాడు. నేనంటె ఆయనకు అయిదు ప్రాణాలూను. ఊర్మిళ నాతో మాట్లాడితే—వాదిస్తే—ప్రశ్నిస్తే,ఆయనకు బ్రహ్మానందం. మా ప్రేమకు ఇట్లాంటి స్వేచ్ఛావాతావరణం కూడా దైవకృపవల్ల లభించింది. కాని—ఒకనాడు మా యిద్దరిమీద పిడుగు పడింది. అగ్నిపర్వతం అనంతజ్వాలలతో మా మీదకు ఒరిగింది.

మా పెరడులో మల్లెపొదలదగ్గర నించుని ఊర్మిళ పచ్చని ఆకాశం వేపూ తొగరుమబ్బుల వేపూ చూస్తున్నది పరాకుగా. నేను వెనకాలే వెళ్లి కళ్లుమూసి ఎవరువారు? అన్నాను. నామృదుహస్తస్పర్శకు ఆమె కరిగి నా వక్షఃస్థలం మీదికి ఒరిగింది. నేను గాఢంగా నాహృదయానికి అదుముకున్నాను. వెంటనే మాడాబా మీదనుంచి "బాగుంది నాయనా కొంపకు ప్రతిష్ఠ తెచ్చే పనులే చేస్తున్నావు". ఇద్దరమూ దద్దరిల్లి పోయాం, ఆమె ఆ అవమానంతో తల వంచుకుని తిరిగి చూడకుండా ఇంటికి వెళ్లిపోయింది. నేను నిర్విణ్ణున్నయిపోయి నాగదిలోకి పోయాను. పద్మావతీ నీవు పెద్దింటి బిడ్డవు. నీ కిట్లాంటి కథలు కంటకంగా ఉంటాయి—అసహ్యం కూడా—కాని అభివృద్ధిలోకి రావాల్సిన ఒక ఉత్తమ వ్యక్తి ఎట్లా సంఘం కోసిన కోతవల్ల—పెట్టిన వాతవల్ల క్రుంగి పోయిందో అర్థం చేసుకో.

కడుపున పుట్టిన ఆడపిల్లల్ని వందలువందలికి అమ్ముకుంటే తప్పలేదు—కొడుకు సీమవెళ్లి, కుక్క నాలికలు, గొడ్డు కొవ్వులు తిన్నా మన దేవతార్చనపరులికి పనికి వస్తుంది—పితంతువుగ్రతికి అగలేక. . .ఎన్ని భ్రూణహత్యలు చేసినా ఏకాశి—ఏకాశి, ఉపవాసం ఉండి కార్తీక స్నానాలు చేస్తే శుద్ధి. అంతే గాని—స్పష్టంగా ఒక యువతి, యువకుడు ప్రేమించుకుని పెళ్లి చెయ్యమని అడిగితే—వల్లకాదు. అది, కాని పని—వేదంలో చెయ్యమనిలేదు. అడ్డమైన మాలకూళ్లూ తిని వచ్చిన అల్లుడు సాలగ్రామ తీర్థం తీసుకుని సహపంక్తిని కూచోవచ్చునని వేదం చెబుతుంది. కాదూ? ఎన్నాళ్లకైనా ఈసంఘం కుంకటివేళ్లతో నశించిపోవాలి. సంఘం ఎలా ధ్వంసం అయిపోడానికి వీలుంటుందో ఆనూత్రాలు వెతికాలి యువకులు.

సీతీ జాతీ మళ్లా కృతయుగంనాడే మొదలు పెట్టాలి. ఏమైతేనేం—ఊర్మిళకి నాకూ—మధ్య నల్లతాచుపాములు బుసకొట్టాయి. మా చిన్నకయ్య నాకో జోగన్న అనే అమ్మాయిని పట్టుబట్టి పది రోజులలో చేయించింది. పెళ్లి అయిదురోజులూ నాకు 104 డిగ్రీల జ్వరం. నాకు స్మృతి లేనప్పుడు ఏది ఎలా జరిగినా అంతబాధగా లేదు. అయిదోరోజు రాత్రి కొంచెం జ్వరం తగ్గింది.

తీరని సమస్య

చెఱుకువాడ వేంకటరామయ్యగారు

"వాళ్ళది పాతపేటలో ఉంది ఇల్లు. మేము కొత్త పేటలో ఒక అద్దెయింట్లో ఉండేవాళ్ళము. హైస్కూల్లో ఫోర్తుఫారము చదువుతూండేవాళ్ళము. ఎఱ్ఱగా పొడుగ్గా ఉండేవాడు. నాకూ అతనికీ చాలా స్నేహము. ఇస్కూల్లో ఉన్నప్పుడు యింటికివచ్చినప్పుడు బజారుకి వెళ్ళినప్పుడూ ఎప్పుడూ కలిసే వుండేవాళ్ళము. నా కత నితో స్నేహ మయ్యేటప్పటికే అతనిపెళ్ళాము కాప రానికి వచ్చింది. తల్లీ తనూ పెళ్ళామూ ముగ్గురూ ఉండేవా రాయింటోను. సాలుకు రెండుమూడువేల రూపాయిలు వచ్చేవి అతనికి భూములమీద. వేషము లోనూ తిండిలోనూ చాలాదర్జాగా ఉండేవాడు. మాతో తిరిగేటప్పుడూ ఆప్పుడూ చాలాసరదాగా ఉండేవాడు గాని యింటికి వెళ్ళేటప్పటికి మాత్రము మొఖము మటమట లాడ్చుకునేవాడు. ఏంచేతచెప్మా అనుకుంటూండేవాణ్ణి.

ఇల్లా ఉంటూండగా మేము కాపురమున్నయింట్లో యింకోవాటాలో ఉన్నవాళ్ళింటికి యెవళ్ళో చుట్టాలొచ్చారు. వచ్చినవాళ్ళల్లో వొకావిడ ఆయింటోఉన్న ఆవిడతో యేమిటో చెబుతోంది. ఆమాటలు నాచెవిని పడ్డాయి. "వాళ్ళజానకిరాముడు పెళ్ళాముమొఖము చూడనే చూడట్ట. అత్తగారికి కోడలంటే అసలే పడదట. దాసీదాన్ని జూసినట్లు చూస్తుందట. ఆమొగుడు యింటికే రాట్ట. వస్తే పదిమంది స్నేహితులతో వచ్చి పిచ్చాపాటీ మాట్లాడుకుని చదువుకుంటే చదువుకుని వెళ్ళిపోతూంటాట్ట. డబ్బుచూసి యిచ్చాడు ఆమామ గారు. ఆతల్లికొక్కర్తే కూతురు"

జానకిరాముడు అనేసరికి మావాడే అనుకన్నాను.

"ఊరంతా పెళ్ళినాడే అనుకున్నారు వరహీనం వరహీనమని"

వీడిమొఖంమటమట నాకర్థమయింది. అర్థమయి చేసేదేమిటి. అయినా స్నేహితులమయివుండి వీడిదో పరితాపంలో ఉన్నప్పుడు కారణము తెలుసుకుని ప్రతి క్రియ యేమన్నా వుంటే చేస్తే బాగుంటుందని మాత్రము అనుకున్నాను. తరుచు వాళ్ళింటికి వెళ్ళేవాణ్ణి గాని వాడి పెళ్ళాము అట్టే కనుపడేదికాదు. ఇంతకూ సావిడి దాటి లోపలికి వెళ్ళేవాళ్ళము గాము. ఆవిడమాత్రము మా యింటికి అప్పుడప్పుడు పేరంటానికి వచ్చినప్పుడు చూసీ చూడ్డంగా చూసీవాణ్ణి చక్కగానే ఉండేది బొద్దుగా ఎఱ్ఱగా. చదువుకుందిట కూడాను. అందచందము విష యములో వీడు అసహ్యించుకో నవసరము కనబడదు. ఇంక అత్తారు యివ్వడము పుచ్చుకోడాల్లో యేమన్నా తేడా వచ్చిందాంటే అదీ యెప్పుడూ వినలేదు. ఇంతకూ వాళ్ళు చాలా బాగావున్నవాళ్ళు అదీగాక వొక్కర్తే ఆడపిల్ల. మరేమిటిరా వీడికి సంసారసుఖం లేకపోవడానికి కారణము. ఏం తెలుస్తుంది కుర్రాళ్ళము. పెద్దవాళ్ళతో మాట్లాడే విషయముకాదు. నాకు యేమీ తోచేది కాదు. వాణ్ణే అడుగుదామనుకుని యే మనుకుంటాడో పాప మని ఊరుకునేవాణ్ణి

కొన్నాళ్ళకి ఆవిడపుట్టింట యేదో శుభకార్యమని వాళ్ళనాళ్ళెవళ్ళో వచ్చి ఆవిడ్ని తీసుకెళ్ళారు. అవెళ్ళడం వెళ్ళడం యెన్నాళ్ళకీ రానేలేదు. వాళ్ళంతట వాళ్ళు తీసుకు రాలేదు సరేగదా వీడైనా వెళ్ళిగాని ఉత్తరంవ్రాసిగాని తీసుకురాలేదు.........

ఓనాడు వాళ్ళమేడమీద కూర్చుని ఉండగా టపా బంట్రోతు ఒకవుత్తరము యిచ్చాడు. పై పేరు చూడ గానే ఆడవాళ్ళ దస్తూరీలా తోచింది. వెంటనే,

"ఏమిరా వదెన్ని తీసుకొచ్చేవే కావు"

"........................."

"నిన్నే"

"ఇదిగో ఈజాబదే విప్పి చదువు" అన్నాను.

"నేచదివితేం నువుచదివితేం చదివి సంగతేమిటో చెప్పరాదూ"

మామూలుగా యెంతస్నేహితుడు ఉత్తరమైనా చద వడానికి యెల్లాగో ఉంటుంది. వాడు చదవమన్నాడు

అనుకుందాము అయినా వాడి భార్య వ్రాసిందికూడాను. చదవడానికి సంకోచ మేసింది. చాలాసేపు ఊరికే కూచున్నాను. వాడు యేమీ మాట్లాడలేదు. జాబు చదివేడుకాడు. కూచునికూచుని చివాలునలేచి చక్కా వచ్చాను యింటికి. ఆ వుత్తరప్రశంస మళ్లీ మేమిద్దరము యెప్పుడూ అనుకోలేదు.

ఎవళ్లు తీసుకుని వచ్చారో జ్ఞాపకము లేదు గాని ఓనాడు ఆవిడ వొచ్చేసింది.

రెండుమూడురోజు లయ్యాక మా ఆవిడ కేదో జబ్బుగా ఉందిట, ఆడాసుపత్రికి తీసుకెడదాం వస్తావా అన్నాడు. అల్లాగే అన్నాను. ముగ్గురమూ వెళ్లాము. దొరసాని చాలాసేపు పరీక్ష చేసింది. ఏదో జబ్బు అని చెప్పింది కాని (Pregnant) ప్రెగ్నెంటులా తోస్తుంది అంది. ఆ సంగతి ఆతనికీ ఆవిడకీ తెలియాలి నా కేమి తెలుస్తుంది. అతడుమాత్రము ఈమాట వినగానే కొంచెము తెల్లబోయి మళ్లీ నిల్దొక్కుకుని, "సరే మందు రేపు ప్రారంభిద్దా" మని దొరసానితో చెప్పి వెడదాము పదండి అన్నాడు. ఇంటికొచ్చేసాము.

ఈవిడ యేడనిమిది నెల్లాయె ఊరికెళ్లింది. కడుపే మిటి ? ఊం! దొరసాను మాటలు నిజమా యేమిటి. కడుపులో బల్లపెరిగితే కడు పంటారు. కడుపు వస్తే బల్లంటారు. పట్నములో యిల్లాగే వోనాయుడుగారి భార్యకి కడుపొస్తే దొరసానులంతా బల్ల బల్ల అన్నారు తరువాత ఆవిడ నీళ్లాడింది. కాకపోతే బల్లకోసము చేసినవైద్యాలు కట్లువల్ల పుట్టినపిల్ల చాలారోజులు నీరసంగా ఉందిగాని. ఇల్లాగే వాళ్లభిప్రాయాలు తారు మారుగ ఉంటాయి కడుపూలేదు కాలులేదు. కాపరానికొచ్చిన పదేళ్లికి అసలు కడుపేమిటి అనుకున్నాను నేను. వా డేమనుకున్నాడో నా కేమీ తెలియదు.

మా పెద్దక్కయ్యకూడా అప్పుడు కడుపుతోంది. వాళ్లింటికీ మా యింటికీ కూడా రోజూ యెవరో నూడి దలు తేవడము. చెపితే నమ్ముతారో లేదో గాని ఆ రోజుల్లో మిఠాయీ జంతికలూ రానిరోజే లేదు. లడ్డూఅంటే ఆరోజుల్లో చాలాగొప్ప. చాలాఖరీదుండేది. మణుగు అయిదారు యింకా యేడెనిమిది రూపాయిలుకూడా ఉండేది. పంచదారదైతే చెప్పనే అక్కరలేదు. ఇప్పు డేమిటి మణుగు రెండురూపాయిలు. అయితే అప్పుడు యీవాలాజానూనెలూ అవీ లేవు. వప్పునూనెకూడా యెక్కడోగాని దొరికేది కాదు. అంతా నెయ్యి, పైగా యిన్నిదుకాణా లెక్కడ యేడిశాయి. మార్కెట్టుదగ్గిర వొకటుండేవి. బజారులో మధ్య రెండో మూడో తెలగపిండి మిఠాయిదుకాణాలుండేవి. అయితే స్టేషనుదగ్గిర వొకమారువాడీ దుకాణ ముండేది. అక్కడ అన్నివస్తువులు పచ్చగా ఉండేవి పసు పేసినట్టు. ఖరీదులు మండిపోతూండేవి. ఆ దుకాణములో వస్తువులు తింటారో అదుకుంటారో బొమ్మలబీరువాల్లో పెట్టుకుంటారో కూడా తెలిసేదుకాదు. మనిసి మహాశుభ్రంగా ఉండేవాడు తెల్లనిచొక్కా చిన్న గుండ్రని తెల్లటోపీ. బట్ట మాత్రము అసహ్యంగా ఉండేది. అక్కడ పన్నీరుండ్డూ అని వొకటుండేది. జానికిరాముడు అత్తారు అదే కొన్నారు, ఊళ్లో పంచిపెట్టడానికి. ఇంట్లోవాళ్ళకి జంతికలు వండించారు.

వాళ్లింటిదగ్గిరో మాయింటిదగ్గిరో రెండుపొట్లానో మేము మిఠాయి తిననిరోజులేదు. మా యింటివద్ద తిన్నప్పుడు సరదాగా కబుర్లు చెపుతూ తింటూండేవాడు. వాళ్లింటిదగ్గిర తినవలిస్తే వినుగుదలగా నాకోసముతిన్నట్టు తినేవాడు.

ఒకనాడు మధ్యాహ్నము ౧-౨గంట్లబండిమీద వొంటిగంటకి ఆవిడతమ్ముడు పురిటికి తీసుకెళ్లడానికి వచ్చాడు జానికిరాముడు తీసుకెళ్లమన్నాడు గాని అత్తగారు,

"అప్పుడే యెందుకు యేడోనెల నిన్ననేగా వచ్చింది"

"ఏడోనెల కనకనే తీసుకెడదామని వచ్చాము"

"తొమ్మిదోనెల్ని తీసుకువెళ్లొచ్చు. నేను పెద్దదన్నయినాను వొక్కత్తినీ చెయ్యాలేనూ పెట్టాలేనూ"

"అదేమిటమ్మా తొలిసారిపురుడు మాకు అచ్చట ముచ్చటా జరగక్కరలేదూ ? తరువాత నిండుగర్భిమీద ప్రయాణముకూడా ప్రయాసా ప్రమాదముకూడాను"

రోజుల్లోనూ మూడో నెల్ని చేసే ముద్దగుడుములూ గడప దాటేటప్పుడు వండేగార్లూ అడుగు వేశేటప్పుడు వండే అరిశెలూ అత్తవారింటికి పంపేటప్పుడు చేసే చొంగ చక్కిలాలూ (అప్పటికప్పుడే బాగా అన్నమే తింటున్నాడు పిల్లాడు) ఏమిటేమిటో చేసింది ఆవిడ. పంచిపెట్టారు. ఏడు ఆపిల్లాణ్ణి యెత్తుకోలేదు. ముద్దెట్టుకోలేదు. చూశాడో లేదో కూడాను: మేమంతా పిల్లాణ్ణి చూపించరా అంటే, కొత్త నాదగ్గర, యింకా అలవాటు కాలే దనేవాడు ఆఖరికి వోమాటుగామాన్ను తీసుకువచ్చి చూపించాడు. పిల్లాడికేం నిక్షేపములా గున్నాడు. దబ్బపండులాగ వంటినిండా వంటెడునగలు తుమ్మెద రెక్కల్లాగ మొఖం మీాదికిపడుతూ పుట్టెంటికలు. సీతాకాలమో యేమిటో ఎట్టిదీ చారలఫ్లానలుజుబ్బా తొడిగారు, బాగున్నా డంటే బాగున్నా దనుకున్నాము—మాలోవొకడు

"పేరేమిట్రా"

"............" మరియొకడు

"ఆఁ, పేరేమిటి వాళ్లనాన్నగారిపేరే"

మరియొకడు

"మామగారిపేరేమోని"

నేను

"దేముడుపేరు పెడతాము ఏదన్నా తండ్రిలేదు తాతిలేదు. కొత్తగా ఉండేది చిన్నదిగా ఉండేదీని"

అన్నాను పిల్లాడు కార్‌మని యేడిచాడు యింట్లోకి తీసికెళ్లాడు. బారసాల చెయ్యలేదు పేరుపెట్టలేదు. ఏమీా లేదూ.

రెండుమూడు నెల్లకి......కాకినాడలో యెదోపని ఉందనీ జానికిరాముడు రెండురోజుల్లో వస్తాననీ సాయంకాలము స్టీమలుకి వెళ్లాడు రెండురోజు లయింది. మూాడు అయింది. నాలు గైంది. నేను యెప్పుడూ వాణ్ణి విడిచిపెట్టి ఉండలేదు, నాకు పిచ్చెత్తిన ట్టుంది ఉత్తరమేనా రాశాడు కాడు. చూసిచూసి నేనే కాకినాడ వెళ్లాను. వా డావూరే రాలేదన్నారు వాళ్లవాళ్లు. ఏమయినాడు? నాకు కంగా రెత్తింది. నిలువునా నీ రైపోయినాను. తల తిరిగి నట్లయింది. సరే; కొంతసేపటికి తట్టుకుని వాళ్లింట్లో అక్రూట ఖోంచేసి యింటికివచ్చేశాను. వచ్చానంటే సరా వాళ్లింటికి వెళ్లి చెప్పాలి! ఎల్లా వెళ్లను. యేమని చెప్పను? నాకేమీాతోచలేదు. చివరికి వెళ్లాను. వెళ్లి యేంచెప్పానో తెలియదు. వాళ్లమ్మ పెద్దపెట్టున యేడువసాగింది. ఆయేడుపు విని కోడలు పిల్లాణ్ణెత్తుకుని వాకిట్లోకి వచ్చింది. "మీానాన్న దేశాంతరం పాలైపోయాడు బాబూ! మీా అమ్మ..." అంటూ పిల్లాణ్ణి లాక్కుంది. నే నున్నానని కాబోలు ఆమాట పూర్తిగా అందికాదు ఏమన్నో? కోడలిమొగం మీాద యేలక్షణమూ నాకు కనుపించలేదు. అత్తగార్ని ఊరడించాలేదు. ఇంట్లోకి వెళ్లిపోయింది.

ఆనాడు కొన్నిచోట్లకి టెలిగ్రాములూ కొన్నిచోట్లకిజాబులూ కొన్నిచోట్లకి మనుష్యుల్ని పంపి జవాబుల కోసము కాచు కూర్చున్నాము. జాడాజవాబూ యెక్కడా పికర్‌లేదు. నాకు మతిపోయింది. వాళ్లమ్మ సంగతి చెప్పనే అక్కరలేదు. నా కప్పటికే కవిత్వము వచ్చు, భర్తృహరీ—

> పెక్కుదివియలున్న జక్కవచెలియన్న
> రిక్కరాయ డున్న జుక్క లున్న
> చిన్నిలేడిచూపు చేలియ నెడబాయు
> నప్పు డంధకార మయ్యె జగము."

అని తనభార్యా వియోగమునుగూర్చి వ్రాసుకున్నాడు. స్నేహముయొక్కమజా వాడికేం తెలును మహారాజుకి అని అనుకుని ౩, ౪ పాదాలు "నిష్కళంక హృదయు నెచ్చెలి నెడబాయ నప్పు డంధకార మగును జగము"

అని మార్చుకున్నాను. అప్పుడు యింకా స్నేహము మీాద చాలాపద్యాలు వ్రాశాను కాని యీాపత్రికలో వెయ్యరేమో తీరా యీాకథ అని యిక్కడ యెక్కించలేదు.

డబ్బుకి వాళ్లకు లోపములేదు. ఆలోచనకు నాకు లోపములేదు. డబ్బు విరచిమ్మి కాశీ రామేశ్వరాలు వెతికించాము. యేమీా ఆచోకీ తెలియలేదు. మా

కాయకష్టులా తంటాలు పడ్డాము. లాభము లేక పోయింది.

* * * * *

నేను మధ్యాహ్నము కాలేజీనుంచి వచ్చేటప్పటికి వాడ్రాయరుమీద కవరుత్తర మొకటున్నది. కవరు కొత్తమోస్తరుగా ఉంది టపాముద్ర చూస్తే బాగా కనపడడము లేదు, ఎప్పుడూ టపాముద్రలు అల్లాగే ఉంటాయి. అవసరములేక చూడముగాని చూస్తే యెప్పుడూ యింతే. భూతద్దము పెట్టి చూడండి యేమి చెయ్యండి చస్తే తెలియదు. చింపి జాబు చదివాను. ఇంగ్లీషున వ్రాయబడినది. భాష జానికిరాముడిదే వ్రాత మరొకడిదిలాఉంది బాగా పరకాయిస్తే అక్కడక్కడ అక్షరాల్లోకూడా వాడిఅక్షరాలపోల్తి ఉన్నట్టుంది. విషయ మేమి టంటే?

ఈజాబు నా పరిచయిస్తుడొకడు వ్రాయమంటే వ్రాస్తున్నాను. అతడు మీకు చాలాస్నేహితు డట. తాను కొన్ని కారణములచేత సన్యసించినానని తనవారి కెవరికీ తనవిషయమైనయాశ యింక యీ ప్రపంచములో ఉండ నక్కరలేదనీ దీనికంతకు కారణము నూతనశిశు వనీ, యీ సంగతులు నాకు కూడా కొంత తెలుసుననీ యింతే. క్రింద సిరీషకుమార్ అని సంతక మేదో ఉంది. స్టేషను తారీఖు వగయిరా యేమీలేవు.

బ్రతికున్నాడుగదా పోనీ అనుకున్నాను. కాని నాదు కాకినాడలో తిరిగినకన్నా యెక్కువగా నాతల తిరిగి పోయింది.

"సరే బాగానే ఉంది సన్యసించాడు ఈపుట్టినపిల్లాడి సంగతి నాకేమి తెలుసు. తెలిస్తే తనకు తెలుసును కాబోసు. నాతో చెప్పాడా యేడిశాడా. వీడు తనసంతతి కాదన్నమాట. ఈలేచిపోవడమూ యీసన్యాసమూ వీడిమొఖం చూడలేకే వీడిదిగులుకి యేదో గృహకల్లోలమనీ భార్యసంబంధమనీ అనుకుంటూవచ్చి వాణ్ణిగాని యిందాకా ఆలోచించలేకపోయినాను. ఎంతటి వాళ్లయినా ఉంటారు. "స్త్రీణా మశిక్షితపటుత్వ మమామషీష సందృశ్యతే కిముతయా ప్రతిబోధవత్" అన్న కాళిదాసు వెఱ్ఱివాడా! అనువత్రిలో దొరసాని గర్భిణీ అనుకుంటా నన్నప్పుడు వీడు నిర్ఘాంతపోయాడుమొదట మొఖముమీద కత్తివాటేసినా నెత్తురుచుక్క లేన ట్లయింది. కాని వెంటనే నిల్దొక్కుకున్నాడు. ఏమిటి చెప్మా అనుకున్నాను. ఏం తెలుస్తుంది మనుష్యుడు సర్వజ్ఞుడా యేమిటి. ఏమయితే యివ్వు డేమి చేస్తాము" అనుకుని గొంతుక ఆర్చుకుపోతే కొంచెము మంచినీళ్లు తాగి ఉత్తరము జేబులో పెట్టుకుని వాళ్లింటికి వెళ్లాను. గుమ్మాని కెదురుగుండా తల్లి మడిగట్టుకుని వత్తి విడదీస్తోంది. కొంచెము దూరంగా ఉత్తరముఖముగా చిత్రాసనముమీద పురాణంచెప్పే బ్రాహ్మడు కూచుని వ్యాసపీఠముమీది పుస్తకంలోనుంచి యేవోశ్లోకాలు చదివి అర్థము చెబుతున్నాడు. ఆశ్లోకాలర్థమో మరేమన్నానో. వినేది యీవిడ వొకత్తే గాని ఆయన గట్టిగా చెబుతున్నాడు. వళ్లంతా చెమట బట్టిన ట్లయింది కసరతు చేస్తున్నట్టు విరిగి ముక్కలవుతున్నాడు. వొకరికి చెబితేం ఊరందరికీ చెబితేం ఆయన కది అలవాటు. కుమారుడు లేచిపోయినప్పటినుంచీ తల్లికి యేమీతోచక కాలక్షేపముకోసము నెలకి పదిరూపాయి లేర్పాటు చేసుకుని యీబ్రాహ్మడిచేత పురాణంవింటోంది.

నన్ను చూడగానే ఆయన ఛప్పున పురాణము ఆపుచేసి దయచెయ్యండి పంతులుగారూ అని అక్కడున్న భద్రాచలము తుంగచాప కొంచెము తనదగ్గరగా లాగాడు. చిత్తము అని నేను కూచుని కానియ్యండి అన్నాను. కానియ్యడానికి ఆయన యెక్కడ ఆపాడో ఆయనకి తెలిస్తెగా? నేనైనా చెప్పాలి సోదకైనా వెళ్లాలి. దగ్గరనున్న పొడుంకాయ తీసి చిటికెడు పొడుము పీల్చి చెయ్యి గోడకురాసి ఉద్ధరిణెడు నీళ్లు వేళ్లమీద పోసుకుని కొల్లాయితో తుడుచుకుని పత్రాలు తిరగేస్తున్నాడు.

"ఏమిటి విశేషాలు బాబూ పిల్లలుక్షేమమా" అంది ఆవిడ.

విశేషా లేమున్నాయి? ఆదివారము సెలవుగదా మళ్లీఆదివారముదాకా తీరుబడే ఉండదు. చూసిపోదా

"మీయింటిపేరు"

"కరావారు"

"మీరు నన్నెరుగుదురా"

"ఎఱుగ నండి"

"నాపేరు సుబ్బరాజు అంటారు లెండి. ఎక్కడైనా చూసినట్లుగాని పేరువిన్నట్టుగాని ఉందా"

"అన్నట్టు చూడలేదుగాని మావాళ్లు మీ పేరు తరుచు చెప్పుగుంటూంటే విన్నాను.

"మీ వాళ్లంటే?

"మా బాబయ్యా మా అమ్మ వాళ్లూను. మీకూ మాతండ్రిగారికీ చాలా స్నేహమట. నేను మిమ్మల్ని చూడడము తటస్థించలేదు."

అప్పటి కప్పుడే హైరోడ్డుమీదికి వచ్చాము.

"మీ రాయింట్లోనే వున్నారుగాదూ"

"ఆ బాగుచేయించి అంతా మార్పుచేశాము లెండి"

"మీ అమ్మగారు బాగున్నారా?"

"ఆమె నిగుడీరోజుల్లోనే చనిపోయిందండి."

"అయ్యో పాపము"

"మీరు తప్పకుండా రేపు మాయింటికి దయచెయ్యాలి బస యెక్కడ చేశారు తప్పకుండా రావాలి సుమండీ. కాఫీ కక్కడికే రావాలి"

"ఆకాఫీలు గీఫీలు మాకు అలవాటు అవలేదు నాయనా. ఇప్పుడు పెద్దలేదు పిన్నలేదు మంచిలేదు చెడ్డ లేదు అగ్రజాతిలేదు అంత్యజాతిలేదు అందరికీ వొకటే కాఫీ. మా పురోహితుడూ తాగుతాడు మా పాలు పితికే గొల్లాడు తాగుతాడు. ఇంతకూ కాలమహిమ"

"చిత్తము పోనివ్వండి, తాగితే తాగొచ్చు మానితే మానొచ్చు మీరుమాత్రము రేపక్కడికి దయచెయ్యాలి మా నాన్నగారిని నే నెఱుగనే యెరుగను మిమ్మల్ని చూస్తే ఆయన్ని చూసినట్లుంది. బస యెక్కడో చెప్పారుకారు. కనిపెట్టికుని వుంటాను. సెలవు"

"నేను వస్తానుగాదూ. నీ కెందు శ్రమ"

ఇద్దరము చెరియొకదార్ని ఎవరింటికి వాళ్ళము వెళ్లిపోయాము నా కారాత్రి నిద్రే పట్టలేదు "ఏమిటీ చిత్రము మొదట జానికిరాముడే అనుకున్నాను. తీరా అడిగితే పేరుకూడా అదే. పేరు పెట్టకముందే తండ్రి లేచిపోవడముచేత ఆపేరు పెట్టారు గామాన్ను. వీణ్ణి చూస్తే వాణ్ణి చూడక్కరలేదు. అచ్చంగా వాడిఫొటో మేము పొరపాటుపడ్డాము పాపము. నేను పొరపడవచ్చునుగాని జానికిరాముకు యెందుకు పొరపడాలి ఆవిడ చరిత్ర పాపము నిర్దోషమే. స్త్రీజాతి ఎంతచులకన అయిపోయింది. ఇన్నాళ్లు పడినఅభిప్రాయము మార్చుకో వలసి వచ్చిందే. వా డేమైనాడో అతీ గతీ లేదు. ఇంతకూ యిన్నాళ్ళనుంచీ అయిష్టంగా చూచినచోటికి వెళ్లడమా వెళ్లకపోవడమా. వెడితే తప్పేమిటి యెన్ని చోట్లకి వెళ్లడములేదు." అని అనుకుంటూ ఓకునుకు తీసాను. తెల్లారింది. కాల్యకృత్యాలు తీర్చుగుని వాళ్లింటికి వెళ్ళాను. నాలుగ్గంట్లదాకా అక్కడే మంచీచెడ్డా మాట్లాడుకున్నాము. తండ్రి ఫొటోగ్రాఫు ఎన్లార్జి చేయించి వాకట్లో యెదురుగుండా పెట్టాడు. అంతా బాగానే ఉంది. వాడికో కొడుకు. వాడిచేతిలో ఓరూపాయిపెట్టి ఎప్పుడైనా వస్తే కనుపడుతూంటాన్లే అని బసలోకివచ్చి అమర్నాడు మా వూరొచ్చాశాను. అప్పుడప్పుడు ఆ వూరు వెళ్లినప్పుడు కలుసుకుంటూనే వుండేవాళ్ళము తరువాత, కాని అప్పటకీ యిప్పటికీ నా కీనమస్య విడనే లేదు.

సుబ్బరాజు"

"మీ యిష్టము మీ శాఖిష్టము నా మాట నేను చెప్పాను"

"ఏ మంటావోయ్"

"ఆవిడ అల్లా అంటూంటే నేను పంపిస్తే యేం బాగుంటుంది. తొమ్మిదో నెల రాగానే తీసుకువెడ్తుగాని లే" అన్నాడు. మే మిద్దరమూ కాలేజీకి వెళ్లిపోయాము.

మధ్యాహ్నము వాడూ నేనూ మా యింటిదగ్గిరే భోంచేశాము. సాయంకాలము కాలేజీ విడిచిపెట్టగానే పుస్తకాలు యింటిదగ్గిర పారేసి వాళ్లింటి కెళ్ళాము. మూడుగంటల బండికి తమ్ముడూ ఆవిడా వెళ్లిపోయారని వాళ్ళమ్మ చెప్పింది. మొగుడికీ అత్తగారికీ కూడా యిష్టము లేనప్పుడు యెల్లా వెళ్లిందో అనుకున్నాను. కొవ్వవాళ్ళాడబడుచు లయితే యిల్లాగే కామోన్ను అనుకుని ఊరుకున్నానుగాని మొదట, చివరకి ఉండబట్టలేక.

"ఏమిరా యిల్లా జరిగింది అల్లా వెళ్లిపోవడమే"

"........................."

"నీ వెదో జవాబు చెబితేగాని ఊరుకోను. మునుపూ యిల్లాగే ఊరుకున్నావు. స్నేహమంటే షికార్లుతిరగడమూ పకోడీలు తినడముతోనేరా! కష్టసుఖాల్లో వొకరి కొకరు సాయపడవద్దా? ఆప్తులతో చెప్పుకుంటే సంతోషము ద్విగుణ మవుతుందని విచారము సగ మవుతుందని అంటారు. మాతో ఎంతో కులాసాగా తిరుగుతావు నీవ్వావు. ఇల్లంటే హెల్లా (Hell) చూస్తావు. వదినెకి మీద యిష్టము లేదా? నీకు వదినెమీద యిష్టము లేదా? రెండూ కాదా? నాకేమీ తెలియడము లేదు ధోరణి, నీడబ్బుకోసమూ నీతిండికోసమూ యెదో ఆత్మలాభము చూసుకుని చేరేవాళ్లేగాని యీ స్నేహితులంతా అవసరానికి అక్కరకొస్తారా? భార్య అంటే యేమిటో యెరగవా అర్ధాంగి: హరీ అన్నదాకా అన్యోన్యము ఎంత ఎల్లా ఉండాలి? నీ వావిషయమేమీ ఆలోచిస్తున్నట్టే లేదు. చూస్తూ ఊరుకోడము నాకూ బాగాలేదు" అన్నాను.

వినివిని నాలెక్చరు, కూర్చున్నవాడు కూర్చున్నట్టే కళ్లంట నీళ్లెట్టుకున్నాడు. ఇదేమిట్రా నిక్షేపములా సవ్యతో ఉన్నవాణ్ణి యేడిపించాను అనుకుని కాస్సేపు కూచుని తిన్నగా యింటికి చక్కావచ్చాను. వాడితో చెప్పకుండా కూడాను.

కొద్దిరోజులకే వుత్తరము వచ్చింది పిల్లాడు పుట్టాడని. నక్షత్రము వగయిరా వాళ్లేమి అందులో వ్రాయలేదు. వారమూ టైమూ మాత్రము రాశారు. వీడు కూడా నక్షత్ర మేమిటో చూద్దా మని ప్రయత్నము చెయ్యలేదు. నేనుమాత్రము చూసి శాంతినక్షత్రమే అనుకున్నాను. స్నేహితులతోటీ వాళ్లతోటీ యీ సంగతేమీ అంత చెప్పలేదు వీడు. అత్తవారికి జవాబూ రాయలేదు.

రోజులు గడిచాయి వారాలు గడిచాయి పక్షాలూ నెల్లూ అయిపోతున్నాయి. బారసాల చేసుకోమని అన్నప్రాశనని యేమిటేమిటో చేసుకోవలసినదనీ రమ్మనీ ఉత్తరాలూ కబుర్లూ వస్తూండేవి. ఉత్తరాలు చింపి పారేస్తుండేవాడు. ఆ యేడు పరీక్ష ఫేలయాడు. నిత్యమూ యేదో మనోవ్యాధిచేత బాధ పడుతున్నట్టుండేవాడు. చిక్కిపోతున్నట్టుకూడా ఉండేవాడు, స్నేహితుల మెంత హెచ్చరిక చేసినా ఆకాస్సేపూ యెకోహాసాహుగా కనబడేవాడు గాని మొత్తముమీద దిగాలువడి ఉండేవాడు. పోయినపరీక్ష పోనేపోయింది మళ్లీ చదివినక్లాసే కదా చదివేవి తీరుబాటు యెక్కువ ఉంటుంది. యేదైనా జెనరల్ స్టడీ చెయ్యవచ్చు నని భగవద్గీతొకటి కొన్నాడు. అంటే ఆనిబిసెంటమ్మగారి ఇంగ్లీషుట్రాన్స్లేషను మూలము నాగరిలిపి. నాగరిలిపి రాకపోయినా యింగ్లీషుతర్జుమా చదువుకోవచ్చుగా? సంస్కృతము అసలురాదు. తెలుగు బాగారాదు మనవాళ్లకి దాంతోపాటు స్వామివివేకానందుని వాల్యూములు రెండు కొన్నాడు. తోచనప్పుడు అవి చూస్తూండేవాడు.

పదినెల్లు గడిచాయి.

ఒకనాడు హఠాత్తుగా, పెత్తల్లినీ వో చాకల్దాణ్ణి సాయము తీసుకుని పిల్లాణ్ణితీసుకుని ఆవిడ సాయంకాలపు బండిమీద దిగింది. పెత్తల్లి పుణ్యస్త్రీ చాలా పెద్దది అయిదారురోజు లుండి వెళ్లిపోయింది. ఆ అయిదారు

రోజుల్లోనూ మూడో నెల్ని చేసే ముద్దగుడుములూ గడప దాటేటప్పుడు వండేగార్లూ అడుగువేశేటప్పుడు వండే అరిశెలూ అత్తవారింటికి పంపేటప్పుడు చేసే చొంగ చక్కిలాలూ (అప్పటికప్పుడే బాగా అన్నమే తింటున్నాడుపిల్లాడు) ఏమిటేమిటో చేసింది ఆవిడ. పంచిపెట్టారు. ఏడు ఆపిల్లాణ్ణి యెత్తుకోలేదు. ముద్దెట్టుకోలేదు. చూశాడో లేదో కూడాను: మేమంతా పిల్లాణ్ణి చూపించరా అంటే, కొత్త నాదగ్గర, యింకా అలవాటు కాలే దనేవాడు ఆఖరికి వోమాటుగామాన్ను తీసుకువచ్చి చూపించాడు. పిల్లాడికేం నిక్షేపములా గున్నాడు. దబ్బపండులాగ వంటినిండా వంటెడునగలు తుమ్మెద రెక్కల్లాగ మొఖం మీదికిపడుతూ ఫుట్టెంటికలు. సీతాకాలమో యేమిటో ఎట్టిదీ చారలష్లానలుజుబ్బా తొడిగారు, బాగున్నా డంటే బాగున్నా దనుకున్నాము—మాలోవొకడు

"పేరేమిట్రా"

"............" మరియొకడు

"ఆఁ, పేరేమిటి వాళ్లనాన్నగారిపేరే"

మరియొకడు

"మామగారిపేరేమోని"

నేను

"దేముడుపేరు పెడతాము ఏదన్నా తండ్రీలేదు తాతిలేదు. కొత్తగా ఉండేది చిన్నదిగా ఉండేదీని"

అన్నాను పిల్లాడు కార్ మని యేడిచాడు యింట్లోకి తీసికెళ్లాడు. బారసాల చెయ్యలేదు పేరుపెట్టలేదు. ఏమీ లేదూ.

రెండుమూడు నెల్లకి......కాకినాడలో యెదోపని ఉందనీ జానికిరాముడు రెండురోజుల్లో వస్తాననీ సాయంకాలము స్టీమలుకి వెళ్లాడు రెండురోజు లయింది. మూడు అయింది. నాలు గైంది. నేను యెప్పుడూ వాణ్ణి విడిచిపెట్టి ఉండలేదు, నాకు పిచ్చెత్తిన ట్టుంది ఉత్తరమేనా రాశాడు కాడు. చూసిచూసి నేనే కాకినాడ వెళ్లాను. వా డావూరే రాలేదన్నారు వాళ్లవాళ్లు. ఏమయినాడు? నాకు కంగా రెత్తింది. నిలువునా నీ రైపోయినాను. తల తిరిగి నట్లయింది. సరే; కొంతసేపటికి తట్టుకుని వాళ్లింట్లో అక్కడ భోంచేసి యింటికివచ్చేశాను. వచ్చానంటే సరా వాళ్లింటికి వెళ్లి చెప్పాలి! ఎల్లా వెళ్లను. యేమని చెప్పను! నాకేమీతోచలేదు. చివరికి వెళ్లాను. వెళ్లి యేంచెప్పానో తెలియదు. వాళ్లమ్మ పెద్దపెట్టున యేడువసాగింది. ఆయేడుపు విని కోడలు పిల్లాణ్ణెత్తుకుని వాకిట్లోకి వచ్చింది. "మీనాన్న దేశాంతరం పాలై పోయాడు బాబూ! మీ అమ్మ..." అంటూ పిల్లాణ్ణి లాక్కుంది. నే నున్నానని కాబోలు ఆమాట పూర్తిగా అందికాదు ఏమన్నో? కోడలి మొగం మీద యేలక్షణమూ నాకు కనుపించలేదు. అత్తగార్ని ఊరడించాలేదు. ఇంట్లోకి వెళ్లిపోయింది.

ఆనాడు కొన్నిచోట్లకి టెలిగ్రాములూ కొన్నిచోట్లకిజాబులూ కొన్నిచోట్లకి మనుష్యుల్నీ పంపి జవాబుల కోసము కాచు కూర్చున్నాము. జాడాజవాబూ యెక్కడా పికర్ లేదు. నాకు మతిపోయింది. వాళ్లమ్మ సంగతి చెప్పనే అక్కరలేదు. నా కప్పటికే కవిత్వము వచ్చు, భర్తృహరి—

పెక్కుదివియలున్న జక్కవచెలియన్న
రిక్కరాయ డున్న జుక్క లున్న
చిన్నిలేడిచూపు చేలియ నెడబాయు
నవ్వు డంధకార మయ్యె జగము."

అని తనభార్యా వియోగమునుగూర్చి వ్రాసుకున్నాడు. స్నేహముయొక్కమజా వాడికేం తెలును మహారాజుకి అని అనుకుని 3, 4 పాదాలు "నిష్కళంక హృదయు నెచ్చెలి నెడబాయ నవ్వు డంధకార మగును జగము"

అని మార్చుకున్నాను. అప్పుడు యింకా స్నేహము మీద చాలాపద్యాలు వ్రాశాను కాని యీపత్రికలో వెయ్యరేమో తీరా యీకథ అని యిక్కడ యెక్కించ లేదు.

డబ్బుకి వాళ్లకు లోపములేదు. ఆలోచనకు నాకు లోపములేదు. డబ్బు విరచిమ్మి కాశీ రామేశ్వరాలు వెతికించాము. యేమీ ఆచోకీ తెలియలేదు. మా

కాయకష్టాలా తంటాలు పడ్డాము. లాభము లేక పోయింది.

* * * * *

నేను మధ్యాహ్నము కాలేజీనుంచి వచ్చేటప్పటికి వ్రాయరుమీద కవరుత్తర మొకటున్నది. కవరు కొత్తమోస్తరుగా ఉంది టపాముద్ర చూస్తే బాగా కనపడడము లేదు, ఎప్పుడూ టపాముద్రలు అల్లాగే ఉంటాయి. అవసరములేక చూడముగాని చూస్తే ఎప్పుడూ యింతే. భూతద్దము పెట్టి చూడండి యేమి చెయ్యండి చస్తే తెలియదు. చింపి జాబు చదివాను. ఇంగ్లీషున వ్రాయబడినది. భాష జానికిరాముడిదే వ్రాత మరొకడిదిలాఉంది బాగా పరకాయిస్తే అక్కడక్కడ అక్షరాల్లోకూడా వాడిఅక్షరాలపోలి్క ఉన్నట్టుంది. విషయ మేమి టంటే ?

ఈజాబు నా పరిచయిస్తుడొకడు వ్రాయమంటే వ్రాస్తున్నాను. అతడు మీకు చాలాస్నేహితు డట. తాను కొన్ని కారణములచేత సన్యసించినానని తనవారి కెవరికీ తనవిషయమైనయాశ యింక యీ ప్రపంచములో ఉండ నక్కరలేదనీ దీనికంతకు కారణము నూతనశిశు వనీ, యీ సంగతులు నాకు కూడా కొంత తెలుసుననీ యింతే. క్రింద సిరీషకుమార్ అని సంతక మేదో ఉంది. స్టేషను తారీఖు వగయిరా యేమీలేవు.

బ్రతికున్నాడుగదా పోనీ అనుకున్నాను. కాని నాడు కాకినాడలో తిరిగినకన్నా యెక్కువగా నాతల తిరిగి పోయింది.

“సరే బాగానే ఉంది సన్యసించాడు ఈపుట్టినపిల్లాడి వంగతి నాకేమి తెలుసు. తెలిస్తే తనకు తెలుసును కాబోసు. నాతో చెప్పాడా యేడిశాడా. వీడు తనసంతతి కాదన్నమాట. ఈలేచిపోవడమూ యీసన్యాసమూ వీడిమొఖం చూడలేకే వీడిదిగులుకి యేదో గృహకల్లోలమనీ భార్యసంబంధమనీ అనుకుంటూవచ్చి వాణ్ణిగాని యిందాకా ఆలోచించలేకపోయినాను. ఎంతటి వాళ్లయినా ఉంటారు. “స్త్రీణా మశిక్షితపటుత్వ మమామషీష సందృశ్యతే కిముతయా ప్రతిబోధవత్” అన్న కాళిదాసు వెఱ్ఱివాడా ! అనువత్రిలో దొరసాని గర్భిణీ అనుకుంటూ నన్నప్పుడు వీడు నిర్ఘాంతపోయాడుమొదట మొఖముమీద కత్తివాటేసినా నెత్తురుచుక్క లేన ట్లయింది. కాని వెంటనే నిల్దొక్కుకున్నాడు. ఏమిటి చెప్మా అనుకున్నాను. ఏం తెలుస్తుంది మనుష్యుడు సర్వజ్ఞుడా యేమిటి. ఏమయితే యిప్పు డేమి చేస్తాము” అనుకుని గొంతుక ఆర్చుకుపోతే కొంచెము మంచినీళ్లు తాగి ఉత్తరము జేబులో పెట్టుకుని వాళ్లింటికి వెళ్లాను. గుమ్మాని కెదురుగుండా తల్లి ముడిగట్టుకుని పత్తి విడదీస్తోంది. కొంచెము దూరంగా ఉత్తరముఖముగా చిత్రాసనముమీద పురాణంచెప్పేబ్రాహ్మడు కూచుని వ్యాసపీఠముమీది పుస్తకంలోనుంచి యేవోశ్లోకాలు చదివి అర్థము చెబుతున్నాడు. ఆశ్లోకాలర్థమో మరేమున్నానో. వినేది యీవిడ వొకత్తేగాని ఆయన గట్టిగా చెబుతున్నాడు. వళ్లంతా చెమట బట్టిన ట్లయింది కసరతు చేస్తున్నట్టు విరిగి ముక్కలవుతున్నాడు. వొకరికి చెబితేం ఊరందరికీ చెబితేం ఆయన కది అలవాటు. కుమారుడు లేచిపోయినప్పటినుంచీ తల్లికి యేమీతోచక కాలక్షేపముకోసము నెలకి పదిరూపాయి లేర్పాటు చేసుకుని యీబ్రాహ్మడిచేత పురాణంవింటోంది.

నన్ను చూడగానే ఆయన ఛప్పున పురాణము ఆపుచేసి దయచెయ్యండి పంతులుగారూ అని అక్కడున్న భద్రాచలము తుంగచాప కొంచెము తనదగ్గరగా లాగాడు. చిత్తము అని నేను కూచుని కానియ్యండి అన్నాను. కానియ్యడానికి ఆయన యెక్కడ ఆపాడో ఆయనకి తెలిస్తేగా ? నేనైనా చెప్పాలి సోదకైనా వెళ్లాలి. దగ్గరనున్న పొడుంకాయ తీసి చిటికెడు పొడుము పీల్చి చెయ్యి గోడకురాసి ఉద్ధరిణెడు నీళ్లు వేళ్లమీద పోసుకుని కొల్లాయితో తుడుచుకుని పత్రాలు తిరగేస్తున్నాడు.

“ఏమిటి విశేషాలు బాబూ పిల్లలుక్షేమమా” అంది ఆవిడ.

విశేషా లేమున్నాయి ? ఆదివారము సెలవుగదా మళ్లీఆదివారముదాకా తీరుబడే ఉండదు. చూసిపోదా

ముని వచ్చాను: అని కాస్సేపు పురాణం కనీ యింటి కొచ్చాశాను.

ఏమీ తోచిందికాదురాత్రి భోంచేసి మళ్లీ వెళ్లాను. ఆవిడ ఫలహారము చేస్తోంది. కోడలుతమ్ముడు యిక్కడే ఉండి చదుకుంటున్నాడు. ఈజా బతనిచేతి కిచ్చి "చదివి మీ అత్తకి అక్కయ్యకి అర్థము చెప్పు. నేను పొద్దున్నే వస్తాను" అని జాబిచ్చి చక్కా వచ్చాను. నాకు తెల్ల వార్లూ నిద్దర పట్టనే లేదు.

ఉదయాన్నే లేచి వాల్లింటికి వెళ్లాను. తల్లికి ఫెల్లు మంటూ జ్వరము. తెల్లవార్లూ పేలాపకోట ముంచు పూజారి గౌరయ్యకి కబురంపి చెయ్యి చూపించి మందు తెప్పించి వేయించి కాస్సేపు మంచందగ్గర కూర్చు న్నాను గాని నాతో మాట్లాడడానికి వీల్లేసంత తాపంగా ఉంది ఆవిడకి. రెండుపూట్లా వెళ్లి చూచీ వాణ్ణి. గుణము కనుపించడము లేదు. వైద్యుణ్ణి మారుద్దా మంటే, ఆగౌరయ్యమాత్రలే గాని ఆవిడ మింగదు. జ్వరము అంతకంతకు యెక్కువైంది. సంధిం చింది. చివరకి ౧౨ రోజునో ౧౩ రోజునో జ్ఞాపకంలేదు హాఠాత్తుగా తెలివి వచ్చినట్టు లేచికూర్చుని "అడుగో నానాయన ఇల్లారమ్మంటే రానంటున్నాడు: నేనే వాడి దగ్గరకు వెడతాను. బాబూ! సుబ్బారావు! ఇల్లు జాగ్రత్త. నేను వాడిదగ్గరకే వెడతా"అంటూ వెనక్కి వాలి ప్రాణములు విడిచింది. జ్ఞాతులూ చుట్టాలూ చాలా మందున్నారు ఉత్తరక్రియలు యెల్లాగో జరిగాయి. అగు తాయూ యేమిటి!

ఆజాబుకి జవాబు రాద్దామంటే విలాసము తెలి యదు. ఆవైపులకు వెడదామంటే ధనమూ కావాలి, తీరుబడీ కావాలి. ఇంతకీ నాకోసముగాని తల్లి యెల్లాగా చచ్చింది. ఏమీ చెయ్యలేక ఊరుకున్నాను. ఆపై సంవత్సరమే గామాన్ను నేను మాస్వగ్రామము వెళ్లిపోయి నాను.

పదిపదహారేళ్లయింది. ఆవూ రాట్టే వెళ్లనూ లేదు నా కాకుఱ్ఱాడు ఎక్కడా కనుపించనూ లేదు. కనపడ్డా డేమో ఆనవాలు పట్టడానికి వాణ్ణే యెరిగుంటేగా! ఏడాది యేడ్చుర్ర సప్పుడు యెప్పుడో వొకటి రెండుసార్లు చూశాను. ఏదో అక్షరాభ్యాసమనో ఒడుగనీ పెళ్లనీ యేవో శుభలేఖలు మాత్రము వస్తూండేవి. కానైతే నేనప్పుడూ వెళ్లలేదు. వెళ్లడానికి యెల్లాగో ఉండేది. ఇంతకూ స్నేహమనేది ఆవ్యక్తితోనే ఉంటుందిగాని చుట్టరికములాగా ఆవంశమంతటితోనూ ఉంటుందా. వొకప్పుడు కొంచెము ఆమనిషినుండి వానిఅన్నదమ్ముల దాకానూ పెద్దవాళ్లుగాఉంటే వంతాన్నముదాకాను పాకచ్చు గాని ఈకుఱ్ఱాడి జన్మమీదే అనుమానస మాయెను.

ఏదోకోర్టుపనిమీద ఆవూరు వెళ్లాను. మాచుట్టా లింట్లో బస. ఆరాత్రి యేదో టాకసినిమాఅంటే వెళ్లాను. తెనుగు కాదు. నేను వెళ్లేప్పటికే ఆట ప్రారంభ మయింది. ఆచీకట్లోనే యేదో కుర్చీమీద కూర్చు న్నాను. పార్టు అయిపోగానే గప్పున లైటు వెలిగింది. అంతట్లోనే, నాపక్కనుకూర్చున్నవాడు యథాలావంగా కనపడ్డాడు. లైటారిపోయింది. ఈమనిషిని యెక్కడో చూచినట్లుంది యెక్కడ చూశాను చెప్మా సరే మళ్లీ లైటువేస్తారుగదా చూద్దా మనుకున్నాను. లైటు మళ్లీ వెలిగింది బాగా చూసినముఖంలా వుంది. ఆట చూడ డం మరచేపోయాను. హఠాత్తుగా మాజానికిరాముడు జ్ఞాపకం వచ్చాడు. లావూ పొడుగూ ఆవన్నిముక్కు అంతా అచ్చంగా జానికిరాముడే. వాడే వచ్చుం టాడా అనుకున్నాను. వస్తే రావచ్చు గాని అంతయవ్వ నములో యెల్లా వుంటాడు ఉంటే వుండొచ్చు కొన్నాళ్లు సన్యాసిగా ఉన్నాడు గనుక దేహాన్ని యవ్వనములో ఉంచుకో గలిగాడేమో అనుకుంటూ ఏదో ఆలోచిస్తు న్నాను. ఆట అయిపోయింది లైట్లన్నీ వెలిగాయి ఆమనిషి వెనకాలే వీధిలోకి వచ్చాను కొంచెము ముందుకి వెళ్లి.

"ఏమండీ మీదేవూరు"

"మా దీవూరే"

"మీపేరు"

"జానికిరామారావు"

"మీయింటిపేరు"

"కరావారు"

"మీరు నన్నెరుగుదురా"

"ఎఱగ నండి"

"నాపేరు సుబ్బరాజు అంటారు లెండి. ఎక్కడైనా చూసినట్లుగాని పేరువిన్నట్టుగాని ఉందా"

"అన్నట్టు చూడలేదుగాని మావాళ్లు మీ పేరు తరుచు చెప్పుగుంటూంటే విన్నాను.

"మీ వాళ్లంటే ?

"మా బాబయ్యా మా అమ్మ వాళ్లూను. మీకూ మాతండ్రిగారికీ చాలాస్నేహమట. నేను మిమ్మల్ని చూడడము తటస్థించలేదు."

అప్పటి కప్పుడే హైరోడ్డుమీదికి వచ్చాము.

"మీ రాయింట్లోనే వున్నారుగాదూ"

"ఆ బాగుచేయించి అంతా మార్పుచేశాము లెండి"

"మీ అమ్మగారు బాగున్నరా ?"

"ఆమె నిగుడీరోజుల్లోనే చనిపోయిందండి."

"అయ్యో పాపము"

"మీరు తప్పకుండా రేపు మాయింటికి దయచెయ్యాలి బస యెక్కడ చేశారు తప్పకుండా రావాలి సుమండీ. కాఫీ కక్కడికే రావాలి"

"ఆకాఫీలు గీఫీలు మాకు అలవాటు అవలేదు నాయనా. ఇప్పుడు పెద్దలేదు చిన్నలేదు మంచిలేదు చెడ్డలేదు అగ్రజాతిలేదు అంత్యజాతిలేదు అందరికీ వొకటే కాఫీ. మా పౌరోహితుడూ తాగుతాడు మా పాలు పితికే గొల్లాడు తాగుతాడు. ఇంతకూ కాలమహిమ"

"చిత్తము పోనివ్వండి, తాగితే తాగొచ్చు మానితే మానొచ్చు మీరుమాత్రము రేపక్కడికి దయచెయ్యాలి మా నాన్నగారిని నే నెఱుగనే నెరుగను మిమ్మల్ని చూస్తే ఆయన్ని చూసినట్లుంది. బస యెక్కడో చెప్పారుకారు. కనిపెట్టికుని వుంటాను. సెలవు"

"నేను వస్తానుగాదూ. నీ కెందు శ్రమ"

ఇద్దరము చెరియొకదార్ని ఎవరింటికి వాళ్ళము వెళ్లిపోయాము నా కారాత్రి నిద్రే పట్టలేదు "ఏమిటీ చిత్రము మొదట జానికిరాముడే అనుకున్నాను. తీరా అడిగితే పేరుకూడా అదే. పేరు పెట్టకముందే తండ్రి లేచిపోవడముచేత ఆపేరు పెట్టారు గామాన్ను. వీణ్ణి చూస్తే వాణ్ణి చూడక్కరలేదు. అచ్చంగా వాడిఫొటో మేము పొరపాటుపడ్డాము పాపము. నేను పొరపడవచ్చునుగాని జానికిరాముకు యెందుకు పొరపడాలి ఆవిడ చరిత్ర పాపము నిర్దోషమే. స్త్రీజాతి ఎంతచులకన అయిపోయింది. ఇన్నాళ్లు పడినఅభిప్రాయము మార్చుకోవలసి వచ్చిందే. వా డేమైనాడో అతీ గతీ లేదు. ఇంతకూ యిన్నాళ్ళనుంచీ అయిష్టంగా చూచినచోటికి వెళ్లడమా వెళ్లకపోవడమా. వెడితే తప్పేమిటి యెన్ని చోట్లకి వెళ్లడములేదు." అని అనుకుంటూ ఓకునుకు తీసాను. తెల్లారింది. కాల్యకృత్యాలు తీర్చుగుని వాళ్లింటికి వెళ్ళాను. నాలుగ్గంట్లదాకా అక్కడే మంచీచెడ్డా మాట్లాడుకున్నాము. తండ్రి ఫొటోగ్రాఫు ఎన్లార్జి చేయించి వాకట్లో యెదురుగుండా పెట్టాడు. అంతా బాగానే ఉంది. వాడికో కొడుకు. వాడిచేతిలో ఓరూపాయిపెట్టి ఎప్పుడైనా వస్తే కనుపడుతూంటాన్లే అని బసలోకివచ్చి ఆమర్నాడు మా వూరొచ్చాశాను. అప్పుడప్పుడు ఆ వూరు వెళ్లినప్పుడు కలుసుకుంటూనే వుండేవాళ్ళము తరువాత, కాని అప్పటకీ యిప్పటికీ నా కీసమస్య విడనే లేదు.

సుబ్బరాజు"

కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

గన్నవరపు సుబ్బరామయ్యగారు
భారతి సంపాదకులు

పదునయిదు పదునారేండ్లకు మునుపు కావలయు నొక నాడు సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణకార్య నిర్వాహకసంఘ సమావేశము జరుగుచుండినది. ఆ సమావేశమున నపరిచితుడు, తేజస్వియగు నొకవ్యక్తి కానవచ్చెను. ఆవ్యక్తి శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారని యచట నెవ్వరో యనుకొనుచుండిరి. అది తొలిచూపు. ఆయనరూపమునను, వేషమునను సామాన్యముగ తెలుగువారి 'కింటను ఒంటను' అంటని విలక్షణములు కొన్ని కానవచ్చినవి. అంతకు మున్నాయనను గూర్చిన వినుకలియయినను లేదు. ఆనాటి యాదూరపు తొలిచూపున నాయనరూపము హృదయ ఫలకమున నచ్చొత్తినట్లు హత్తుకొనిపోయినది.

౧౯౨౨-వ సంవత్సరమున నాయనతో నల్పమాత్రమగు పరిచయము కలిగినది. క్రమముగ నది యనుబంధ మయినది; తరువాత ౧౯౨౪-వ సంవత్సరము నారంభమున జీవితమహాభాగ్యముగ తదీయానుజీవిత్వముగ పరిణమించినది. నాటనుండియు పంతులుగారికి నిత్యసన్నిహితుడ నయితిని. మదికెక్కిన మానిసినయి యాయుత్తమ పురుషుని మన్ననకు పాత్రుడనయితిని.

అఖండమగు నైశ్వర్యము—నిరాడంబరమగు వేషము, అపరిమితమగు దాతృత్వము— సహజవినయ సమంచితమగు స్వభావము; స్వార్థవిస్తారకమగు వ్యవసాయము, పరార్థ సంపాదనాసక్తమగు జీవనము నాంధ్రులలో నొక నాగేశ్వరరావుగారియందే సమవృత్తి నొప్పినవి. ఉత్సాహము, ధైర్యము, సాహసము, కార్యదీక్ష మొదలగు మేలిగుణముల కాయన మనికిపట్టు.

ఆగుణశీల సంపన్నుని 'పుట్టుపూర్వోత్తరముల' దడవుట యిట ననావశ్యకము. అది యపరిచితమును. ఆయనది కారణజన్మము; ఆయన యాంధ్రదేశ జనని యమృతప్రసవము.

తొలిచూపున దోచిన రూపమున పంతులుగారియందమరిన సుగుణములన్నియు ప్రతిబింబించుచుండినవి. నాడు నాటి కవి యింకను అభివృద్ధి నొందుచున్నవి. పదునొకండేండ్ల యనుభవమున బాగుగ పరికించి చెప్పిన మాట యిది.

వ్యాపార రంగముననుండి వెలువడుచుండిన నమృతాంజనము మొదలగునాటికే జాతీయ రాజకీయరంగముల కెగప్రాకియుండెను; సాంఘిక సారస్వత రంగములయందును ప్రసరించియుండెను. నేడది యాంధ్రదేశము నలుమొగముల నన్నిరంగములయందును వింతవెలుగుల వెదచల్లుచున్నది. ఆ వెలుగుల వెల్లువ నాంధ్రదేశము నలమిన అంధకారము మాయుచున్నది. ఆవెలుగున నాంధ్రులు తమ్ము, తామున్న ప్రపంచమును చూచుకొనగలుగుచున్నారు; తమలోపములు చక్కదిద్దుకొనగలుగుచున్నారు. ఇతరజాతులలో దేశములలో పలుకుబడిని, గౌరవమును సంపాదించుకొనుచున్నారు. ఆ యుదారచరితుని, కాంధ్రులాత్మకుటుంబమువారు. వారి సర్వతోముఖాభ్యుదయ మాయన జీవితమునకు పరమార్థము. దానిని సాధించు నుపాయముల నాయన యెల్లప్పుడు నారయుచుండును; మదికినచ్చినవానినెల్ల చేపట్టును; చేపట్టిన వానిని ఫలోన్ముఖముల నొనరించును.

ఫలప్రాప్తిదనుక ప్రారంభపరాఙ్ముఖుడుకాని కార్యశూరు డాయన. వ్యయ ప్రమాణముల పరిగణింపని గట్టిగుండె ఆయనది. తానుసాధించిన కార్య మొక్కయంగుళమేని యాంధ్రులను ముందునకు దేగలుగునేని ఆయన పరమానందభరితు డగును. ఆయనచేయి కలియని ప్రజాహితకార్యము లాంధ్రదేశమున మృగ్యములు. దీని కసంఖ్యములగు నిదర్శనములు కలవు. అవి యాబాలగోపాల మాంధ్రలోకము నెరుక కందినవి.

ఇపుడు పంతులుగారికి ప్రాయము మరలినది. అరువన్నరపది నందుకొన్నది. ముదిమి పయికొనినది. ఒత్తు తరిగిన నెరవెండ్రుకల నమరిన ముందల, లోతువారిన రేకల నుదురు, చిట్లిన బొమముడి, కడలుప్రాలిన కనుబొమలు, సడలి తరుఱుదేలిన దౌడలు, ఆయన వయః

పరిణతిని ప్రకటించుచుండును. ఉబికి మొనగుండ్రనయిన నిడుముక్కున దగిలిన సులోచనములను దూసికొనివచ్చు వాడిచూపులు, ప్రశాంతరమణీయమగు ముఖము నాయనజ్ఞానవార్ధక్యమును చాటుచుండును. కాని ఆయన భావములు, చేష్టితములు నిత్యయౌవనమునకు నిలయములు. అవి నవ్యమార్గముల వెంటనడచునవి.

ఆయనధరించునవి తెలిఖద్దరుపుట్టములు. తలను పెట్టునది కుళ్లాయి, పలుచని రొమ్ముల తొడలుదిగజార తొడుగునది యంగరేఖ, పయి వలవోకగ వలెవాటు వయిచునది యుత్తరీయము, అడుగులపయి జీరాడగట్టునది దోవతి. ముంగొంగు కుచ్చెళ్లను చేతబట్టి నిటారున వడిమీర నడచు నాయనయాకృతి రమణీయదర్శనము. అందుత్సాహ ముట్టిపడుచుండును.

నిరంతరకర్మాచరణవ్యగ్ర మాయనయుత్సాహము. అది మనశ్శరీరములపయి నధికారము చలాయించును. అది ఏసుగును దరిజేరనీయదు; విశ్రాంతిని కోరదు; సౌఖ్యము నాశింపదు.

ఆయనహృదయము స్నిగ్ధము. అందు ద్వేషమునకు చోటులేదు. అది స్వాతంత్ర్యప్రియము. కాని మోమాటమి కప్పుడప్పుడు తలయొగ్గుచుండును. అది యరయమికాదు; పరోపకారజీవనుల కది తొలగద్రోసికొన రానిది.

ఆయనచిత్తవృత్తులు ప్రసన్నములు. అవి యింతల నంతల పొంగునవికావు. వెలుపలిరొత్తిడిచేత నొక్కచో నవి పొంగబారినను, లోని ఆర్ద్రత వెంటనే వానిని క్రుంగదీయును.

కార్యమునకుగాని మాటల నాయన సహింపడు; ఆటకపుమాటల మన్నింపడు; స్తుతికి చలించినను నిందకు చలింపడు.

దరిద్రులు శ్రీమంతులు, అజ్ఞులు ప్రాజ్ఞులు, కొంచెపువారు గొప్పవారు, పరులు ఆత్మీయులు, ననుభేదమును అవశ్యకమయినను ఆయన పాటింపడు. ఆయన కందరు నొక్కతోయమువారే. ఆయనసకలజనసులభుడు; అన్ని జాతులవారిని, అన్ని మతములవారిని ఒకేతీరున నాదరించును.

ఆయన అడిగిన లేదనడు; అడుగక యీయడు. అడిగిన నిచ్చుట ఆయననియమము. ఆయన యీవికి పాత్రాపాత్రవిచారము పనికిరాదు; ఈ కారణమున తరచు దురాశాపీడితులగు నర్థు లనంతృప్తులగుటయు, ఆయన తన్నిందకు పాత్రమ్మగుటయు కలదు.

ఆయన అధికారమును సహింపడు. దాని దౌర్బల్యమాయనకు చక్కగా తెలియును. తప్పుచేసిన తాబేదారులనయిన దండింపనొల్లడాయన. ఎన్నడయిన, మాటలతో మందలించుట కలదు. ఆమాటలయినను కొననాలుకవి; తాత్కాలికములు. అవి హృదయమునుండి వెలువడునవి కావు; చిరముండునవి కావు. ఇది యుత్తమపురుషలక్షణము.

ఆయన సంస్కారులలో సంస్కారి; సనాతనులలో సనాతనుడు. ఉభయపక్షములవారును స్వార్థసంపాదనమున కాయనయండజేరుదురు.

ప్రభుత్వాశ్రయ మాయనకు సరిపడదు. కావున ప్రభుత్వముతో సంబంధ మాయన యేనాడును కలిగించుకొనలేదు.

ఆయనకు పేరుగన్న దేశనాయకులలో పెద్దపేరు వచ్చినది.

ఆయన యుత్తమగుణములు, సకలసంపదలు ప్రజాహృదయమును వలచికొనినవి. ఆయనకీర్తి దేశమున నిండుకొన్నది.

ఆయన నేడొక్కటే యొత్తున, అఖిలభారతశాసనసభలో సభ్యుడయినాడు. కారణము ప్రజాసేవాభిలాష కాని ప్రభుత్వాశ్రయవాంఛ కాదు. ఆ దేశము కాంగ్రెసుది; విజయము ఆయనది.

పంతులుగారిబోలిన సంపన్నులు పలువు రాంధ్రదేశమున నుందురు. కాని గుణవంతులు మాత్రము కానరారు. నేడేకాదు. వెనుకకూడ నెన్నడు నుండినట్లు తెలియరాదు. ముందుమాట నందేహింపవలసినదే.

ఆయన ఆంధ్రజాతి కలంకారము. ఆయన పవిత్రచరిత్రము బంగరునీట లిఖింపదగినది.

వ్యాఖ్యానములు

ఆరో సంపుటం

ఈ సంచికతో ప్రబుద్ధాంధ్రకు ఆరో సంపుటం ప్రారంభమయింది. ఇందులో చిత్రపటాలు ప్రారంభించాను. ఒకటి రెండు నెలలలో వాటిని బాగా హెచ్చిస్తాను. కొన్ని కారణాలవల్ల పత్రిక పరిమాణం పెంచాను.

౧౯౩౮ జులైలో నేను హిందీదురాక్రమణానికి ప్రతికూలంగా ప్రారంభించిన ఆందోళనం కన్నడదేశందాకా పాకింది. తెనుగునాట కూడా హిందీప్రచారకులు నావాదంలోవున్న సత్యం కొంతవరకు గ్రహించారు. వారు కొద్ది రోజుల్లోనే సంపూర్ణసత్యం గ్రహించి మాతృభాషయెడల నిర్లక్ష్యానికి బదులు ఆదరమూ, నిరసనానికి బదులు అభిమానమూ వహించి ఆంధ్రజాతీయవికాసానికి అడ్డంకులు లేకుండాచేస్తారని నమ్ముతున్నాను.

జాయంటు పార్లమెంటరీ కమిటీరిపోర్టు ఒక్క చరుపు చరిచి ఆంధ్రజాతిని మేలుకొలిపింది. మనవారి కీవేడి యింతట్లో చల్లారిపోకుండా వుంటుం దని ఆశిస్తున్నాను.

ప్రబుద్ధాంధ్ర ఆంధ్రజాతీయసేవకోసం పుట్టింది. దీన్ని సఫలపరచవలసిన బాధ్యత దేశీయులమీద వుంది.

ఈ చిన్న పత్రికకు మునపటిలాగే ఆర్థికపుష్టి కలిగించవలసిం దని సంపన్నులనూ, భావోన్నతి సమకూర్చవలసిం దని వ్యాసకర్తలనూ ప్రార్థిస్తూ, చక్కని చిత్రాలు రాసి యిచ్చి ప్రబుద్ధాంధ్రకు నూత్నశోభ సంఘటించిన శ్రీవడ్లి బాబూరావుగారికి, ఎస్. వి. ఎస్. రామారావుగారికీ నా కృతజ్ఞతను విన్నవించుకుంటున్నాను.

పాతచందాదారులు మళ్లీ చందా లిచ్చి, తమ మిత్రులచేత కూడా యిప్పించి సాయపడతా రని ఆశిస్తూ క్రొత్తసంవత్సరపు కార్యక్రమం ప్రారంభిస్తున్నాను.

నటులు పునర్జన్మ యెత్తాలి

మొన్నటి డిశంబరు ౩౦ వ తేదీ సాయంత్రం మదరాసు మిడ్లండు థియేటరులో ఆంధ్రనాటకరంగంయొక్క పతిత దృశ్యం ప్రదర్శించబడింది.

ఆవేళ ఆడబడిన నాటకం వేనరాజు అనేది. ప్రదర్శనం రక్తికట్టే సన్నివేశాలు అందులో వున్నట్టు లేదు. అయినా రచన బాగానే—జటిలంగానే వుంది. ప్రదర్శనంకూడా చక్కగానే సాగిపోతోంది. నిర్వాహకులు రంగప్రసాదనంలో కొన్ని లోపాలు చేసినా ప్రేక్షకులున్నూ చక్కగానే వింటూ చూస్తూ వున్నారు. ఆంధ్రనాటకకళకి ఏదో కొత్త తేజస్సు అంకితం అవుతూ వున్నట్టు కనపడింది.

కాని సగం అయేటప్పటికి అల్లరి ప్రారంభం అయింది. మరో అరగంటకి అది దుర్భర మయిపోయింది. నటులు రంగస్థలంమీద నిలవడానికి వీలు కాలేదు.

గ్రంథకర్త స్వయంగా చెప్పబోయిన మాటలు ప్రేక్షకులు వినిపించుకోలేదు. మరికొందరు చేసిన ప్రార్థనలు కూడా చెవిని పెట్టలేదు. చివరికి స్థానం నరసింహారావుగారు మెత్తమెత్తగా చేసిన హితోపదేశమున్నూ కొరగాలేదు. చేసేది లేక నటులు తుంచేసినట్టు నాటకం ముగించేశారు.

"పాటలు పాడండయ్యోయ్ !"

ఇదీ గోల. నాటకంలో పద్యాలు దండిగానే వున్నాయి. నటులు వాటిమీద సంగీతాన్ని అతిమాత్రంగానే ప్రయోగించారు. ఏ మయితే యేం ? పాటలు లేవు. సంగీతరసికులు ఇక సహించలేకపోయారు. ఈలలు, చప్పట్లు, కేకలు, అరుపులు—వొకటే గోల.

అల్లరి చేసినవారు కొద్దిమందే ; కాని గొప్ప ప్రయత్నం—అనేకులు అనేకవిధాల చేసిన సేవ బుగ్గి అయిపోయింది.

గ్రంథకర్త విఖ్యాతాంధ్రకవు లయిన విశ్వనాథ సత్యనారాయణ ఎం. ఏ. గారు. ప్రదర్శనం యేర్పరిచినవారు అఖిలాంధ్రదేశానికీ సంబంధించిన నాటకకళాపరిషత్తువారు. నటులు స్థానం నరసింహారావుగారు, డాక్టరు జి. వి. సుబ్బారావుగారు, మాధవపెద్ది వెంకటరామయ్యగారు, నండూరి శేషాచారిగారు మొదలయిన హేమాహేమీలు.

కవిత్వంలోనూ, చిత్రలేఖనంలోనూ మొన్న మొన్ననే ఆంధ్రకళాపరిషత్తువారివల్ల బహూకరించబడ్డ అడివి బాపిరాజు బి.ఏ., బి.ఎల్ గారు విశేష పరిశోధన చేసి ప్రత్యేకమూ యీనాటకంకోసం పూర్వకాలపు మాదిరిగా చాలా విలవయిన దుస్తులూ, ఆభరణాలూ తయారు చేయించారు. నటులనుకూడా చక్కగాదిద్దారు.

ప్రేక్షకులలో మద్రాసుఆంధ్రప్రముఖులలో అనేకు లున్నారు. స్త్రీలు—నారీమణులున్నూ చాలామంది వున్నారు. అంతా చక్కగా అమరింది. కాని యీ సన్నివేశం సంగీతరసికుల ఉన్మాదాన్ని అడచిపెట్టలేక పోయింది. మరిన్నీ ఆంధ్రనాటకకళా చరిత్రలో వొక పెద్ద సిరామరక పడకుండా ఆపుచెయ్యలేకపోయింది.

ఏం? ఇలా యెందుకు జరిగిందీ? ఇది క్షమించతగ్గది కాదు. అయితే: మననటులే తెచ్చిపెట్టినవుట్టిమునక యిది.

భాషాజ్ఞానం లేకపోవడంచేత భావప్రదర్శనం చెయ్య లేక, అసలు భావం గ్రహించనే లేక, కూనిరాగాలు తియ్యగలగడంవల్ల ఎంత గొప్పకవులు రాసిన నాటకాల లోనూ కూడా అసమర్థులూ, అనర్హులూ అయినవారి చేత దిక్కుమాలిన పాటలు రాయించుకుని, నటులు, వాటితో రంగస్థలంమీద పల్లీలుకొట్టడం ప్రారంభించడం వల్ల ప్రేక్షకలోకానికి నాటకంఅంటే యేమిటో, నాటక ప్రదర్శనంలో తన కెలాంటి బాధ్యత వుందో గ్రహించే శక్తి చచ్చిపోయింది. పాటలు లేనిది నాటకమే కాదను దురుద్దేశం పుట్టిపోయింది. అదే ఆవేళ వేనరాజు ప్రదర్శ నంలో చిందులు తొక్కింది.

ఏది యేమయినా దేశీయులలో యిలాంటి దురల వాటు ముదరడం జాతికి గొప్ప కళంకం.

దక్షిణభారతదేశంలో ఆంధ్రనాటకరంగానికి గల గౌరవం మరి దేనికీ లేదు; కాని మన సంగీతోన్మాదులు యితరజాతులతో సంపర్కం గల మద్రాసులో దాన్ని వూబిలో వూరదొక్కేశారు.

ఏతావతా: ఇదంతా నటుల దోషం. ఇప్పుడు ఆంధ్రనాటకరంగం బాగుపడాలంటే కవుల చేతుల్లో యేమీ లేదు. పరిషత్తువారి అధీనంలో కూడా యేమీ లేదు. పూచీ అంతా నటులమీద వుంది.

అయితే నటులు మళ్లీ కొత్తజన్మ యెత్తాలి. అంతే.

ఆంధ్రనాటక కళాపరిషత్తు

ఇది మొన్నటి డిసెంబరు చివరి వారం అంతా మద రాసులో జరిగింది. తెనాలి నివాసులూ, విఖ్యాతనటులూ అయిన డాక్టరు జి. వి. సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. కొన్ని చర్చలూ, కొన్ని ప్రదర్శనాలూ, కొన్ని తీర్మానాలూ జరిగాయి. సాంఘికనాటకాలు రాయించి, పరీక్షించి, వెయ్యినూటపదహార్లు బహు మతీ చెయ్యడానికి మళ్లీ నిశ్చయం జరిగింది.

ఉడుకురక్తం గల యిద్దరు ఆంధ్రయువకులు —గూడ వల్లి రామబ్రహ్మంచౌదరి, నీలంరాజు వెంకటశేషయ్య గార్లు పరిషత్తు యొక్క యీనాలుగో సమావేశం చక్కగా నిర్వహించి శాస్త్రీయమైన నాటకకళని వుద్ధ రించే ప్రయత్నంలో దృఢమైన పునాదులు వేశారు.

పరిషత్సమావేశంలో లోపాలు స్ఫుటంగానే జరి గాయి; కాని యీ ప్రారంభావస్థలో అలాంటివి తప్పవు. మొదట్లో యెన్నో తప్పులు చేశాకే కార్యశూరులకు చెయ్యితిరిగి విజయం దొరుకుతుంది.

దక్షిణదేశీయులలో నాటకకళాపరిషత్తు ప్రారంభించ డంలో మనమే మొదటివార మని తెలుస్తున్నాము; కాని యిందుకు గర్వించామంటే భాషిక రాష్ట్ర సిద్ధాంతం విషయంలో లాగే మనం కూలబడిపోతాం.

రామబ్రహ్మంచౌదరి, వెంకటశేషయ్యగార్లలో మంచి నిర్మాణశక్తి, దృఢమైన నిర్వహణసామర్థ్యమూ వున్నాయి. వారు వాటిని నాటకకళాపరిషత్తు విష యంలో మాత్రమే వినియోగించాలని కోరుతున్నాము.

ఇంకొక్క విషయం ఇక్కడ జరూరుగా చెప్పవలసి వుంది. ఆంధ్రనాటకకళాపరిషత్తు ఇక ముందు ఎప్పుడూ మద్రాసులోనే జరగాలి. ఇప్పటిలాగ జటిలమైన కార్య క్రమం నిర్వహించబడాలన్నా, నిర్వాహకులకు తగినన్ని సౌకర్యాలు ఏర్పడాలన్నా, రాయలసీమవారికి కూడా యిది అందుబాటులో వుండాలన్నా, ముఖ్యంగా ఆంధ్రు లకు మదరాసులో పలుకుబడి యేర్పడాలన్నా యిది మద్రాసులో జరగడమే చాలా అవసరం.

అయిదో సమావేశం మళ్లీ క్రిస్టమస్సులోనే తప్ప కుండా జరుగుతుం దనీ, అప్పు డింతకంటే మనం యింకో అడుగు ముందుకు వేస్తామనీ ఆశిస్తున్నాము.

ఆంధ్రమహాసభలు

నైజాం ఆంధ్రుల సమావేశం ఖమ్మంమెట్టులోనూ, బ్రిటిషు ఆంధ్రుల సమావేశం విశాఖపట్నంలోనూ జరిగాయి.

అక్కడా యిక్కడా కూడా యివి రాజకీయాలకోసం జరగలేదు.

అసలు ఆంధ్రమహాసభ కార్యక్రమం సంఘానికీ, సారస్వతానికీ, కళలకీ, పరిశ్రమలకీ సంబంధించినది కాని రాజకీయాలకు కాదు. సర్వవిధాలా ఆంధ్రజాతికి వికాసమే కలిగించవలసిన యీసభ యిలాగ వేరువేరుగా జరగడంలో ఔచిత్యం లేదు.

ఆంధ్రజాతి యింతలో బాగుపడ దనడానికి యిది బలమైన సూచనగా వుంది.

నైజాములో యెనిమిది జిల్లాల ఆంధ్రు లున్నారు. మనం రాజకీయంగా విడిపోయి వుండినా జాతివరంగా ఏకం కావలసిన అగత్యం చాలా హెచ్చుగా వుంది. వొకటి కావడానికి ప్రయత్నించవలసిన పూచీ వుభయులమీదా సమంగానే వుండినా బ్రిటిషాంధ్రులకు—అందులోనూ సర్కారులవారికి అధికంగా వుంది. నైజామాంధ్రులకంటేనూ, రాయలసీమవారికంటేనూ అన్నివిషయాలలోనూ సర్కారులవారు ముందడుగు వేశా రన్న మాట వారు ఉభయులూ అంటూ వున్నదే. నిజంగా సౌకర్యాలు కూడా మనకి అధికంగా వున్నాయి.

అన్నిప్రాంతాల ఆంధ్రులనూ ఐక్యం చెయ్యడం పనికంటే ఆంధ్రమహాసభకి మరొక ప్రధానప్రావ్యం లేదు. ఈసంగతి మనం యెంత శీఘ్రంగా తెలుసుకుంటే అంత త్వరగా బాగుపడతాం. లేకపోతే ప్రకృతస్థితిలోనుంచి కూడా కిందికి వెళ్లిపోతాం.

మొన్న జరిగిన సభలకు ఆధిపత్యం వహించినవారిద్దరూ ప్రముఖులే. కాని ఇలాంటి యెందరు ప్రముఖులు పని చేసినా ఒకటేసభ అయ్యేదాకా ఏమీ చెయ్యలేరు. చెయ్యబూనడంకూడా మంచిది కాదు.

హిందీవల్ల తెనుక్కి జరుగుతూ వున్న అపకారం

డింబరు నెలకి నెలా తెనుగునాడు హిందీకలవరింతలతో అస్తవ్యస్త మయిపోయింది.

సరిగా యీ సమయంలోనే వచ్చి కాకాకలేల్కరు గారు హిందీముగ్ధులమీద మరింత మెస్మరిజం ప్రయోగించారు.

వారంతటితో వూరుకుని వుంటే బాగుండిపోయేది; కాని హిందీవల్ల తెనుక్కి నష్టం లేదని కూడా వారు ఉపన్యాసాలు ప్రారంభించారు. ఈసంగతి వారికేం తెలుసు? వచ్చీ రావడంతోటే హిందీప్రచారకుల చేతుల్లో పడిపోయి, వారి సూచనలకు శుకానువాదం చేశారు కలేల్కరుగారు. దక్షిణదేశభాష లంటే ఆట వస్తువులుగా భావిస్తున్నట్టుంది వారు.

మావాదాన్ని హేళనచేస్తూవున్న హిందీప్రచారకులూ, కలేల్కరుగారూ యింకో సంగతి తెలుసుకోవలసి వుంది. అదేమి టంటే? హిందీవల్ల వొక్క తెనుగే కాదు, కన్నడం కూడా చాలా నష్టపడుతోంది. ఈకింద ప్రకటించబడ్డ కర్నాటక సాహిత్యపరిషత్పత్రిక సంపాదకీయటిప్పణి చూస్తే యీ విషయం చక్కగా బోధపడుతుంది. దీన్నిబట్టి హిందీ, దక్షిణదేశంలో యెక్కడికి వెళ్లినా విలయతాండవమే చేస్తాం దనీ, తమిళులూ, మళయాళీలూ కూడా కొద్దిరోజుల్లోనే యీవిపత్తు గురించి ప్రతికూలంగా ఆందోళనం సాగిస్తా రనీ చెప్పడాని కేమీ సందేహం అక్కరలేదు.

భారతీయు లంతా ఎకగ్రీవంగా వచ్చిన ఇంగ్లీషు భాషని సామాన్యభాషగా వాడుకోడం సిగ్గులచేటని చెబుతూ వున్న హిందీప్రచారకులూ, కాంగ్రెసువాళ్లూ, దక్షిణదేశభాషలవారిని "మీ జాతీయభాషలను బురదలో వూరదొక్కుకుని హిందీని జాతీయభాషగా వాడు

కోం" దని వుపదేశించడం హాస్యాస్పదం అని గ్రహించలేకపోవడం వింతగా వుంది.

కానివ్వండి. సామాన్యభాషకీ, జాతీయభాషకీ యెంత వార వుందో గ్రహించలేదు వారు. కనకనే హిందీకోసం వారింత కాలమూ, డబ్బూ బూడిదలో పోస్తున్నారు.

అయితే. హిందీని ప్రోత్సహిస్తూ వున్న వారిలోనూ, ప్రచారం చేస్తూవున్న వారిలోనూ కొందరిలో ఆత్మపరీక్ష ప్రారంభం అయింది. ఇక కొద్దిరోజుల్లో యీ హిందీ పొంగు చప్పగా చల్లారకతీరదు.

౧

"భారతి అనే తెలుగుమాసపత్రిక ఆగస్టునెల సంచికలో 'హిందీ—తెలుగు' అనే పేరుతో ఒక సంపాదకీయలేఖనము ప్రకటింపబడింది. దేశభాషాదృష్టితో ఆలేఖనము తెలుగువారి కెంతవరకు అన్వయిస్తుందో కన్నడులకును అంతవరకూ అన్వయిస్తుంది. భారతిసంపాదకుల యీ యభిప్రాయంతో మేము సంపూర్ణంగా అనుమోదిస్తాము వారి లేఖనములోని 'తెలుగు' అనే మాటను తీసివేసి 'కన్నడము' అనే పదమును వేస్తే అది మనకు అక్షరశః అన్వయిస్తుంది. వారు స్వాభావికంగా ఆంధ్రేతరులకు మర్యాద చూపినారు. కాని యీ విషయంలో వారికంటే మనము ఉత్తములుగా ఉన్నామని భావించేటందు కేమీ అవకాశం లేదు. ఆంధ్రులు దేశవత్సలులు; దేశభాషాప్రియులు; కార్యదక్షులు. ఇది అందరికీ తెలిసిన విషయం. కన్నడులు వారికంటె ముందున్నారని మేమేమో నమ్మం. సంపాదకులు ఈ హెచ్చరిక చేశారంటే, హిందూదేశానికి ఒక రాష్ట్రభాష యొక్క ఆవశ్యకతను గాని, హిందీ ఆస్థానానికి రాగలుగుటకు గల యధికారమును గాని తెలియక చేసింది గాదు. భరతఖండము ముందుముందు సంయుక్తరాజ్యమైతే, దానిలో ఒక రాష్ట్రభాష యొక్క ఆవశ్యకత అనివార్యంగా వచ్చినట్టయితే, ఇంగ్లీషు సముద్రాలు దాటిపోతే, హిందీయే ఏకమాత్ర మయిన రాష్ట్రభాష యని అందరూ అంగీకరించినట్టయితే, అప్పుడు దానిని నేరుద్దాము. అన్నివిధాలా పరకీయమైన ఇంగ్లీషును నేర్వవచ్చునట; అప్పుడే అర్థం మన దయిన హిందీని నేర్చుకొనుట కష్ట మయ్యానా? దానివలన రాజకీయస్థాన, మాన, గౌరవములు, లాభప్రయోజనములూ కలిగేటట్లయితే అహోరాత్రులు అన్నం నీళ్లు వదలి దేశము దేశమే దానిని నేర్చుకొనగలదు. కాని ప్రస్తుతము కొన్ని కారణాలవల్ల కన్నడం మొదలయిన దేశభాషలకు పుష్టి లేదు; పురస్కారము లేదు. కన్నడం ఇప్పుడిప్పుడే ఇంకా పోతనీళ్లవల్ల పెరిగే మొక్కలమాదిరిగా తలయెత్తుతూంది. ఇప్పుడే అనావశ్యకంగా ఇతరభాషలు దానిని పట్టి ఆక్రమిస్తే గతేమి? కన్నడపుస్తకాలు వ్రాసినవారు, వ్రాయనున్న వారు అచ్చుకర్చు అందదని అవస్థపడుతున్నప్పుడు, పిల్లలకు మరొక గుటక పాలో, ఇంకో బుక్లెడు నెయ్యో వేయడానికి జంకే మన బీదతల్లులు పహిలాపుస్తక, దూసరా పుస్తకములకు డబ్బుపెట్టి, ఏడుస్తూండే తమ బిడ్డలను ఎవరిపాలో చేసి హిందీపాఠాలకు ఎండలో తిప్పడంచూస్తే ఇదేమో ఒక విపరీతమైన అవస్థ వచ్చి పడినట్టు తెలుస్తుంది. ఏభాషమూలంగా వచ్చినా విద్య విద్యే. పోనీ, వీరు హిందీలో విద్యావంతు లయినా అవుతారా? 'మీకు శ్రమం, మాకు దుర్భోజనం' మనలో ఆడవాళ్లు విశేషంగా హిందీని అభ్యసిస్తున్నారు, అభ్యసించినారు. అయితే ఎంతమంది హిందీలో స్వాభావికంగా ఉపన్యాసములను ఇవ్వగలుగుతున్నారు? ప్రౌఢము లయిన ఉపన్యాసాలను ఎంతమంది అర్థము చేసుకోగలుగుతున్నారు. నేర్చిన హిందీని ఎంతమంది శాశ్వతంగా నిలబెట్టుకుంటున్నారు? నూరార్లు ఖర్చుచేసి, ఏండ్లు దేహశ్రమ, బుద్ధిశ్రమపడి వీణ నేర్చిన మనస్త్రీలు తర్వాత వానిని తీసి చెయ్యాడించడానికైనా అవకాశం లేక వానిని అటు కలమీద పడవేసి యుంటున్నారు. మన సామాజికస్థితి, ఆర్థికస్థితి యిలా వుంది. గాంధీమహాత్ముడు హిందీప్రచారాన్ని ఆరంభించి, దానికి పుష్టిని ఇచ్చినందువల్ల దానికి ప్రాశస్త్యం ఈమాత్రం వచ్చింది గాని, దాని నిజమైన మాహాత్మ్యం వల్ల గాని, ఆవశ్యకత వల్లగాని గాదని ఇతరదేశభాషలవారు గ్రహించవలెను. మహాత్ముని పేరుతో హిందీని కన్నడంమీద కూర్చొబెట్టేవారు బహుశా మన ప్రాంతాలలో నెలకొనిపోయి వుండే పరప్రాంతీయులైనా అయివుంటారు, లేదా మనలోని భ్రాంతులయినా అయివుంటారు. ఉత్తరహిందూదేశంలో హిందీకి తదితర

భాషలకు పరస్పరబాంధవ్య మున్నట్టు దక్షిణహిందూ దేశంలో లేదని వారు గ్రహింపవలసివుంది. కన్నడు లెవరూ హిందీని నేర్చుకోగూడ దని మేము చెప్పము. కాని కన్నడంయొక్క ఉత్కర్షకు హిందీని నేర్చుకోవలె గాని అపకర్షకు గాదు. కన్నడులు అరవాన్ని నేర్వ వలెను, తెలుగునూ నేర్వవలెను, గ్రీకులాటినులనూ నేర్వ వలెను, జర్మను ఫ్రెంచి రష్యను భాషలనూ నేర్వవలెను. జపానుచైనాభాషలనూ నేర్వవలెను. ఈ భాషలన్నిటినీ కన్నడులు ఏ వుద్దేశంతో ఏప్రయోజనంకోసం, ఎంతమాత్రం నేర్చుకోవలసివుంటుందో హిందీని కూడ అంతమాత్రమే, అదే దృష్టితోనే నేర్చుకోవలెను. మొదట మన యింటి బిడ్డ వృద్ధికి రానీ, దానితో ఆటపాటలకు కావలిస్తే చుట్టుపక్కల బిడ్డలను చేరదీద్దాము. కాని యింటి బిడ్డను వదలి చుట్టుపక్కలవాండ్లను దగ్గర తీసే విపరీతౌదార్యము మనకు కూడదు."

కర్నాటకసాహిత్య పరిషత్పత్రిక (అక్టోబరు ౧౯౩౪)

౨

(ఈక్రిందిలేఖ రాసిన శ్రీమతి కృష్ణకుమారి రాజమహేంద్రవరం నివాసులు మధురకవి నాళం కృష్ణారావుగారి కూతురు. చీరాల ఊటుకూరువారి కోడలు. ప్రౌఢభావాలతో చిన్నకథలు రాయడంలోనూ, మోడులు చిగిరించునట్టు వీణ వాయించడంలోనూ, శ్రోతలు తన్మయు లయేటట్టు గంభీరంగా ఉపన్యసించడంలోనూ చాలా నేర్పరి. వయస్సు రమారమి పదహారేళ్లే; కాని తన నిశితప్రతిభవల్ల అప్పుడే రాజమహేంద్రవరమహిళామండలిలో అత్యున్నతస్థానం సంపాదించుకుంది. ఇప్పుడు ఉభయభాషాప్రవీణ (చివరి) పరీక్షకు చదువుతున్నది. రాజమహేంద్రవరమునందలి వైశ్యసేవాసదనము (యువతీసంస్కృతకళాశాల)కు శోభ కలిగిస్తూవున్న రత్నాభరణాలు యిద్దరు బాలికలలోను ఈమె ఒకతె. ౧౯౩౩ వ సంవత్సరం డిసెంబరు ౨౯ వ తేదీని రాజమహేంద్రవరంలో ఆధునికాంధ్ర కవిపండితసభలో వ్యావహారికాంధ్రభాషను సమర్థిస్తూ తెనుగు వ్యాకరణంమీద యీమె చేసిన విమర్శాత్మకమైన వుపన్యాసం పండితులకు ఆశ్చర్యామోదాలు కలిగించింది. నాటి సభలో, సభాధ్యక్షులు రాయప్రోలు సుబ్బారావుగారు ఈమెకు "విదుషీకుమారి" అని అన్వర్థనామం వుంచారు. కృష్ణకుమారి ఆంధ్రయువతులలో ప్రశంసించతగ్గ పరిణామం కలిగిస్తుం దని ఆశిస్తున్నాము.

కృష్ణకుమారి హిందీని ద్వేషించడం లేదు. ముందుముందు—ఒకప్పుడు భారతదేశంలో హిందీకి భుక్తపడగల వోక గొప్ప తనాన్ని ఈమె గ్రహించే వుంది. ఇంతేకాక: ఈమె హిందీలో కొన్ని పరీక్షలు కూడా యిచ్చివుంది. కనకనే హిందీమరాక్రమణం గ్రహించగలిగి యీమె యీలేఖ రాసింది. మనకి మాతృభాషా, జాతీయభాషా అయిన తెనుగును గురించి యీమె పొందుతూవున్న ఆవేదన యీలేఖలో ప్రతీ అక్షరంలోనూ స్ఫుటంగా కనపడుతోంది. ఆంధ్రయువతీమణు లందరూ కృష్ణకుమారి హితబోధ గ్రహించి హిందీమీది వ్యామోహంవిడిచి మాతృభాషను ఆదరిస్తారని నమ్ముతున్నాము. కృష్ణకుమారికీ, ఇంకా యిలాంటి యువతీమణులకూ ప్రబుద్ధాంధ్ర స్వాగతం యిస్తోంది. సంపాదకుడు)

మానవునకు 'బహుజ్ఞత' అనేది తప్పకుండా ఉండాలి. ఇప్పటిస్థితిని బట్టి ముందుకు చూస్తే, బహుజ్ఞత లేని వానిని కొంతకాలం పోతే బహిష్కరిస్తారేమో నని పిస్తుంది. కాని బహుజ్ఞతకు నిజస్థితి తలవంచకూడదు. అలా వంచితే వ్యక్తిత్వ మనేది నశిస్తుంది.

ఆంధ్రుడు—ఒక్క ఆంధ్రు డన్నమాట యేమిటి, అందరూను—శక్తి ఉంటే అన్ని భాషలూ నేర్చుకోవాలి—వద్దని యెవ్వరూ అనరు. అనకూడదు కూడాను. కాని తను నేర్చుకొనే భాష లన్నీ తనకే ఎసరుపెట్టేవిగా మాత్ర ముండకూడదు. "తనకు మాలిన ధర్మం మొదలు చెడిన బేరం" అంటే ఎవరు ఒప్పుకుంటారు?

అలానే ఉంది ఇప్పు డాంధ్రులు హిందీ నేర్చుకొనే వేలంవెఱ్ఱిం. అసలు హిందీ ఎలా బాగా అలుముకొని పోయిందో చెప్పలేము. కాని— ఇది కాంగ్రెస్‌ని దూషించడం కాదు— కాంగ్రెస్‌లో పనిచేసి జైలుకు వెళ్లిన వాళ్లు ఇవతలకు వచ్చినప్పటినుండీ హిందీ పట్టపగ్గాలు లేకుండా పరుగులెత్తుతూంది.

వచ్చినవాం డెన్ని వేషాలు వేసినా చెల్లుతుంది. ఏమీ లేని ఆకే ఎగిరెగిరి పడేది. తెలుగు నేర్చుకున్న వాళ్లూ, లోకజ్ఞానం ఉన్నవాళ్లూ, ఒకవేళ యేదైనా అలవడినా వెంటనే మార్చుకోగల సమర్థత ఉన్నవాళ్లూ, ఎన్ని నేర్చుకొన్నా, 'నేను' అనే స్థితిని మఱచిపోరు. వాళ్లకి మాతృభాషాజ్ఞానమూ ఉంటుంది. తెలుగే సరిగ్గా రాని పల్లెటూరివాళ్లె నెందుకు లేపి తందనాలాడించడం? మాధ్యం పల్లెటూరివారి సొమ్ము. అందుకనే 'కాళ్లు పట్టి లాగుతూన్నా చూరు పట్టుకు వ్రేల్లాడి" నట్లు అసలైన జానుతెలుగింకా పల్లెటూళ్లనుండి పోలేక పోలేక మినుకుమినుకు మంటూంది. ఈస్థితిలో నల్లేరు

మీాద బండిలాగ ఈహిందీ ఒంటికాలితో పరుగెత్తింది. "మేము తెలుక్కి ఏం అపకారం జరపడంలేదు." అనే హిందీప్రచారకులమాటలు ఏడ్చేవాళ్లకు కళ్లనీళ్లు తుడవడం లాగుంది. వాళ్లు పట్టణాల్లోకంటె పల్లెటూళ్లల్లో ప్రచారం సాగించడమే లోలోపల తెలుగుని కూకటివేళ్లతో పెల్లగించేస్తున్నా రని తెలుపుతూంది. లేకపోతే పట్టణాలు కాని పాలకొల్లు, పాంగువ్వ, భీమవరం. తణుకు, రామచంద్రపురం, విస్సాకోడేరు, కోలమూరు, గనపవరం— తెలుగుజాతీయత కాయువుపట్టయినవి—ఇల్లాటివాటిల్లో ఎందుకు పీరిదాడి ? దీన్నే కాబోలు తడిగుడ్డలతో గొంతు కొయ్యడ మంటారు !

పైగా "హిందీవల్ల, ఏమీా రాని తెలుగువాళ్లు వ్యాకరణం నేర్చుకొంటున్నారు." అని వాదం! ఇదెక్కడి అన్యాయం! ఒకమూల వ్యావహారికవాదులు బయల్దేరి 'వ్యాకరణాలే వద్దు బాబూ ! కట్టకట్టి గంగలో కలపండి' అని మొత్తుకుంటూంటే, మళ్లీ వ్యాకరణమా ? అందులోనూ ఇతరభాషా వ్యాకరణమా ? ఆవ్యాకరణం వచ్చి తెలుగుభాష నేం ఉద్ధరించనూ? రాక ఏం చెరవనూ ? ఏదీ లేదు. పైగా ఆహిందీ వ్యాకరణ సాంప్రదాయాలు తెలుగులో జొన్పి తెలుగులో ఉన్నది కాస్తా ఊడ్చిపెట్టడం ఎందు కీ లేనిపోని క్షోభ ?

తర్వాత "హిందీ నేర్చుకుంటే సంస్కృతం కూడా సులభంగా వస్తూంది." అనడం ! రామా ! వినలేక చెవులు తడికలు కట్టుతూవున్నవి. అష్టకష్టాలు పడి నేర్చినవాళ్ల కే సంస్కృతం ఒకపట్టున లొంగదు. ఎక్కడో హిందీలో ఒకమాట దొర్లితే సంస్కృత మంతా వచ్చినట్లే ! ఎంత అజ్ఞానం ! పోనీ, ఏదీ ఈ హిందీ ప్రచారక పండితు లెవరైనా ఒకచిన్ని అనుష్టుప్ శ్లోకాని కర్థం చెప్ప మనండి చూతాము ! ఎలా చెప్పగలరు ? అది వాళ్లదోషం కాదు. హిందీభాషాపద్ధతి వేరు ; హిందీ కారకం వేరు. సంస్కృతభాషాపద్ధతి వేరూ ; సంస్కృతకారకం వేరూను. జన్యజనక భావసంబంధ ముందేమో, కాని, హిందీ వచ్చినంత మాత్రాన సంస్కృతం వస్తుం దనడం కేవలం హాస్యాస్పదం.

ఇన్నిటిని మించిన అన్యాయం ఏమి టంటే, ఆడువారికి హిందీ మప్పడం. 'ఇంకా ఆడవాళ్లు తెలుగు నేర్చుకోడానికే ముందుకు రావడం లేదు. ఇంకా వీరికి మంచివిద్య కావాలి, పునాదిదిట్టం లేక ఆడవాళ్లు ఆకాశతాండవం చేస్తున్నారు ? అని గోల పెట్టూంటే, వారివిద్యాసాధనాని కిదొక అంకిలా ! ఉబుసుపోని ఆడవాళ్లు హిందీ కుపయోగించే కాలం తెలుక్కి ఉపయోగిస్తే ఎంత అందంగా వుండేదో ? ఇప్పుడిప్పుడే తలెత్తుతూన్న స్త్రీవిద్య అంతరించకుండా ఉండడానికైనా, హిందీ ప్రవాహం అరికట్టాలి. పల్లెటూళ్లను, ఆడవాళ్లను ఆలంబనంగా చేసుకొన్న హిందీప్రచారకుల సూక్ష్మబుద్ధిని మాత్రం మెచ్చుకోవలసిందే.

ఇంక పత్రికలు ఒక్క తెలుగుపత్రికకూ— భారతికైనా— ఆదరించే ప్రభువు ఆంధ్రులలో ఒక్కడు కూడా లేడు. ఇంతకంటె నిజంగా ఆంధ్రజాతికి అతి అవమానకర మైన విషయం ఇంకేమీా లేదు. కేవలం ఆర్థికదుస్థితే దీనికి కారణం కాదు. ఉన్న సొమ్ము కాస్తా మాధురి, ఆనంద్, బాలసఖా ఇలాంటి హిందీపత్రికలకి ఊడ్చిపెట్టి తెలుగుపత్రికలు కొనవచ్చేసరికి ఖాళీపర్సు తల్లక్రిందులు చేసి తెల్లబోతున్నారు— ఒకటా ! రెండా ! తెలుగుదేశంలో ఉన్న హిందీపత్రికలుకొన్ని మాధురీ, బాలసఖా— సరస్వతి, విశ్వామిత్ర, చాంద్, బాలమిత్ర, వానర్ విశాలభారత్, ఇన్నిపత్రికలకి ప్రచార మెందుకూ ! తెలుగుపత్రికల కీచిత్రవధ యెందుకూ ! ఆంధ్రుల పేరుతో ఉన్న దైనికపత్రిక ఒక్కటే: దానిలో కూడా వారానికీ, పదిరోజులకూ, ఒకటీ, ఒకటిన్నర కాలం హిందీవ్యాసాలకి మీాదుకట్టడ మెందుకూ ?

అసలే ఆర్థికదుస్థితి. అందులో జి. వో. తెలుగు ఉపాధ్యాయులకు జీతాలు కోసేసింది. కాలేజీకి వెళ్లినా నలుబదిరూపాయిల కెక్కువ రావు. అట్టిసమయంలో హిందీమహావిద్యాలయాలు పెట్టి, అందులో ప్రధానాచార్యులకి ఒక్కరికే నెలకు ౫౦ రూపాయిలు జీతం ఇచ్చి తెలుగువాళ్లు తమచేత్తోనే మట్టికొట్టుకుంటూన్నా రంటే, ఏ తెల్గుమనిషికి కోత కాదూ ?

నిజం చెప్పొస్తే—గౌతమీాలైబ్రరీ వంటి గ్రంథాలయం తెలుగుగడ్డలో చూడబోము—అదే అన్నం పెట్టే దాత లేక, అప్పులపాలై ఉంది. ఈలాంటిదైన్యంలో

ఉన్న గ్రంథాలయాల్ని లేవనెత్తే ఉద్దేశం ఏమీ లేదు. పైగా ప్రతివూళ్లో 'హిందీప్రేమీమండలులు' క్రొత్తగా స్థాపించడం! ఎవరు సైచగలరు?

తెలుగులో 'నేను' అని ధమాయించి ప్రతివిషయంలోనూ జంకూ, కొంకూ లేకుండా మాట్లాడేవాళ్లింకా తక్కువ. తెలుగులో వాగ్వర్ధనీసభ లున్నాయో లేవో ఎవరికీ తెలియదు. ఏమైనా పెద్దా మంటే 'తెలుగులో పుట్టినవాళ్లకి తెలుగుమాటలు నేర్చుకోవడం ఏమిటి! సిగ్గులచేటు' అని తెలుగువాళ్లే అడ్డవుల్ల పెట్టారు. అటువంటిసమయంలో ఏవూళ్లో చూచినా హిందీవాగ్వర్ధనీసభలు, హిందీచర్చాసమాజాలు, హిందీవక్తలు పేర్మోగడం విని వూరుకోవడం ఎల్లాగో తెలియడం లేదు.

నాటకాలు చూస్తే నటులలోపమో, కవిలోపమో, నియంతలోపమో, డబ్బు లోపమో, ఆదరణ లోపమో, అదృష్టం లోపమో, అన్నీ లోపమో, చెప్పలేము కాని— తెలుగులనాటకరంగం అంటే తెలుగువాళ్లకే మొగంమొత్తిపోయింది. ఇలా పడిపోతూన్న నాటకకళను లేవనెత్తుకోవాలి. అది లేదు సరి కదా! ఇంకా "హిందీవృద్ధి కావలయు ననిన-చో ప్రతియూరను హిందీనాటకము లాడవలయును" అని తెలుగువారే శాసిస్తూ ఉద్బోధిస్తూ ఉపన్యాసా లియ్యడంలో కల ఉద్దేశం ఏమిటో అర్థం కాదు. తెలుగుదేశంలో తెలుగుస్టేజీతో హిందీలో తైతక్క లాడడానికి వచ్చిన పుట్టిమునక ఏమిటో బోధపడదు.

ఇల్లాగ హిందీలో ఇపు డెన్నివిధాల ప్రచారం జరుగుతోందో అన్నివిధాలా మనఆంధ్రులు వెనకబడి ఇపుడిపుడే తలలెత్తుతూంటే, 'అన్నప్రాశనంనాడే ఆవకాయబద్ద' అన్నట్లు, ఇంతలోనే హిందీకి ఇంత హంగామా ఎందుకు? ఇంకా హిందీలో వృత్తివిద్యలు నేర్పలే దనీ హిందీలో నిత్యవ్యవహారం జరగడం లే దనీ, హిందీ కౌన్సిళ్లల్లో పెట్టలే దనీ (బందరు) హిందీలో నాటకా లాడలే దనీ, హిందీలో ఉపన్యాసా లియ్యడం లే దనీ, హిందీని నెత్తికెక్కించుకో లే దనీ నెప మెన్నడం కూడాను! హింస చాలక ఇంకా హత్య కూడానా?

ఇంతప్రచారం, ఏకభాష కావా లనీ, 'రాష్ట్రభాష' అని కదా! గాంధీజీ వరులను తృప్తిపఱచే స్వభావం కలవాడు. అందుకే ఆయన మాలవ్యాజీ విడిపోతూన్నా, మహమ్మదీయులని కూడగట్టుకొన్నాడు. ఇపుడు తురకలు ఉర్దూ రాష్ట్రీయభాష కావా లనీ, పార్సీ లిపి కావా లనీ దెబ్బలాడుతున్నారు. ఆ మొత్తని గాంధీజీ ఏమీ అనలేక దేశహితంకోసమే— వాళ్ల కోర్కెలు తీరిస్తే, మనం రాష్ట్రభాష అవుతుం దని ఆశించి నేర్చుకొన్న హిందీని ఏగంగలో కల్పుతాము? 'ఉర్దూకి, హిందీకీ ఏమీ భేదం లేదు. ఉర్దూ రాష్ట్రభాషైనా ఫర్వా లేదు.' అని యీమధ్య హిందీప్రచారసప్తాహంలో ఒకప్రముఖుడు అభయహస్త ఇచ్చాడు. మఱీ ఆశ్చర్యం! 'తురక కబ్బెరా తురకబుద్ధి' అని హిందీకే కాదు, ఉర్దూకి కూడా మనం తలవొగ్గాలి! ఇంతకంటె దౌర్భాగ్య మున్నదా? అదీ కాక మనం నేర్చుకొనేది గ్రాంథికం కాని వ్యావహారికం కాదు. అందుకే ఎంత నేర్చుకొన్నా ఆంధ్రులహిందీ గాణకెక్కడం లేదు. ఇక్కడ నాఅనుభవం ఒకటి ఉటంకించడం అనవసరం అనుకోను— ఈమధ్య గాంధీజీతో జమ్నాలాల్ బజాజుకూతురు కూడా వచ్చింది. అపుడు ఒకరు హిందీపండితులు ఆవిడతో వచ్చినంతవఱకూ వ్యాకరణం తప్పకుండా నిర్దుష్టంగా హిందీ మాట్లాడారు. అప్పు డావిడ "ఏమి టింత మోటుగా మాట్లాడుతున్నారు?" అంది. అయింది! తెలుగుల హిందీ నేర్పు! హిందీనేర్చుకొని సాధించే పరమప్రయోజనం ఇప్పట్లో ఉత్తరాదికి వెళ్లితే ఎల్లాగూ? అని కదా! విద్యావతి యైన బజాజుకొమరితయే 'మోటు' అంటే సామాన్యజనులకు మనకృతకహిందీ— జాతీయతా విరహిత మైనది— అర్థం అవుతుందా? అని నా ఆశంక!

ఉర్దూ రాష్ట్రభాషే అయితే నేర్చుకోవడం— అంటే గ్రాంథికంగా ఉర్దూ నేర్చుకోవడానికి మళ్లీ కొన్నాళ్లు ఆంధ్రశక్తిని ధారపోస్తే సరి! ఏ మున్నది! 'ఉరిపోసుకోడాని కేతా డైతే నేమి' అన్నట్లు, ఆంధ్రం అడుగంటడానికి హిందీ యైతే నేం, ఉర్దూ ఐతే నేం. ఖర్చుపెట్టడానికి కాలం ఉంది! నేర్చుకోడానికి తెలుగుమీద జాలి లేని హృదయా లున్నాయి!

మంగిపూడి వేంకటశర్మగా రన్నట్లు, క్రొత్తలో వేలంవెఱ్ఱిమూలాన, గ్రామాల్లో తెలుగులయిండ్లు హిందీలోగిళ్లే అయిపోతే, ఆంధ్రరాష్ట్రవిభజనకి ప్రయత్నా

లెందుకూ ? రోము, ఇటలీ ఐర్లండు, దేశభాష నాదరించి స్వరాజ్యం సంపాదించినాయి అన్న పేరు పొందుతే, ఆంధ్రదేశం హిందీ నాదరించి హిందీ దేశ మైపోయింది. అన్న పేరు పొందుతుంది. ఓహో! పొగడదగినపేరు! ఇటువంటి నిర్వీర్యం చూచే ఓఢ్రులు తెలుగు రాజ్యం అన్యాయంగా తాము ఆక్రమించడానికి పూనుకొన్నారు. చినరకు మనఅవస్థ ఒడ్డెవాళ్లతో కూడ ఒడ్డలేక ఒడ్డిగిల్లాము. లేకపోతే యేగుండెతో అడగగలరు? ఈ ఉపేక్ష చూసే కన్నడిగలు, అరవలు, తురుష్కులు ఆంధ్రదేశానికి అంచులు కొరికేస్తున్నారు. మెత్తని వాళ్లని చూస్తే మొత్త బుద్ధి!— దీనిలో ఏమీ అత్యుక్తి లేదు. ఇప్పటికి కింత అపకారం జరగకపోయినా 'ఏక్కై వచ్చి మేక్కై బిగిసిపోతుంది' హిందీ. ఇది లోకంలో జరుగుతూన్న సాజమైన పరిణామం. ఇంగ్లీషిలాగే చేసింది కాదూ? ఏది వచ్చినా ముందే ఒడిపట్టే తెలుగు వాళ్లకి మంచి ప్రాయశ్చిత్తం జరుగుతూంది. ఇంగ్లీషు 'బలవంతబ్రాహ్మణార్థం' ఔతూంటే, హిందీ కోరి తెచ్చుకొన్న శిద్దినం అయింది.

హిందీప్రచారకు లింకోసంగతి చెప్తారు. "హిందీలో ద్విజేంద్రలాల్ రాయ్ నాటకా లున్నాయి. ప్రేమచంద్ నవల లున్నాయి మన (మీ) తెలుగులో ఏవీ?" అని ఈమాటలే హిందీప్రచారకులకి తెలుగెంతవరకు వచ్చునో తెలియచేస్తూన్నాయి. అయ్యో! తెలుక్కి రసవంతము లైన నాటకాలూ, నవలలే తక్కువయ్యాయి! సరియైన పరిశీలన లేక చెప్పినంతమాత్రాన ఆంధ్రంలో మనోరంజక మైన సారస్వతం ఒక్కమారు అదృశ్యమైపోదు 'పంచాంగము తప్పిన గ్రహసంచారముమానునె' నిశ్చయంగా ద్విజేంద్రలాల్ నాటకాలూ ప్రేమచంద్ నవలలూ అతిమనోహరమైనవే. అని ఒప్పుకుందాము. అటువంటి ఆదర్శక మైన రచన మృదుమధుర మైన హిందీలో ఉండడం బంగారునకు తావి యబ్బినట్లే. కాని తెలుగులోనే మనోహరభావాల్ని అర్థం చేసికోలేని అమాయికమైన తెలుగురాని జనం పరభాషలో ఆ అందమైన భావాల్ని అర్థంచేసుకోగలదా? అని వీరికి స్ఫురించదు కాబోలు. కొందఱికి హిందీలో మాట్లాడ్డం నాజూకు! వాళ్లు తెలుగులో మాట్లాడడాని కేదో అనాగరికత అని భావిస్తారో ఏమో మఱి! ఇంతవఱకింగ్లీషువ్యామోహం ఇల్లాగే ఉండేది. ఇపుడిపుడు ఒక బొప్పి కట్టనతర్వాత కొంచెం చూసుకొని నడుస్తున్నారు. ఇపుడు మళ్లీ హిందీతడాకా!

బెంగాలీవారు 'హమారాసోనా బెంగాలీ' అంటే మనకు 'మా ముత్యాల తెలుగు' అని మురిసిపోయే ప్రొద్దులు రావాలి. అపుడు మన మింకోభాషకోసం ప్రబల ప్రచారం చెయ్యవచ్చు. హిందీ రాష్ట్రభాషైనా, రమణీయ మైనదీ, ఆకర్షణీయ మైనదీ (మన తీయని జాను తెనుగు కన్న మధుర మైనది." అంటే నేను ఎంతమాత్రం ఒప్పుకోను) కాబట్టి స్వరాజ్యం వచ్చిన మరునాడు మనం దాన్ని నేర్చుకోవచ్చు. అంతే కాని, ఎప్పుడో స్వరాజ్యం వస్తుం దని 'మబ్బును నమ్మి చెరువుకట్ట తెగ్గొట్టుకొన్నట్టు ఇప్పటినుండీ నేలవిడిచిన సాము చెయ్యడం యుక్తంకాదు. మన కిపుడు బహుజ్ఞత మితిమీరి వ్యక్తిత్వం నశించిపోతూంది. అవసర మైనవారు (వర్తకులు) ప్రచారం లేకుండానే హిందీ నేర్చుకుంటూనేవున్నారు. ఒక పేరు పెట్టుకొని బ్రదుకుతూ వున్న దేశంలో ఇంకొక భాషకు ప్రచారం చేయవలసిన గతి యేమి! ప్రచారం వద్దంటే మనవాళ్ళే కలవపచ్చే స్థితివఱకూ విషమించింది. మనకాలాన్ని పాడుచేసుకోవద్దు. ఈకాలాన్ని ఓఢ్రుల నెదుర్కొవడంలోను, ఆంధ్రరాష్ట్రనిర్మాణంలోనూ, రాయలసీమవారిని సముదాయించడంలోనూ, పడిపోతూన్న తెల్గునకు చేయూత నియ్యడంలోనూ వినియోగించేస్తే తెలుగుదేశం ధన్యమౌతుంది. తెలుగు వాళ్లు గొడ్డుపోలేదు. అనిపించాలి. అనవసర మైనదానికి కాలాన్నీ, డబ్బునూ వెచ్చించి అవసరాల్ని చేమించిపోనీయ కండి. రవ్వ ధారపోసి గవ్వ కొనవద్దు.

'ఆంధ్రభాష యేమిటీ, హిందీభాష యేమిటీ? అంతా ఒక దేశంలో లేమా ? ఇటువంటి సంకుచితాభిప్రాయాలు పనికిరావు. మాకు మాత్రం తెలుగుమీద అభిమానం లేదా? ఐతే మాత్రం ఏమి? హిందీ తప్పక నేర్చుకోవలెను" అని శాసించే నవతికల్లి ఆంధ్రాభిమానం కల మహానుభావులకు ఒకటే నమస్కారబాణం. వారిజోలికి పోవద్దు.

ఎంత కని సైరణ? దేనికైనా హద్దుపద్దు ఉండవద్దూ?

కృష్ణకుమారి

అతిమధురము :—మధుయష్టి—Glycyrrhiza glabra.

స్వరూపము — దీనినే యష్టిమధురమని కూడ యందురు. ఇది రెండు విధములుగా నుండును. నీటిప్రదేశమునం దొకటియు, మెట్టప్రదేశమునం దొకటియు బయలుదేరును. ఇది గుల్మజాతిలో చేరును. నిలువెత్తువరకును పెఱుగును. దీని ఆకు మరువము ఆకును బోలియుండును. గుండ్రముగా నుండును. దళసరిగా నుండును. దీని కొమ్మలు వేరును కూడ నారగలిగి యుండును. పువ్వులు తెలుపుగ గుత్తుగుత్తులుగ నుండును.

గుణములు — ఇది యోగసిద్ధిని కలుగజేయును. ఇది చలువ చేయును. ఎక్కువ తీపియు, కొంచెము కారమును గలిసిన రుచి గలిగి యుండును. నాలికమీద వేసి కొనిన కొంచెము చిమచిమలాడి నీ రూరును. విపాకమున తీపిరుచియే గలిగి యుండును. నేత్రరోగములకు దీది చాల మంచిది. తలవెండ్రుకలను పొడవుగా పెంచును. నల్లపరుచును. దప్పి యెక్కువగా నుండి నోరార్చు కొనిపోయిన, దీని వేరుముక్క చప్పరించిన చమ్మగలిగి దప్పి కట్టును. విషమును హరించును. పైత్యములను, వాంతిని నివారించును. క్షయను పోగొట్టును వీర్యము వృద్ధినొందించును. వ్రణములలో నుండు కుళ్లును శోధించి మాన్పును. శొగరోగములకు కూడ నిది చాల మంచిది. రసాయనద్రవ్యము.

ప్రయోగములు — రసాయనమునకు :— యష్టిమధురము యొక్క చూర్ణము పాలలో కలిపి త్రాగిన, ముసలితన మును, రోగములను రాకుండ జేసి చాల కాలము బ్రతుకునట్లు చేయును.

క్షతక్షీణమునకు :—క్షతక్షీణ మనగా గుండెలో నుండు, అవయవ ములకుగాని, యితర మర్మావయవములకు దెబ్బ తగిలినచో నోటి వెంబడిని రక్తము పడుచు మనిషి క్షీణించును. దీనినే క్షతక్షీణ మందురు. శొంఠియు, యష్టిమధుకమును కషాయముపెట్టి పాలు కలిపి త్రాగినను లేక వీని చూర్ణము పాలతో కలిపి త్రాగినను క్షతక్షీణమును హరించును.

హృద్రోగమునకు :—యష్టిమధుకము యొక్కయు, కటుకరోహిణి యొక్కయు, నూరిన ముద్దను, పంచదారనీళ్లతో కలిపి త్రాగిన, హృదయరోగము లన్నియు నివర్తించును. (చి॥26—అ—చరకము)

గర్భిణీయొక్క గర్భముగాని, లోనిశిశువుగాని శుష్కించిపోయి గర్భము ఎదుగకపోయిన :—పాలలో పంచదారయు, నేలగుమ్మడి, యష్టిమధుర మును కలిపి త్రాగిన శుష్కించిన గర్భము వృద్ధినొందును. (చరకము)

పాండురోగమునకు :—యష్టిమధురముయొక్క చూర్ణముగాని, కషా యముగాని తేనెతో కలిపి త్రాగిన పాండురోగము నివర్తించును. [సుశ్రుతము 44 అ. ఉత్తరస్థానము.)

ఆధునికాంధ్ర వాఙ్మయము

మా వద్ద నవీనకవుల గ్రంథాలన్నీ దొరుకును. ఒక రూపాయకు తక్కువగా పుస్తకాలు పంపము. పోస్టుఖర్చులు కొనువారే భరించవలెను

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

	రు.	అ.
1 వీరపూజ—చరిత్ర	1	0
2 రక్షాబంధనము—డిటెక్టివునవల	1	8
3 శ్మశానవాటిక—డిటెక్టివునవల	1	0
4 మిథునానురాగము—చారిత్రికనవల	1	0
5 అనాథబాలిక—సాంసారికనవల	0	10
6 వారకాంత—నాటకము	0	12
7 విజయనగరరాజులకథలు	0	8
8 చిత్తూరురాజులకథలు	0	4
9 ఢిల్లీచక్రవర్తులకథలు	0	4
10 గోల్కొండనవాబులకథలు		
11 శృంఖల—విమర్శగ్రంథము		

డా. చిలుకూరి నారాయణ

12 జర్మనిదేశపువిద్యావిధానము	1	0
13 అంబ—లేక శిఖండి—నాటకము	1	4
14 సంస్కృతలోకోక్తులు	1	0
15 అశ్వత్థామ—అచ్చి—2 నాటకాలు	0	12
16 అశోకుని ధర్మశాసనములు	2	0
17 ఉమార్ ఖయ్యామ్—రుబాయత్	0	8
18 ఉపనిషత్తులు	0	6

చింతా దీక్షితులుగారివి

19 శబరి—కొత్తనాటకము	1	0
20 ఏకాదశి—11 చిన్నకథలు	1	0
21 పరిణామవాదము—తన్నిదర్శనములు	1	0

గుడిపాటి వేంకటాచలంగారివి

22 మాకర్మమిట్లాకాలింది	0	12
23 బిడ్డలశిక్షణ	0	8

నాళం కృష్ణారావుగారివి

24 ముద్దు—ముద్దయిన పద్యాలు	0	3
25 పెడిశెడి—అపవాదము	0	2
26 గోగీతము—గోవ్యాఘ్రసంవాదము	0	2

జనమంచి వేంకటరామయ్యగారివి

	రు.	అ.
27 నవకుసుమాంజలి—ఖండకావ్యసంపుటి	1	4
28 మాలతీమాధవము—నాటకము	0	12
79 రాజశేఖరునివిద్ధసాలభంజిక. నాటకము	0	4

శ్రీపాద కామేశ్వరరావుగారివి

30 చంద్రగుప్త	నాటకము	1	4
31 భారతరమణి	డిటో	1	0
32 రాణాప్రతాపసింహ	డిటో	1	4
33 శివాజీశీలము	[illegible]		
34 [illegible]			
[illegible]	డిటో	1	0
[illegible] చిత్తవృత్తి	డిటో	1	0
38 ఒకపెగ్గు	డిటో	1	0
39 పునర్వివాహము	డిటో	1	0
40 తగినశాస్తి	డిటో	1	0
41 సంఘాతనిర్యాణము	డిటో	1	0
42 కళాపాపాడ్	డిటో	1	4
43 సాహిత్యమీమాంస—విమర్శగ్రంథము		1	8
44 నాటకవిమర్శ	డిటో	2	0
45 కొత్తల్లుడు	ప్రహసనము	0	4
46 పిసినిగొట్టు	డిటో	0	4
47 జగన్నాథమాహాత్మ్యము—ప్రబంధము		0	12

4155

బరంపురం కళాప్రచారక సమితివారివి

48 రాయబారము—మొదటిసంపుటము	1	0
49 కేశపట్టు—ఖండకావ్యములసంపుటి	0	8

పూలతోటగ్రంథమాలవారివి

50 వేయిసంభాలగుడి శాసనము	2	0
51 పుల్లిగౌర్నవరావు. సాంఘికనవల	0	10

మల్లంపల్లి సోమశేఖరశర్మగారివి

52 అమరావతీస్తూపము	0	12	0

వలయువారు. కళాభివర్ధని పరిషత్తు కంబరగి వారి యింట్లో, ఇన్నీసుపేట రాజమండ్రి అని రాసికోవాలి

రాజమహేంద్రవరం: శ్రీ అల్లంపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్ యందు ముద్రితము.
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. [illegible]